# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍



# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

పాతికేళ్ళ భవిష్యత్తు కోసం నిర్మించబడిన ప్రజల పాలిట గొంతుకే ఈ జనస్వరం న్యూస్. మనమే ఒక గొంతుకై, ఒక గళమై ప్రశ్నిద్దాం. మనకు మనమే అండగా ఉందాం... - జైహింద్




| ఎడిటర్ - ఇన్ - చీఫ్, ఎడిటర్

**నరేష్ సాకే**

( జనస్వరం న్యూస్ )

| ప్రత్యేక ధన్యవాదాలు

**మణి కళ్యాణ్**


ఈ పుస్తకం మీకు కావాలనుకుంటే మేము మీకు డెలివరీ చేయగలము.

మమ్మల్ని సంప్రదించండి

**వాట్సప్**
9642067900

**మెయిల్**
janaswaramnews@gmail.com

and

**ALL Social Media Plotforms**

**( janaswaram NEWS )**

## సంపాదకీయం

ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం ప్రజలను ఆకర్షించుకుని తమ పార్టీల పట్ల మక్కువ చూపాలని తాపత్రయ పడేవారే. తమ ప్రభుత్వాలే రావాలని, వారే రాజ్యం ఏలాలని పదవులు కట్టబెట్టుకుని రాజకీయ ప్రాబల్యంతో పలుకుబడి, డబ్బులు సంపాదించుకుని దర్జాగా బతకాలని కోరుకునే వారే ఎక్కువ.. ఇలాంటి సమాజంలో బ్రతుకుతున్నామా? అని సగటు సామాన్యుడు తెలుసుకునేలోపు తనకు జరగాల్సిన అన్యాయం జరిగిపోతున్నది. సగటు మానవుడు నాకు ఈపూట గడిచిందా? అన్నట్లు వ్యవహరిస్తుంటే... రాజకీయ నాయకుడు రేపటి రోజుకి ఎంత దోచుకుందామా?? అనే ధోరణి నడుస్తున్నది. ఒకప్పుడు రాజకీయం అంటే డబ్బు మీద వ్యామోహం వదిలేసి ప్రజలకు మంచి చేయాలనే సేవాభావం కనిపించేది. కానీ నేడు సిగ్గు, శరం వదిలేసి ప్రజల డబ్బును ఎలా దొంగలిద్దామా? అనే రీతిన రాజకీయాన్ని వ్యాపారంగా మార్చేశారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన పాలకులే ఆ పదవులను అడ్డం పెట్టుకొని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు. దేవాలయంగా భావించే పార్లమెంట్ లో వాస్తవికత గల నిజాయితీపరులెందరు? 70% పైగా నేర చరిత్ర, కేసులు గల నాయకులని ప్రజాస్వామ్యపు అందలం ఎక్కించిన తప్పు ఎవరిది ? ఓటు వేసే రోజు నా వాటా కింద 2వేల రూపాయల నోటు అందిందా? ఓటు వేశామా? అనే ధోరణి గల సామాన్యులు ఉన్నంత కాలం ఈ ప్రజాస్వామ్యం భ్రష్టు పట్టక తప్పదు... రాజ్యాంగ బద్ధంగా ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమంగా గెలవాలి. కానీ, వారే తమకున్న హక్కులను మరిచి, ఖద్దరు చొక్కాలకు బానిసత్వం చేస్తూ అదే ప్రజాస్వామ్యం ముందు బోనులో ముద్దాయిగా నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉచిత పథకాలు అంటూ సామాన్యున్ని సోమరులుగా చేస్తూ, ప్రజాదర్బం అంటూ అధికారులపై ఒత్తిళ్ళు పెడుతూ తనకు కావాల్సిన వనరులను సమకూర్చుకుంటున్నారు రాజకీయ నాయకులు. సామాన్యుడు ప్రశ్నించలేడు. అధికారి నిలదీయలేడు. వీరిని అడ్డం పెట్టుకొని ఖద్దరు చొక్కా నాయకులు పబ్బం గడుపుతున్నారు. ఈ ముగ్గురి చర్యల వల్ల ప్రజాస్వామ్యం నిస్సహాయస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. రాజకీయాల్లో విలువలే ముఖ్యం! వ్యక్తులూ, పదవులు కాదు. పదవులనేవి ప్రజలకు ఉపయోగపడే సేవ చేయడానికి! సొంత సేవకు కాదు! అని సగటు రాజకీయ నాయకులు ఏరోజు అయితే తెలుసుకుంటారో... ఆరోజు ప్రజాస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలయినట్టే. ఆరోజు సామాన్యుడు ప్రజాస్వామ్యంలో గెలిచినట్టే. ప్రతి పౌరుడు కేవలం ఓటు వేయడం వరకే తన బాధ్యత అని, తమ పరిధి కేవలం ఒకరికి పదవి కట్టబెట్టడం అనే భ్రమలో బతికేస్తున్నాడు. తమ చెమటను ధారపోసి ప్రభుత్వాలకు పన్నులు కడుతూ, పాలకులకు జీతాలిస్తూ మన కోసం పని చేస్తున్నారనే భావన మర్చిపోయాడు. వారు మనకు బాధ్యతగా, జవాబుదారులుగా ఉన్నారనే మనం వారిని ఎన్నుకున్నామనే సంగతి మర్చిపోయి, వారికి బానిసల్లగా బతకడం నేర్చుకున్నాడు. ఈ బానిస బతుకుల నుంచి బయట పడటం ఎలా? సమూహంగా యుద్ధం చేయాల్సిన అవసరం లేదు. తనకు తానుగా ప్రస్తుత ప్రజాస్వామ్యంలో చేస్తున్న తప్పుల్ని ఎత్తి చూపడం, తన సమస్యకు తానే పరిష్కారం దిశగా పోరాటం చేయడం, తన చుట్టూ ఉన్న వారిని చైతన్యవంతుల్ని చేస్తే చాలు. మార్పు వస్తుంది. అంతిమంగా ప్రజాస్వామ్యంలో ఓటరు గెలుస్తాడు.

ప్రస్తుత సమకాలీన రాజకీయాల్ని పట్టించుకునే సమయం సామాన్యుడికి ఉండదు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే నైజం మీడియాకు ఉండదు. ఈ మీడియా సాధనాలు కూడా ఎలా మారాయి అంటే ఏ రాజకీయ పార్టీకి ఆ మీడియా అన్నట్టు ఒక చట్రంలో ఉండిపోయాయి. పాలకులు తమ విధులను నిర్వర్తించలేనపుడు, ప్రభుత్వాలు చేసే అవినీతిని ఎండగట్టేందుకు, ప్రశ్నించేందుకు కొన్ని వ్యవస్థలకు హక్కు ఉంది. అందులో ప్రధానంగా మీడియాకు ఉంది. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం, నాల్గవ స్తంభం అయిన మీడియా మూగబోయింది. ప్రజాస్వామ్యానికి అండగా నిలబడలేకపోయింది. నేడు పత్రికా, టీవీ మీడియాకి సమాంతరంగా సోషల్ మీడియా విస్తరిస్తున్న రోజులు ఇవి. ప్రతి పౌరుడు తమ గొంతుకను బలంగా వినిపించాలనుకునే గొప్ప సాధనం. కానీ ఇక్కడ కూడా ప్రభుత్వాలు ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం, ప్రభుత్వ, పాలకుల తప్పులను ఎత్తి చూపితే నిర్బంధించడం, హింసించడం అనేది పూర్తి అవివేక చర్య. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో పత్రికలు సింహభాగమై కీలక పాత్రను పోషించాయి. కాలక్రమేణా రూపాంతరం చెందుతూ ఆ పత్రికలే రాజకీయ నాయకుల చేతుల్లో నిర్జీవం అయ్యాయి. సామాన్యుడికి దూరంగా ఉండిపోయాయి. ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. వ్యవస్థను కదతేర్చాయి. ఈ వ్యవస్థ ధోరణి మారాలంటే అందుకు ప్రతి పౌరుడు తనకున్న హక్కుల కోసమై పోరాడాలి. అవినీతి మీద యుద్ధం చేయాలి. మీడియా వ్యవస్థ తనకున్న విలువల మీద నిజాయితీగా పోరాటం చేయాలి. అపుడే ప్రజాస్వామ్యం గెలుస్తుంది. ఆ దిశగా మార్పు రావాలని కోరుకుందాం...

జైహింద్...

**- నరేష్ సాకే**


Printed, Published and Owned By janaswaram NEWS, +91 9642067900( whatsapp), janaswaramnews@gmail.com
Printed At Editor : Naresh sake ( 9642067900)

# లోపలి పేజీల్లో...


5.............. డొక్కా సీతమ్మ ఆహార శిబిరాలు

**6..................... రాయలసీమ స్థితిగతి**

10......... సుగాలి ప్రీతికి అండగా జనసేనాని

**11..............దివీస్ బాధితులకు అండగా**

14........................... వైజాగ్ స్టీల్ ప్లాంట్

**18................................3 రాజధానులు**

19....... జనసేన మేనిఫెస్టో కేంద్రం పరిగణన

**22.............. పోలవరం, ప్రత్యేక హోదా**

31...................... పవన్ కళ్యాణ్ గురించి





విశాఖ - లాంగ్ మార్చ్




జనసేన 7 సిద్ధాంతాలు




జనసేన - ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ




జనసేన - బీజేపీ పొత్తుకు కారణాలు




పంచాయితీ ఎన్నికల్లో జనసేన



# లాంగ్ మార్చ్

## విశాఖ కడలి తీరాన కదిలిన సైన్యం

ఇసుక కొరతతో భవన నిర్మాణ కార్మికులు పడుతున్న వెతలను ఎలుగెత్తే ఉద్దేశంతో విశాఖ పట్నంలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 03 నవంబర్ 2019 రోజున చేపట్టిన లాంగ్ మార్చ్ కి అపూర్వ స్పందన లభించింది. వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో వెల్లువెత్తిన వ్యతిరేకత తెలుగు తల్లి సాక్షిగా ప్రతిధ్వనించింది. భవన నిర్మాణ కార్మికులు, వారికి మద్దతుగా రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన జనసేన కార్యకర్తలు ఇసుక కొరత, కొత్త పాలసీ కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎలుగెత్తారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపుతో విశాఖ సముద్రాన్ని మించిన జనసంద్రం మద్దిలపాలెం - జి.వి.ఎం.సి. గాంధీ విగ్రహం మధ్య కదం తొక్కింది.

ఈ భారీ బహిరంగ సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ 35 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు నెలల తరబడి ఉపాధి లేక రోడ్డునపడ్డారు. వారి కష్టాలను రెండు వారాల్లోగా పరిష్కరించాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడికీ రూ.50 వేలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. మంత్రుల జేబుల్లోంచి ఇవ్వక్కర లేదు. భవన నిర్మాణ కార్మికుల నిధి నుంచి ప్రభుత్వం తీసుకున్నది రూ.1200 కోట్లు ఉంది. అందులోంచి కార్మికులకు ఇవ్వండి అని ప్రభుత్వానికి సూచన చేశారు. 36 మంది కార్మికులు చనిపోయారు. వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి అని స్పష్టం చేశారు. ఇసుక లభ్యత లేకపోవడం మూలంగా అయిదు నెలల నుంచి ఉపాధి కోల్పోయిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

### అభివృద్ధి ఆగిపోయింది :

ఇసుకను అందుబాటులోకి తీసుకురాకపోవడం వల్లే అభివృద్ధి ఆగిపోయింది. పాలనలో అనుభవం లేదు కాబట్టే వైసీపీ వాళ్ళు ఇసుకే కదా అని తేలిగ్గా మాట్లాడుతున్నారు. నిర్మాణ రంగం ఆగిపోతే అభివృద్ధి ఆగిపోతుంది. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు సాగుతుంటాయి. పాఠశాలలో చిన్న క్లాస్ రూమ్ అదనంగా కట్టాలి అన్నా వివిధ విభాగాల కార్మికులు పని చేయాల్సి ఉంటుంది. నిర్మాణానికి అవసరమైన ఇసుకను దూరం చేస్తే అన్ని విభాగాలకీ పని లేకుండా పోతుంది. అందుకు అనుగుణంగానే అభివృద్ధి ఆగుతుంది. ఈ రంగం కుదేలైపోయి ఉంది. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు, ఆవేదన నా మనసును బలంగా తాకాయి. నేను కష్టించే వాడిని, కష్టాన్ని అర్థం చేసుకునే వాడిని, అందుకే నేను నా జీవితం నేను చూసుకోలేక రాజకీయాల్లోకి వచ్చాను. కార్మికుల కష్టాలు బాధలు అర్థం చేసుకున్నవాడిని, శ్రామికుడిలో నేను దేవుడిని చూస్తానని పవన్ కళ్యాణ్ గారు తన బాధను ఈ సభలో వ్యక్తం చేశారు.

**భవన నిర్మాణ కార్మికుల డిమాండ్లు**

- **పనిలేని కాలానికి నెలకి 10వేలు కరువు భత్యం ఇవ్వాలి**
- **ఇసుక కొరత తీరే వరకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి**
- **టన్ను ఇసుక రూ.100 కే అందించాలి**
- **అన్ని రీచ్ లు తెరిచి ఇసుకను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలి**
- **ఇసుక బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలి**

### జగన్ ప్రభుత్వంలో చర్చించి నిర్ణయాలు తీసుకోరు.

జగన్ ప్రభుత్వంలో చర్చలు లేవు, ఆలోచనలు పంచుకోరు. వైసీపీపార్టీ లో ప్రజాస్వామ్యం లేదు. అక్కడ ఉన్నది ఏకస్వామ్యమే, పాలన ఇష్టానుసారం చేసుకుంటూపోతున్నారు. ఇప్పుడే ఇసుక కొరత ఎందుకు వచ్చింది? దేశంలో ఎక్కడా లేనట్లుగా ఇక్కడే ఇసుక కొరత ఎందుకు ఉంది? కూలీలు ఎందుకు చనిపోతున్నారు? జీవనాధారం పోయిందని ఆవేదనపడుతూ సెల్ఫీ వీడియోలు తీసి మరి కూలీలు చనిపోతున్నారు. ఇంత కంటే దారుణం ఎక్కడైనా ఉంటుందా? ఇంతమంది జనం ఆత్మహత్యలు చేసుకుంటుంటే వైసీపీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు జీతభత్యాలు తీసుకునే అర్హత లేదన్నారు.

★★★★★

వేల కోట్లు ఉన్నవాళ్ళకి కార్మికుల కష్టాలు తెలియవు. భవన నిర్మాణ కార్మికులెవరికీ జగన్ రెడ్డి గారిలా వేల కోట్ల ఆస్తులు లేవు. ఏ రోజు కూలీ ఆ రోజు తీసుకువెళ్లేనే ఇల్లు గడిచేది. ప్రజల సమస్యలపై మాట్లాడుతుంటే వైసీపీ మంత్రులు, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి గారు నాపై చంద్రబాబు దత్తపుత్రుడు, డి.ఎన్.ఏ., బి టీం అని మాట్లాడుతున్నారు. నేను చంద్రబాబు గారి దత్తపుత్రుడిని కాదు. కష్టాల్లో ఉన్న ప్రజలకే నేను దత్తపుత్రుడిని. సూట్‌కేస్ కంపెనీలు పెట్టే విజయసాయి రెడ్డికి కూడా సమాధానం చెప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అంబేద్కర్, కాన్షీరామ్ లాంటి మహామహులే ఓడిపోయారు. వారి స్ఫూర్తితోనే ముందుకు సాగుతున్నా. ఓడిపోవచ్చేమోగానీ నా చిత్తశుద్ధిలో లోపం లేదన్నారు. ★



# “ భవన నిర్మాణ కార్మికుల ” కోసం అండగా

## డొక్కా సీతమ్మ ఆహార శిబిర కేంద్రాలు

ఆకలితో ఉన్న వారికి పని కల్పించి కడుపు నింపాల్సిన ప్రభుత్వమే... భవన నిర్మాణ కార్మికుల ఉపాధి పోగొట్టి వారి కడుపు మాడ్చేసింది. పనులు లేక పస్తులుంటున్న భవన నిర్మాణ కార్మికుల కోసం డొక్కా సీతమ్మగారి స్ఫూర్తితో జనసేన పార్టీ తరపున శ్రీమతి డొక్కా సీతమ్మ ఆహార శిబిరాలను 15 నవంబర్ 2019 రోజున ఏర్పాటు చేయడం జరిగింది. విశాఖలో భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా చేపట్టిన లాంగ్ మార్చ్ విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా విశాఖ ప్రెస్ మీట్ లో పవన్ కళ్యాణ్ గారు భవిష్యత్తులో భవన నిర్మాణ కార్మికులకు అండగా శిబిరాలు ఏర్పాటు చేస్తాం అని చెప్పారు. అందులో భాగంగా జనసేన నాయకులు, జనసైనికులు వారికి అండగా నిలబడ్డారు.

పస్తులుంటున్న కార్మికుల కోసం జనసైనికులు వారి శక్తిని మించి సహాయం చేశారు అనడంలో సందేహం లేదు. శిబిరాలు ఏర్పాటు చేయడం వెనుక ముఖ్య ఉద్దేశం జనసేన ఒక పార్టీ అయినప్పటికీ, 35 లక్షల మందికి పైగా జీవితాల్ని పోషించలేనప్పటికీ భవన నిర్మాణ కార్మికులకు మేమున్నాం అన్న భరోసా కల్పించారు. ప్రభుత్వానికి కళ్లు తెరిపించారు. రెండు రోజుల పాటు ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ ఆహార శిబిర కేంద్రాలను రాష్ట్రం మొత్తం నిర్వహించారు. ఈ క్రమంలో కొన్ని చోట్ల పోలీసుల నుండి జనసైనికులకు అవాంతరాలు ఎదురయ్యాయి. అయినా జనసైనికులు వెనుకడుగు వేయలేదు. అభ్యర్థులు పోటీ చేయని చోట నాయకులు, శ్రేణులు ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మంగళగిరిలోని చిల్లపల్లి కళ్యాణ మండపంలో భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన డొక్కాసీతమ్మ ఆహార శిబిరాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికులకు ఆహారంఅందించారు. ప్రతి ఒక్కరి పేరు తెలుసుకుంటూ ఆహారాన్ని అందించారు. గత ఐదు నెలలుగా తాము పడుతున్న వెతలను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి భవన నిర్మాణ కార్మికులు వివరించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... ఐదు నెలలుగా ఇసుక సరఫరా ఆపేశారు. లక్షలాది మందిని రోడ్డున పడేసి, 50 మంది భవన నిర్మాణ కార్మికులను చంపేసింది ఈ ప్రభుత్వం. డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో వారికి భోజనాలు పెడుతున్నాం అంటే వారికి తినడానికి తిండి లేదని కాదు. వారికి జనసేన పార్టీ తరపున మేము అండగా ఉన్నామని చెప్పడానికి, వారి కన్నీరు తుడిచేందుకు, మీ సమస్యలపై పోరాడేందుకు మేమున్నాం అని చెప్పడానికే ఈ శిబిరాలు ఏర్పాటు చేశామని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకునేలా ప్రభుత్వ విధానాలు ఉంటే, మీరు ఆత్మహత్యలకు పాల్పడవద్దు మీకు అండగా జనసేన పార్టీ ఉంటుందని భరోసా కల్పించారు. ★

> “ శ్రీమతి డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ( విద్యార్థులకు ఉచితంగా భోజనం ) అందించాలని జనసేన పార్టీ మ్యానిఫెస్టో లో కూడా పొందుపరిచారు. ”



## పుస్తకాలపై ప్రేమ

పవన్ కళ్యాణ్ గారు నిత్యాన్వేషి. నిరంతరం ఏదో ఒక కొత్త విషయాన్ని తెలుసుకోవడంపై ఆసక్తి చూపిస్తుంటారు. తరచూ ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవడం ఆయన మనసుకు సంతృప్తినిచ్చే విషయం. తాను షూటింగ్ లో ఉన్నపుడు కూడా కొద్ది పాటి విరామం దొరికితే చాలు పుస్తకాలకు అతుక్కుపోతారు. ఆయనకు నచ్చిన కవి శ్రీ గుంటూరు శేషేంద్ర శర్మ గారి ఆధునిక మహాభారతంలోని కవితలను బహిరంగ సమావేశాల్లో తన గొంతుకతో ప్రాణం పోసి యువతలో ఉత్తేజాన్ని నింపడం చూస్తూనే ఉన్నాం. యువతలో చైతన్యం కలగాలని ఆధునిక మహాభారతం పుస్తకాన్ని తిరిగి పునరుద్ధరణ కల్పించారు. రాజు రవితేజతో కలిసి ‘ ఇజం ’ అనే పుస్తకాన్ని కూడా రచించారు. పుస్తకాల గురించి సోషల్ మీడియా వేదికగా తనకు ఉన్న అనుబంధం, అనుభవాల గురించి చెబుతుంటారు. ఒకసారి పవన్ కళ్యాణ్ గారు విజయవాడలోని విశాలాంధ్ర, ఎమెస్కో బుక్ హౌస్ లను సందర్శించారు. సుమారు 300కు పైగా పుస్తకాలను ఆయన కొనుగోలు చేశారు. విఖ్యాత సాహితీవేత్తలు, రచయితలు రాసిన కొన్ని పుస్తకాలను అడిగి మరీ కొనుగోలు చేశారంటే పుస్తకాలపై తనకున్న ప్రేమ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.



## విద్యార్థులకు బాసటగా...

‘భూ భారం మూలంగా భవిష్యత్తులో ఉత్పన్నం అయ్యే ప్రమాదాలు’ అనే అంశం మీద నాసా స్పేస్ సెటిల్ మెంట్ కాంటెస్ట్ లో పాల్గొన్న విద్యార్థినులు మెణ్ణి లీలా విష్ణుజ్యోతి, మెణ్ణి తులసి శ్యామలను అభినందించారు. తదుపరి ప్రాజెక్టుల కోసం పార్టీ తరపున ల్యాప్ టాప్ లు అందించారు. భవిష్యత్తులో అమెరికా వెళ్లేందుకు అవసరం అయిన సహాయ సహకారాలు అందచేస్తామని హామీ ఇచ్చారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ విద్యార్థులను ఆశీర్వదించారు.



# 'రాయల' సీమను రాళ్ళ సీమగా మార్చిందెవరు ?

నిరంతరం కరువు కాటకాలతో అలమటిస్తున్న రాయలసీమ ప్రజలు గుక్కెడు నీటి కోసం ఆకాశం వైపు, పిటికెడు ముద్ద కోసం పండించే నేల వైపు చూడాల్సిన రోజులు ఎదురవుతున్నాయి. తమ ఆశలు నెరవేరుస్తారని ఎదురుచూస్తున్న రాయలసీమ ప్రజలకు పాలక పక్షము, ప్రతి పక్షము, ఇతర రాజకీయ పార్టీల చేతిలోను మరియు ఇటు వైపుగా ప్రకృతి చేతిలోనూ గత కొన్ని వందల సంవత్సరాలుగా మోసపోతూనే ఉన్నారు. రాయలసీమ నుంచి రాజ్యాధికారులుగా ఎదిగిన వాళ్ళు ఉన్నా అభివృద్ధి మాత్రం శూన్యం. రాయలసీమ ప్రజలు గత కొన్ని వందల సంవత్సరాల నుంచి, అయితే అతివృష్టి లేదా అనావృష్టి బారిన పడడం లేదా అసలు వర్షమే లేకుండా బతుకుతున్న రోజులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తమ స్వప్రయోజనాలే పరమావధిగా పాలకులు ఈ సీమపై సవతి ప్రేమ చూపిస్తూ అన్ని రంగాలలో అణగదొక్కి, చివరకి తాగు నీటికి కూడా కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటే రాయలసీమ ఎంత వెనుకబడిందో అర్థం చేసుకోవచ్చు. పదిమందికి అన్నం పెట్టే రైతులు కూడా ఇపుడు తమ పొట్టకూటి కోసం తదితర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. నాటి రాయల కాలంలోని రాయలసీమలో రత్నాలు రాశులుగా పోసిన నేల. కానీ, నేటి రాయలసీమ రాళ్ళు, రప్పలతో కూడుకున్న నేలను చూడాల్సి వస్తోంది. ఈ పరిస్థితి రావడానికి సీమ ప్రజలు రాజకీయ నాయకుల చేతిలో మోసపోయారా? లేక సీమను ప్రకృతి నాశనం చేసిందా? లేక సీమ ప్రజలే తమ పౌరుషాలతో ఫ్యాక్షనిజం చేసి నాశనం చేసుకున్నారా? లేక వనరులుండి ఉపయోగించుకోలేక ప్రభుత్వాలు, మేధావులు, యువత వెనుకబడిపోయారా?

**రాజకీయ కోణం దృష్ట్యా :**

75 ఏళ్ల స్వాతంత్రంలో దాదాపు రాయలసీమ నుంచి గద్దెనెక్కిన రాజకీయ నాయకులు స్వార్థంతో తమ ఎదుగుదల చూసుకున్నారే తప్ప, వెనుకబడిన దీనావస్థితిలో ఉన్న సీమ ప్రాంతాన్ని మచ్చుకైనా గుర్తుంచుకోలేదు. ప్రారంభ కాలం నుంచి ఇప్పటి వరకూ ముప్పావు వంతు పాలానాధికారాన్ని రాయలసీమ నాయకులే అనుభవించారు అనడంలో సందేహం లేదు. సీమ ప్రాంతం నుంచి రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర మంత్రులు అయినవారు ఉన్నారు. వారు తమ ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచించారా? లేక తమ ప్రాంత అభివృద్ధి చేయకుండా తమ వెనుక ఏదైనా రాజకీయ శక్తులు ఆపాయా? ఆ పెరుమాళ్లకే ఎరుక.. రాయలసీమ అభివృద్ధికి రాజకీయ నాయకులు ఉన్న అవకాశాన్ని వినియోగించుకోలేదు అని చెప్పటానికి చక్కటి ఉదాహరణే శ్రీ భాగ్ ఒడంబడిక (పెద్ద మనుషుల ఒప్పందం). మద్రాసు నుండి విడిపోయిన గ్రేటర్ రాయలసీమను ఆంధ్రాలో కలపడానికి మరియు రాయలసీమ అభివృద్ధికి చేపట్టడానికి కొంత మంది పెద్ద మనుషులు తీసుకున్న నిర్ణయమే " శ్రీ భాగ్ ఒడంబడిక." ఈ ఒప్పందం 16 నవంబర్ 1937 లో జరిగింది.

**ఇందులోని ప్రధానాంశాలు :**

1. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటయ్యాక రాజధాని లేదా హైకోర్ట్ రాయలసీమలో నిర్మించాలి.
2. కృష్ణా, తుంగబద్ర జలాలలో ప్రథమ ప్రాధాన్యత రాయలసీమకు ఇవ్వడం.
3. రాయలసీమలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం.
4. శాసనసభలలో ఇరు ప్రాంతాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం.

ఒక్కసారి పై విషయాలను మనం గమనిస్తే కర్నూలును రాజధానిగా కొంతకాలం మాత్రమే ఉంచి మరొక చోటికి తరలించారు. ఉన్న రాజధానిని పోగొట్టుకోవడమే కాకుండా రాజధానికి సమానంగా మరొక నగరాన్ని రాయలసీమలో అభివృద్ధి చేయలేకపోయారు. ఇక నీటి జలాల విషయానికొస్తే అరకొర నీటి పారుదల మాత్రమే కళ్ల ముందు కనిపిస్తోంది. రాయలసీమలో ఉన్నటువంటి పెన్నా నది ఇంతవరకు వరదలు పారడం చూడనేలేదు. ఇక రాయలసీమలో విశ్వవిద్యాలయాలు ఉన్న వాటి అభివృద్ధి అంతంత మాత్రమే. శాసనసభలో సంఖ్యారీత్యా ప్రాబల్యం తక్కువగా ఉన్నా, శాసనాధికారం మాత్రం సీమ నాయకులదే ఎక్కువ అని చెప్పుకున్నా, వీరు రాయలసీమ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడలేదనే అర్థం అవుతోంది. కొన్ని కారణాల రీత్యా రాజకీయ నాయకుల స్వార్థం వల్ల రాయలసీమ వెనుకబడిందని చెప్పుకోవడంలో సందేహమే లేదు.

**ప్రకృతి వైపరీత్యా దృష్ట్యా :**

రాయలసీమలో కాసులు కురిపించే వనరు సంపద ఎంత ఉందో, అంతే మొత్తంగా నాశనం చేసే వనరు సంపద కూడా ఉంది. ప్రపంచంలో దొరకనటువంటి ఎర్రచందనం నల్లమల అడవుల్లో దొరుకుతున్నా, కాసుల కోసం పచ్చదనాన్ని నాశనం చేయలేము. అలాగే కాసులు పుట్టించే మైనింగ్ భూములు ఉన్నా, వాటిని తవ్వి రాయలసీమను అనారోగ్య బారిన పడవేయలేము. అలాగని స్వచ్ఛమైన పంటలు పండిద్దాము అంటే వర్షపాతం కూడా అతి తక్కువలో తక్కువగా ఉంటుంది. దేశంలోనే అత్యల్ప వర్షపాతం రెండో స్థానం అనంతపురం జిల్లా ఉందంటే వర్షాభావం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాయలసీమ మొత్తం అడవులతోనూ, కొండ గుట్టలతోనూ, పంటలు పండించడానికి వీలు కానీ ఎర్ర, నల్ల నేలలు ఉండడం కూడా ఒకింత దురదృష్టకరమే. ఈ విధంగా కూడా రాయలసీమ వెనుకబాటుతనానికి ప్రకృతి వైపరీత్యం ఒక కారణం కావొచ్చు.

> " రాయలసీమ అభివృద్ధి చెందడానికి అనుకూల పరిస్థితులు ఉన్నా, పాలకులచే వెనక్కి నెట్టి వేయబడుతోంది. "

**ప్రజల దృష్ట్యా :**

రాయలసీమలో ఒకానొక కాలంలో ఒకపూట ముద్ద కోసం చేత్తో కత్తి బట్టారు. కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం, పౌరుషాల కోసం ఏమి తెలియని అభాగ్యులకు ఒక చేతిలో ముద్ద పెట్టి, మరొక చేతిలో కత్తి పట్టడం నేర్పించారు. ఆ కరువు కాటకాల సమయానికి ముద్ద కోసం కత్తి పట్టక తప్పలేదు, రక్తపాతం ఆపనూ లేదు. కడుపు నింపుకోవడం కోసం పట్టిన కత్తి ఇపుడు పౌరుషాలకు, ఉద్రేకాలకు దారి తీసేలా రక్తపాతం సృష్టించింది. కాలానుగుణంతో పాటు ఫ్యాక్షనిజం తగ్గినా, బయటి వ్యక్తులు సీమ ప్రజల్ని భయంగా చూడడం ఇప్పటికీ ఉంది. రాయలసీమలో ఇప్పుడు లేని ఫ్యాక్షనిజాన్ని సినిమాలలో భయంకరంగా, రక్తపాతం ద్రవించేలా, హింసను సృష్టించేలా సినిమాలు తీయడం వల్లనేమో ఇప్పటికీ రాయలసీమలో లేని ఫ్యాక్షనిజాన్ని ఉన్నట్టుగా అపోహపడుతూ భయపడుతున్నారు. కానీ, దురదృష్టావశాత్తు రాయలసీమలో కొంత మేర ఫ్యాక్షనిజం ఉండడం వల్ల అభివృద్ధిని కొన్ని సంవత్సరాలు వెనుకబడేలా చేసిందని చెప్పుకోవచ్చు.

**యువత, మేధావి, ప్రభుత్వాల దృష్ట్యా :**

కొన్ని సర్వేల ప్రకారం రాయలసీమలో నిరుద్యోగిత రేటు 72% శాతం గాను, అక్షరాస్యత రేటు 67% వద్ద ఉంది. యువత కూడా చాలా వరకూ తమ విద్య అభ్యసించడం అయిపోగానే ఉద్యోగాల వేటలో పడుతున్నారు. కానీ, చాలా వరకూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగలేకపోతున్నారు. ప్రభుత్వాలు, నాయకులు విఫలం అయితే ప్రశ్నించాల్సిన రాయలసీమ మేధావులు కూడా మూగబోతున్నట్టు అనిపిస్తోంది. వారి మౌనం వెనుక కొన్ని రాజకీయ ఒత్తిళ్ళు ఉండచ్చు, ఉండకపోవచ్చును. ఇపుడు జరిగే కొన్ని అనర్థాలకు మేధావులు ప్రశ్నించకపోతే మరో ప్రత్యేక రాయలసీమ రాష్ట్రం కోసం ఉద్యమాలు తప్పవేమో అనిపిస్తుంది. ప్రభుత్వాలు కూడా వలసలు ఆపి, వలసదారులకు సరియైన ప్రోత్సాహకం అందించడంలో విఫలం అయ్యాయని చెప్పుకోవచ్చు. యువతకు పారిశ్రామికంగా ఎదుగదల, రైతులకు సబ్సిడీల ద్వారా కొత్తరకం పంటలను పరిచయం చేయకపోవడం, స్త్రీలకు కుటీర పరిశ్రమలు అందించకపోవడం వల్ల కూడా రాయలసీమ కాస్త వెనుకబడిందని చెప్పుకోవచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని ప్రజలలో ఉన్న అపోహలను తొలగించి, ప్రజల జీవనాధారంగా పారిశ్రామికం పెంపొందించి రాయలసీమ అభివృద్ధికి పాటుపడాలని కోరుకుంటున్నాను.

**– నరేష్ సాకే**

ట్విట్టర్ : @naresh_writes

# జనసేవ

## జనసేనాని పిలుపు మేరకు...




కరోనా విపత్కర సమయంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన సందర్భంగా వేడుకలకు దూరంగా.. కరోనా బాధితులకు అండగా వుంటూ ప్రారంభమైన జనసేనపార్టీ జనసేవ కార్యక్రమం దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా జనసైనికులు విజయవంతంగా నిర్వహించారు. ఆకలితో అలమటిస్తున్న పేదవాళ్ళకు నిత్యావసర సరుకులు అందించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆసుపత్రుల్లో చేర్చి ఉచితంగా వైద్య సహాయం అందించారు. విదేశాల్లో చిక్కుకపోయిన వారిని ఇండియాకు రప్పించే క్రమంలో జనసైనికులు సొంత డబ్బులతో వారిని ఇండియాకు రప్పించారు. ఆక్సిజన్ అందక శ్వాస అందక ఇబ్బంది పడుతున్న వారికి ఆక్సిజన్ సిలిండర్లు అందించారు. కరోనాతో చనిపోయిన కుటుంబాలకు అండగా నిలబడ్డారు. అనాథ శవాలకు, కరోనాతో చనిపోయిన వారికి దహనక్రియలు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోతే జనసైనికులే పాడె మోసి అంత్యక్రియలు నిర్వహించారు. కరోనా రోగులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ కరోనా విపత్కర సమయంలో ఎన్నో సేవలు అందించారు జనసైనికులు.

జనసేన నాయకులు కూడా వారి నియోజకవర్గాల్లో వారి శక్తికి మించి లక్షలు ఖర్చు చేశారు. తాడేపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ గారు 35 నుండి 40 లక్షలు దాకా ఖర్చు చేసినా బయటి ప్రపంచానికి తెలియకపోవడం మన దౌర్భాగ్యం. NRI జనసైనికుల సహాయంతో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ శ్రీ పాటంశెట్టి సూర్యచంద్ర గారు తన నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయితీలకు శానిటైజర్స్, మాస్కులు, గ్లౌజ్ లు... పంచారు. అలాగే నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి " జనసేన ఇంటి పంట " ద్వారా లక్షల మొక్కలు అందించారు. దాదాపు 40 లక్షలు పైగా ఖర్చు చేసినా ఏ ఒక్క మీడియా చూపకపోవడం బాధాకరం. ఈ కరోనా విపత్కర సమయంలో దేశంలో ఏ పార్టీ కూడా చేయని సేవలు జనసేన పార్టీ ద్వారా జనసైనికులు జనసేవ ద్వారా అందించడం శుభపరిణామం. ★

## కార్యకర్తల కోసం అండగా

# రూ. 5 లక్షల భీమా

దేశంలోనే మొదటిసారిగా కార్యకర్తల కోసం రూ. 5 లక్షల రూపాయల భీమాను ప్రవేశపెట్టడం ఒక్క జనసేన పార్టీకే సాధ్యం అయింది. కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించడమే కాకుండా వారి కుటుంబానికి అండగా ఉండేందుకు శ్రీ పవన్ కల్యాణ్ గారు ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారు. క్రియాశీలక సభ్యులు జనసేన పార్టీ ఆస్తిగా భావించి, వారిని రాజకీయంగా అన్ని రకాలుగా సన్నద్ధపరచేందుకు పార్టీ కట్టుబడి ఉందని అర్థం అవుతోంది. ఒక క్రియాశీలక సభ్యుడు/ సభ్యురాలు రూ. 500 లతో సభ్యత్వం తీసుకుంటే మరణాంతరం రూ. 5 లక్షల భీమా, ఏదైనా ప్రమాదం జరిగితే రూ. 50 వేలరూపాయల ప్రమాద భీమాను అందించనున్నారు. ప్రపంచంలో ఎక్కడ వైద్యపరమైన సేవలు పొందినా ఆరోగ్య బీమా వర్తింపచేస్తారు. కార్యకర్తలకు బీమా విషయంలో ఎప్పుడూ అందుబాటులో ఉండేలా పార్టీ కార్యాలయంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, జిల్లాల్లోనూ తగిన సమాచారం అందించి, సహాయపడేలా తగిన చర్యలు తీసుకునేలా అండగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం కొన్ని నియోజకవర్గాల్లో అమలు అవుతున్నది. మిగతా నియోజకవర్గాల్లో అమలు కావాల్సి ఉంది.

సభ్యత్వం తీసుకున్న వారికి ప్రతి కార్యకర్తకు ఐడీ కార్డు. ఏడు సిద్ధాంతాలతోపాటు శ్రీ పవన్ కల్యాణ్ గారు ప్రతి కార్యకర్త జేబులో ఉండే విధంగా ఓ కార్డు రూపొందించారు. రాబోయే రోజుల్లో వీరందరికీ పార్టీ తరపున శిక్షణ ఇవ్వడం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రూ. 50 వేల వరకు చికిత్స చేయించుకునే విధంగా పాలసీ తీసుకురాగలిగారు. పాలసీ అవసరం అవుతుందన్న భావన ఎవరికీ ఉండదు. కానీ పార్టీ తరపున ఒక భరోసా కల్పించాలని శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టంగా చెప్పారు. బాధితుల కుటుంబాలకు భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో తీసుకువచ్చిన



మరణించిన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత

పాలసీ ఇది. మధ్యతరగతి కుటుంబాలు, చిన్న కుటుంబాల వారికి పని ఒత్తిడిలో ఇన్సురెన్స్ చేయాలన్న ఆలోచన రాకపోవచ్చు. వారికి ఇది అందుబాటులో ఉంటుంది. కార్యకర్తల యోగక్షేమాలను దృష్టిలో ఉంచుకొని పార్టీ చేపట్టిన ఈ బృహత్ కార్యక్రమానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూ. కోటి ఆర్థిక సహాయం అందించారు. ★



# నా శవాన్ని నలుగురు మోసుకువెళ్లే వరకు నేను జనసేనను మోస్తా...

ఒక్క ఓటమి జనసేన పార్టీని ఆపలేదని, తాను ఓటమిని అంగీకరించేవాడిని కాదు అని, విజయం సాధించే వరకు పోరాడుతానని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్‌కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. "నా జీవితం రాజకీయాలకు అంకితం. నేను మళ్లీ చెబుతున్నా నా శవాన్ని నలుగురు మోసుకువెళ్లే వరకు నేను జనసేనను మోస్తా. నాకు ఓటమి కొత్త కాదు. దెబ్బ తినే కొద్ది ఎదిగే వ్యక్తిని. 25 సంవత్సరాల లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చాను. ఓటమి ఎదురైతే తట్టుకోగలనా లేదా అని నన్ను నేను పరీక్షించుకున్న తర్వాతే పార్టీ స్థాపించా. ఓటమి ఎదురైన ప్రతిసారీ పైకి లేస్తా.. బలంగా నిలుస్తా. భీమవరంలో నన్ను ఓడించడానికి రూ.150 కోట్లు ఖర్చు చేశారని తెలిసింది. పవన్ కళ్యాణ్‌ని అసెంబ్లీలో అడుగుపెట్టనివ్వరాదు.. ఎలాగయినా ఓడించాలి అనేది వారి లక్ష్యం. వీటన్నింటినీ నేను పట్టించుకోను. ప్రజా తీర్పును గౌరవిద్దాం. ప్రస్తుతం మన ముందు ఉన్న లక్ష్యం ఒక్కటే. ఎక్కడ ఆకలి ఉంటుందో, ఎక్కడ సమస్య ఉంటుందో అక్కడ జనసేన గుర్తు కనపడాలి. అక్కడి ప్రజలకు మనం ఉన్నాం అనే భరోసా ఇవ్వాలి. కుయుక్తులతో కూడిన రాజకీయాలు నేను చేయను. ప్రతి అభ్యర్థిని అడిగా మీరు ఉంటారా, వెళ్లిపోతారా అని. మేము మీ వెంటే ఉన్నాం అని చెప్పడానికే ఇక్కడికి వచ్చాం అంటున్నారు. ఇంతకు మించిన విజయం ఏం కావాలి. ప్రతికూల పరిస్థితుల్లోనే వ్యక్తిత్వం బయటపడుతుంది. ఓటమి ఎదురైనప్పుడే

> "పాతికేళ్ళ బియ్యం కాదు... పాతికేళ్ళ భవిష్యత్తు కోసం, మీకోసం అండగా నిలబడటానికి వచ్చాను."

నువ్వు నావాడివా పరాయివాడివా అన్న విషయం అర్థం అవుతుంది. మీరంతా నా కోసం వచ్చినందుకు ధన్యవాదాలు. ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. నేను మళ్లీ చెబుతున్నా ఏదో ఒక ఎన్నికల కోసం వచ్చి వెళ్లిపోవడానికి పార్టీ పెట్టలేదు. కష్టమైన ప్రయాణం అని తెలిసే రాజకీయాల్లోకి వచ్చా. ఓటమికి కుంగిపోను దెబ్బతినే కొద్ది ముందుకు వెళ్తూనే ఉంటా.

*****

రాజకీయంగా ఎన్నో ఒత్తిళ్ళు ఎదుర్కోవాలి... అన్నీ తట్టుకొందాం... ప్రజల కోసం నిలబడదాం. ఎన్నికల ఫలితాలపై స్వీయ పరిశీలన చేసుకొని... "ఒక లక్ష్యం దిశగా ముందుకు వెళ్తున్నాం. జనసేన పార్టీ నిలబడ్డ తొలి ఎన్నికలివి. ఇన్ని లక్షల మంది మన పార్టీని నమ్మారు. వాళ్ళంతా మన పట్ల బలమైన విశ్వాసం చూపించారు. ప్రజలకు ఎప్పుడూ అనుసంధానమై వారి సమస్యలపై గొంతు విప్పే పార్టీ మనది. ఒక ఇంటి పెద్దలా అండగా నిలిచి ప్రజలకు భరోసా ఇద్దాం. ఈ క్రమంలో మనకు ఎన్నో ఇబ్బందులు వస్తాయి. ఆటుపోట్లు ఎదురవుతాయి. వాటన్నింటినీ తట్టుకొనే బలంగా పనిచేద్దాం. ఇందుకు చాలా ఓపిక, సహనం కావాలి. జనం కోసం నిలిచేందుకు మనం వెచ్చించాల్సింది సమయమే. ఎంత ఎక్కువ సేపు మనం ప్రజలతో మమేకం అయ్యామనేది ముఖ్యం. అందుకు నాయకులు సిద్ధం కావడంతోపాటు.. క్యాడర్ ను బలోపేతం చేయాలి. మారుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు పరిశీలించి... క్షేత్ర స్థాయిలో జనం సమస్యలపై సమగ్ర అవగాహనకు రావాలి. ★


# జనసేన పార్టీని ఏ పార్టీలో కలిపే ప్రసక్తే లేదు...

నా మీద నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ భీమవరం నుంచి మాటిస్తున్నా... జనసేన పార్టీని మరే పార్టీలో కలిపే ప్రసక్తే లేదని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్‌కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఈ మధ్య బీజేపీలో కలిపేస్తారు అంటూ ప్రచారం చేస్తున్నారనీ, నా ప్రాణం పోయినా అది జరగదని చెబుతున్నాను. ఎన్నికల సందర్భంగా టీడీపీతో లోపాయికారి ఒప్పందం అంటూ ఇదే విధమైన ప్రచారం చేశారు. ఏదైనా ఉంటే బయటికి చెప్పే చేస్తా, లోపాయికారి ఒప్పందాలు పెట్టుకోవడానికి నాకు ఎలాంటి భయాలు లేవు. మనం ఒంటరిగా పోటీ చేశాం కాబట్టే వైసీపీకి విజయం దక్కింది. 2018లో టీడీపీని తిట్టిన తర్వాత, అవకాశవాద రాజకీయాలు చేయాలి అనుకుంటే... భీమవరంలో టీడీపీ అభ్యర్థి లేకుండా నేనే రెండు పార్టీల తరఫున బరిలోకి దిగేవాడిని కదా. గాజువాకలో టీడీపీ అభ్యర్థి లేకుండా జాగ్రత తీసుకునేవాడిని కదా.. లేదంటే అభ్యర్థుల్ని మార్పించుకునేవాడిని కదా. ఇదే వాదాన్ని కార్యకర్తలు బలంగా వినిపిస్తున్నారు. అంతే నిక్కచ్చిగా నాయకులు ఎందుకు మాట్లాడలేకపోతున్నారు? నేను ఒక జనసైనికుడికి అర్థం అవుతున్నా. అందుకే అడుగడుగునా మేమున్నాం అంటూ ఓటమి తర్వాత కూడా జనసైనికులు అండగా ఉన్నారు.

**జనసైనికులు నమ్మారు :**

ఓడిపోతే మీరు నన్ను గుండెల్లోకి తీసుకున్నారు. పార్టీ పెట్టినప్పుడు కూడా మీరే ఉన్నారు నా వెనుక. 2018లో టీడీపీతో గొడవ పెట్టుకున్నాక నా పక్కకి వచ్చిన కొద్ది మంది నా ఇంటిగ్రెటినీ చెక్ చేశారు. జనసైనికులు మాత్రం నన్ను నమ్మారు. సీట్లు రాకపోతే పోయాయి గానీ ఇలాంటి వారితో చేయలేం అనిపించింది. వీరితో కలసి వెళ్దాం, వారితో కలసి వెళ్దాం అంటే కుదరదు. ఇవాళ విజయ గర్వంతో వచ్చాను. ఓటమి తర్వాత పావుగంట తర్వాత ఏం చేయాలి అని ఆలోచించాను. నాకు ఫలితాలు రాక ముందే ఓటమి అర్థం అయిపోయింది. ఓటమి ఎదురైన కూడా సమర్థవంతంగా ఎదుర్కోగలను.

ఓడించబడ్డ నేనుగా చెబుతున్నా అనుకూల పరిస్థితుల్లో బలం లేని వాళ్లు కూడా చాలా బలంగా కనిపిస్తారు. ప్రతి కూల పరిస్థితుల్లో బలం ఉన్న నాయకులు కూడా చాలా బలహీనంగా కనబడతారు. మనమేం అన్యాయాలు చేసి జైలుకి వెళ్ళలేదు కదా మనకి భయం ఎందుకు. గెలుపు రావడానికి దశాబ్దం పట్టవచ్చు. భీమవరంలో ఓడాం, గాజువాకలో ఓడాం, ఇన్ని స్థానాల్లో పోటీ చేసి ఓడిపోయాం అని ఆగిపోతే రేపు రాబోయే విజయాలను కూడా తీసుకోలేం. ★



# మన నుడి మన నది


శ్రీ జి.డి.అగర్వాల్


శ్రీ రాజేంద్ర సింగ్


శ్రీ బి. సత్యనారాయణ


శ్రీ టి. శివ శంకర్ రావు

**మన నుడి - మన నది కోసం నిరంతరం కృషి చేసినవారు**

తరతరాలుగా నడుస్తూ... మన తరాల్ని నడిపిస్తూ వస్తున్న నాగరికతలో మన నుడి - మన నది రెండూ రెండు కళ్ళు లాంటివని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. నాగరికతకు పుట్టినిల్లు నది అయితే, నాగరికతకు అమ్మ ఒడి నుడి. స్వచ్ఛమైన నీటి ద్వారా కలుషితం లేని పర్యావరణం, కమ్మనైన అమ్మ లాంటి తెలుగు భాష ఈ రెండు మన జాతి మనుగడకు ఆధారం, అత్యవసరం. మన భాషని మన సంస్కృతి సాంప్రదాయాలను మన పర్యావరణ నదీ వనరులు కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. కానీ వీటన్నిటికీ విరుద్ధంగా ఆధునీకరణ, అభివృద్ధి అనే పేరుతో ఆటంకం కలిగిస్తూ మన వనరులను మనమే అవివేకంగా నాశనం అవ్వడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణం అవుతున్నాం. అంతే కాకుండా ప్రకృతి విలయాలు కారణమై ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నాం కానీ వాస్తవాన్ని ఎవరు గ్రహించలేకపోతున్నాం.

## " మన నుడి "

నాగరికతకు అమ్మ ఒడి నుడి, భాష లేనిదే సంస్కృతి లేదు. భాష గతించాక సంస్కృతి మిగలదు. భాషకు దూరమైన ఎన్నో నగరాలు చరిత్రలోనే లేకుండా కనుమరుగయ్యాయి. మాతృమూర్తి, మాతృభాష రెండు ఒకటే అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. తల్లి మనకు జన్మనిస్తే భాష మనకు పదభావాల్ని ఇస్తుంది. అందుకే మన తెలుగుని తల్లితో పోల్చి తెలుగు తల్లిగా కొలుస్తారు. 2000 యేళ్ల నాటి చరిత్ర కలిగిన తెలుగు నేడు అధికార భాష అయినా అధికారికంగా తగ్గుముఖం పడటం దురదృష్టం. భారతదేశంలోనే హిందీ తర్వాత ఎక్కువ మాట్లాడే భాషగా తెలుగు రెండవ స్థానంలో, ప్రపంచంలోనే రెండవ ఉత్తమ లిపిగా ఉంది. ఇంతటి ఘనత కలిగిన తెలుగు నేడు నీరసించి పోతున్న తరుణంలో మనందరం తెలుగు విలువ చాటడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. దీనిలో ప్రభుత్వం ప్రధాన పాత్ర వహించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కానీ, ఇక్కడ ప్రభుత్వమే తెలుగు భాషకు వ్యతిరేఖంగా పని చేస్తోంది. మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాలు అమలు చేసే లోపలే ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాబోధన చేపట్టాలని నిర్ణయం తీసుకువచ్చింది.

జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు 5వ లేదా 8వ తరగతి వరకూ విద్యాబోధన మాతృభాష తెలుగులోనే జరగాలని లేకపోతే భావితరాలు తెలుగును కోల్పోతాయని హెచ్చరించి హితవు పలికారు. ప్రస్తుతం తెలుగుపై జరుగుతున్న నిరాదరణను స్వస్తి పలికి అమ్మ తెలుగు తల్లి కీర్తి వెలుగుని విస్తరింప చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పూర్తి ఆంగ్ల మాధ్యమం విద్యా విధానాన్ని ఖండిస్తూ జనసేన నాయకుడు శ్రీ తమ్మినేని శివశంకర్ గారు నిరసన వ్యక్తం చేసి, తెలుగుని రక్షించడానికి పోరాటాలు చేశారు. మన నుడి - మన నది ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రముఖ తెలుగు పండితులతో పవన్ కళ్యాణ్ గారు సమావేశాలు జరిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పూర్తి ఆంగ్ల మాధ్యమం సరికాదని, తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమాల్లో విద్యా సంస్థలు నడపాలని హెచ్చరించడంతో పాటు విద్యాసంస్థల్లో ఎటువంటి మార్పులు, చేర్పులు రావాలో తెలియజెప్పారు. అదేవిధంగా అమెరికా, ఆస్ట్రేలియా వంటి పెద్ద పెద్ద దేశాల్లో కూడా తెలుగు మంచి ప్రాధాన్యత సంపాదించుకుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ విద్యావిధానంలో తెలుగు కూడా ప్రవేశపెట్టింది. ఇటువంటి చారిత్రాత్మకమైన భాషని ప్రతి ఒక్క తెలుగువాడు ఆదరించాలని శ్రమిస్తున్నారు.

## " మన నది "

నాగరికతకు పుట్టినిల్లు నది. నది లేనిదే జీవం లేదు, జీవనోపాధి లేదు. నాగరికతలో నదికి దూరమైన ఎన్నో నగరాలు నాశనమయ్యాయి అది వాస్తవం. ఎన్నో జీవ నదులు, సరస్సులు, భూగర్భ జలాలు, వృక్ష సంపద ఖనిజ సంపదలకి పుట్టినిల్లు మన దేశం. వీటన్నిటికీ భంగం కలిగిస్తూ వాటి నాశనానికి కారణభూతులుగా మారుతున్నాం. వీటన్నిటినీ రక్షించుకునే బాధ్యత మనందరిపైనా ఉంది. ప్రత్యక్షంగా గంగా ప్రక్షాళన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆత్మత్యాగం చేసుకున్న శ్రీ జే.డి అగర్వాల్ గారి లాంటి మహోన్నతమైన వ్యక్తి మన మానవ జాతికి స్ఫూర్తి.

అగర్వాల్ గారి మొదటి వర్ధంతి రోజున స్మరిస్తూ ప్రముఖ జల సంరక్షణ ఉద్యమకారులు ' వాటర్ మాన్ ఆఫ్ ఇండియా ' గా బిరుదు పొందిన శ్రీ రాజేంద్ర సింగ్ గారు, ప్రముఖ పర్యావరణ వేత్తలు, శ్రీ పవన్ కళ్యాణ్ గారితో పాటు హరిద్వార్ లో జరిగిన గంగా హారతిని వీక్షించి పూజచేసి, గంగా నది ఒక ప్రాంతానికి ప్రదేశానికి చెందినది కాదని గంగా యావత్ భారతదేశానికి చెందినదనీ, మన నది వనరులు, పర్యావరణాన్ని రక్షించడం ప్రతి మానవుని యొక్క బాధ్యత అని అది జనసేన ఆశయాల్లో ఒక భాగమని పవన్ కళ్యాణ్ గారు తెలియజేశారు.

మన నుడి - మన నదిలో భాగంగా ప్రముఖ పర్యావరణ పరిరక్షణ వేత్త మడ అడవుల రక్షణకై పోరాడిన వ్యక్తి జనసేన నాయకులు శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో యువతకు దిశానిర్దేశం చేశారు. మన నుడి - మన నది ద్వారా నదుల యొక్క ఆత్మ ఘోష కోసం దేశంలో ఎంతో మంది ప్రముఖులు పర్యావరణవేత్తలు పాల్గొనేలా తరచూ వెబినార్ లు ఏర్పాటు చేశారు. చాలా విషయాలపై వివరణ ఇచ్చారు. ఇందులో ముఖ్యంగా వాటర్ మాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్ గారు రాజస్థాన్ లో ఉన్న 5 నిర్జీవ నదులకు జీవం పోసిన తన విధానం, నదీ వనరులు, భూగర్భ జలాల కోసం ముఖ్యమైన సమాచారాన్ని అందించారు.

నదీజలాలు, పర్యావరణ వనరుల కాలుష్యానికి, యూరేనియం వంటి భూ ఖనిజాల త్రవ్వకాలు భూగర్భజల వనరుల నాశనానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వమే కారణం అవుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే తరాల వారికి ఏ వనరులు మిగలవు. వారికి కీడు చేసిన వాళ్ళం అవుతాము. నది, పర్యావరణ వనరుల రక్షణ కోసం జనసేన మన నుడి - మన నది పేరుతో జాతి కళ్ళు తెరిచేలా ముందుకు నడుస్తున్నది. మన దేశంలో ఒక రాజకీయ పార్టీ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

- ప్రశాంత్ పోలాకి
ట్విట్టర్ : @Prasanthpolaki



**" చట్టాలు బలహీనులపై బలంగా పనిచేసి... బలవంతులపై బలహీనంగా పని చేస్తుండటం... సుగాలీ ప్రీతి విషయంలో కూడా ఇదే జరిగింది."**

**" దిశా లాంటి చట్టాలు చేసినప్పుడు కాదు, వాటికి ప్రాణం పోసి మగువలకు అండగా నిలిచినప్పుడే నిజమైన స్త్రీ, స్వేచ్ఛా స్వాతంత్ర్యం లభిస్తుంది. "**

# ఆడబిడ్డకు అండగా జనసేనాని

మనం రోజూ వార్తలలో అత్యాచారాలు జరగడం టీవీలో చూస్తూనో, పేపర్లో చదువుతూనో ఉంటాం. ఇలాంటి సందర్భాలు మన ఇంట్లో వరకూ వస్తే గానీ తెలియదు. అది ఎంత పెద్ద గాయమో... కర్నూలు నగర శివారులోని లక్ష్మి గార్డెన్ లో ఉంటున్న రాజు నాయక్, పార్వతి దేవిల కుమార్తె సుగాలీ ప్రీతి. అపుడు 14 సంవత్సరాల వయసులో 10వ తరగతి చదువుతున్న క్రమశిక్షణ గల అమ్మాయి. కలెక్టర్ కావాలన్న సంకల్పంతో ఎపుడూ చదువు మీదే ధ్యాస ఉండేది.

దిన్నె దేవరపాడు వద్ద బడా రాజకీయ నాయకుడుకి చెందిన కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్సియల్ స్కూలులో చదివేది. 2017 సంవత్సరం ఆగష్టు 19 న ఆ స్కూలులో ఒక అమ్మాయి మృతదేహాన్ని చూసిన తోటి విద్యార్థులు భయభ్రాంతులకు గురి అయ్యారు. ఆ సంఘటనను చూసి పోలీసులు ఆత్మహత్య అని తేల్చారు. నిజానికి అక్కడ ఉన్న పరిస్థితులను చూస్తే అది ఆత్మహత్య కాదు హత్య అని ఎవరైనా చెప్పగలుగుతారు. కానీ, పోలీసులు అలా చెప్పడానికి వారి వెనుక ఏవైనా రాజకీయ శక్తులు ఆపి ఉండొచ్చు. అక్కడి పరిస్థితులను చూసిన ఆ ప్రీతి తల్లిదండ్రులకు అది ఆత్మహత్య అని నమ్మకం కలగలేదు. హత్య చేశారు అని ఆరోపించారు. తమ కూతురు ఆత్మహత్య చేసుకునే అంత మానసిక పరిస్థితి లేదని వారించారు. లోతుగా విశ్లేషణ చేయగా మానభంగం చేసి చంపేశారని తెలుసుకున్నారు. ఆ తల్లిదండ్రులకు ఆ ఘటనకు రెండు రోజుల ముందు స్కూల్ యాజమాన్యం నుంచి కాల్ చేసి మీ అమ్మాయికి ఆరోగ్యం బాగలేదు స్పృహ తప్పి పడిపోయింది అని చెప్పారట. వెంటనే తన కూతురికి కాల్ చేసి మాట్లాడగా ఇక్కడ స్కూల్ యాజమాన్యం నన్ను చాలా ఇబ్బంది పెడుతున్నారు, హింసిస్తున్నారు నన్ను ఇంటికి తీసుకెళ్లండని వేడుకొందట అమ్మాయి.

**రంగంలోకి జనసేనాని :**

సామాన్య జనసైనికులు సుగాలీ ప్రీతి విషయాన్ని పవన్ కళ్యాణ్ దగ్గరకు తీసుకెళ్లగా ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. సుగాలీ ప్రీతికి న్యాయం జరిగే వరకూ ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. 12 ఫిబ్రవరిలో 2020 లో కర్నూలులో లక్షలాది మంది జనసైనికులతో ర్యాలీ చేసి, భారీ బహిరంగ సభను నిర్వహించి సుగాలీ ప్రీతికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కేసును వెంటనే సీబీఐకు అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బలహీన వర్గాలకు చెందిన ఆడబిడ్డకు అన్యాయం జరిగితే మాత్రం ఒక్కరు కూడా న్యాయం చేయలేకపోయారు. సుగాలి ప్రీతికి న్యాయం చేయాలని, ఆడబిడ్డలకు అన్యాయం జరగకుండా కఠిన చట్టాలు తేవాల్సిన అవసరం ఉందన్నారు. సుగాలి ప్రీతిపై అత్యాచారం జరిగి హత్య చేసింది విద్యాసంస్థల్లో విద్యనభ్యసించాల్సిన చోట ఇలాంటి దారుణానికి గురైతే ఎవరు రక్షిస్తారు. ఇలాంటి కీచకులకు రాజకీయ నాయకులు అండగా ఉంటే బాధితులు తమ వేదనను ఎవరికి చెప్పుకొంటారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించకపోతే మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ కర్నూల్ పర్యటన వచ్చినపుడు ఈ కేసును సీబీఐ కు అప్పగిస్తున్నామని జీవో కూడా ఇచ్చారు. ప్రభుత్వం అయితే జీవో ఇచ్చింది కానీ, ఆ కేసును సీబీఐకు అప్పగించలేదని సుగాలీ ప్రీతి తల్లిదండ్రులు చెప్తున్నారు. ఇప్పటికీ జనసైనికులు ఈ కేసులో న్యాయం కోసం పోరాడుతూనే ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఆ ఆడబిడ్డకు న్యాయం చేయాలని కోరుకుందాం.

**స్పందించిన మొదటి నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారే : పార్వతీ బాయి**

సుగాలి ప్రీతి తల్లి శ్రీమతి పార్వతి బాయి మాట్లాడుతూ "2017 నుంచి నా కుమార్తెకు జరిగిన అన్యాయంపై పోరాటం చేస్తున్నాను. ఈ సమస్య మీద మొట్టమొదట స్పందించిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారే. ఆయనకు నా తరపున, నా కుటుంబం తరపున రుణపడి ఉంటాను. నా కూతురిని అత్యాచారం చేసి హత్య చేశారు. ఆత్మహత్యగా చిత్రీకరించాలని చూశారు. దీనిపై పోరాటం చేస్తే తెలుగుదేశం ప్రభుత్వం కానీ, ఇప్పటి వైసీపీ ప్రభుత్వం కానీ పట్టించుకోలేదు. పోస్టుమార్టం రిపోర్టులో అత్యాచారం చేసి హత్య చేశారని క్లియర్ గా ఉంది. కేసును తప్పుదోవ పట్టించేందుకు కొందరు అధికారులు రూ.30 లక్షలు తీసుకున్నారు. నిందితులతో కుమ్మక్కై చార్జ్ షీటులో ఆత్మహత్య అని రాశారు. ఇదేంటి అని అడిగినందుకు మమ్మల్ని పోలీసు స్టేషన్ లో పెట్టారు. ఎవరినైనా ఎదిరించే ధైర్యం, ప్రశ్నించే దమ్ము ఉందన్న నమ్మకంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారిని కలిశాను. మా గోడు చెప్పుకున్నా. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఎదిరించే ఒకే ఒక్క నాయకుడు పవన్ కళ్యాణ్ గారు.

కర్నూలు జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ గారిని కలిశాను. మొదటిసారి బాగానే మాట్లాడారు. రెండోసారి మాత్రం చీప్ పీపుల్ అంటూ తిట్టారు. మరోసారి కలిసినప్పుడు నీ కూతురు హత్య మా హయాంలో జరిగిందా అని ప్రశ్నించారు. నిందితులు అధికార పక్షానికి లంచాలు ఇచ్చి మభ్యపెట్టారు. చట్టాలు ఉన్నవారికే చుట్టాలు అయిపోతున్నాయి. ఎన్నో పోరాటాలు చేసినా సమస్యను కర్నూలు మొత్తానికీ కూడా నా బాధ చెప్పుకోలేకపోయాను. ఒక్కసారి శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్తే దేశం యావత్తు గుండెల్లో పెట్టుకుని పోరాటం చేస్తున్నారన్నారు. ★

# దివీస్ బాధితులకు అండగా




**ది**వీస్ కొత్త యూనిట్ దిగ్గజ ఫార్మా సంస్థల్లో ఒకటైన దివీస్ ల్యాబొరేటరీస్ తూర్పుగోదావరి జిల్లా తొండంగి మండలం ఒంటిమామిడి వద్ద తమ మూడో యూనిట్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లను ఏర్పాటు చేసుకుంటున్న తరుణంలో ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని అధిగమించి తొండంగి వద్ద రూ.1500 కోట్ల వ్యయంతో కొత్త యూనిట్ నిర్మాణానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే హైదరాబాద్ ప్రాంతం, విశాఖపట్నం సమీపంలోనూ యూనిట్లు నడుపుతున్న దివీస్ ఫార్మా ఇప్పుడు తూర్పుగోదావరి జిల్లాలోని తుని నియోజకవర్గంలో ఈ ప్రతిష్ఠాత్మక యూనిట్ నిర్మాణానికి పావులు కదుపుతోంది. ఈ ఫార్మా సంస్థ విస్తరణ కోసం కొన్నేళ్లుగా జరుగుతున్న ప్రయత్నాలను స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తుండగా.. విపక్షంలో ఉన్నప్పుడు వ్యతిరేకించిన వైసీపీ పార్టీ ఇప్పుడు సమర్థిస్తోంది. అలాగే అధికారంలో ఉన్నప్పుడు సమర్థించిన టీడీపీ పార్టీ ఇప్పుడు వ్యతిరేకిస్తోంది. దీంతో వైసీపీ, టీడీపీ డబుల్ గేమ్‌పై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇక్కడ భూసేకరణకు జరిగే చర్యలు స్థానికుల్లో ఆందోళనలు రేపుతుంటే, వీరికి జనసేన శ్రేణులు మరియు ప్రజా సంఘాలు మద్దతు నిలుస్తూ పోరాటం చేశాయి. అధికార అండదండలతో బలవంతంగా భూమిని సేకరించి ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

### స్థానికుల మాట ?

రాష్ట్ర ప్రభుత్వాలే వరుసగా బాధితులకు వ్యతిరేకంగా వెళుతున్నప్పుడు వారికి ఏం చెయ్యాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. బాధితుల్లో ఓ 10 మంది ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేశారు.



బాధితులకు అండగా జనసేన నాయకుల పోరాటం

దివీస్ కోసం అండగా పోరాటం చేస్తున్న 36 మందిని అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. కేవలం ఫ్యాక్టరీ వద్దన్నందుకు అమాయకులను అరెస్టులు చేసి జైళ్లలో ఉంచారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గ్రామానికి చెందిన శ్రీమతి నాగకృష్ణవేణి గారు మాట్లాడుతూ ఓదార్పు యాత్ర సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ గారు నా నెత్తిమీద చెయ్యి వేసి ప్రమాణం చేసారు. ఈ విషం కక్కే ఫ్యాక్టరీని బంగాళాఖాతంలో కలిపేస్తానని మాటిచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక మా గోడుని వినే పరిస్థితిలో ఆయన లేరు అంటూ దివీస్ పరిశ్రమకు అనుమతులు ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

### రాజకీయ నాటకాలు :

2016 సం.లో అప్పటి స్థానిక అధికార పక్ష నాయకులు గ్రామస్తులను బలవంతం చేసి, భయపెట్టి దివీస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు అనుమతి ఇచ్చినట్లు నివేదికను తీసుకున్నారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు అప్పటి ప్రభుత్వాన్ని నిందిస్తూ ఈ సున్నితమైన ఆక్వా జోన్‌లో ఈ కాలుష్య తయారీ యూనిట్‌ను ఎలా అనుమతిస్తారు? అని ధ్వజమెత్తారు. 55లక్షల లీటర్ల కలుషిత నీరు సముద్రంలోకి వెళ్తుంది. సముద్ర జీవులకు ప్రమాదం కలగడమే కాకుండా వాటి మీద ఆధారపడిన ఆ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజల జీవనోపాధి కోల్పోతారు అని అప్పటి ప్రభుత్వాన్ని నిలదీశారు.

తొండంగి మండలం దానవాయిపేట పంచాయితీ పరిధిలోని కొత్తపాకాల సమీపంలో ఓదార్పు యాత్రలో భాగంగా అక్కడకు వెళ్లిన అప్పటి ప్రతిపక్షనేత శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు, అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో, దివిస్ పరిశ్రమ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించి చెప్తూ 'మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే, దివిస్ పరిశ్రమను ఇక్కడ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటానని హామీ' ఇచ్చారు. ఇపుడు అధికారంలోకి వచ్చి మాట మారుస్తున్నారు. మాట తప్పను మడమ తిప్పను అని గారభాలు పలికిన వ్యక్తి ఇపుడు ఎందుకు మూగబోయారు? అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

### పర్యావరణం దృష్ట్యా దివీస్ :

అందం వెనుక ప్రమాదం ఎలా దాగుంటుందో అలాగే ప్రకృతి వనరులు సంవృద్ధిగా ఉన్న చోట అవకాశవాదులు, ధనమే పరమావధిగా భావించే రాజకీయ నాయకులు మరియు వ్యాపారస్తులు దానిని వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని నిరంతరం ప్రయత్నిస్తుంటారు. వీరు ప్రకృతి, ప్రజల ఆరోగ్యం గురించి ఏమాత్రం ఆలోచించకుండా ఏకపక్ష నిర్ణయాలతో మొండి ధోరణితో అధికారం అడ్డం పెట్టుకొని వ్యవహరిస్తారు. ఏదైనా ఒక ప్రాంతం నివాసయోగ్యంగా ఉండాలంటే కనీసం అక్కడ కలుషితం లేని నీరు, కలుషితం లేని గాలి తదుపరివి ఉండాలి. దివీస్ కాలుష్య కోరల్లో ప్రజలు, పంటలు, భూగర్భ జలాలు... ఒకటేమిటి ఆ చుట్టూ ప్రక్కల పల్లెల ప్రజలు నివసించడానికే అత్యంత ప్రమాదకర స్థాయిలోకి నెట్టబడతారు. పుష్కల ప్రకృతి వనరులే వారి పాలిట శాపం అయ్యాయి నేడు. తొండంగి మండలం మరియు చుట్టుప్రక్కల ప్రజల అభ్యర్థనలు, గోడు నేడు అరణ్యరోదనను తలపిస్తుంది.

### అండగా జనసేన :

తొండంగి మండలంలో దివీస్ పరిశ్రమ వల్ల నష్టపోతున్న 15 గ్రామాలకు అండగా జనసేన పార్టీ అండగా నిలబడింది. 9 జనవరి 2021 రోజున వారికి అండగా భారీ బహిరంగ సభను నిర్వహించారు. పరిశ్రమను అడ్డుకుంటానని స్థానిక ప్రజలకు మాట ఇచ్చారు. అలాగే జగన్ గారు తీసుకున్న ద్వంద వైఖరి విధానాన్ని, చంద్రబాబు గారు చేసిన తప్పిదాలను ఈ సభలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు ముందుగానే సమస్యను గుర్తించి పలుమార్లు హెచ్చరికలు జారీ చేశారు. ఫార్మా పరిశ్రమలు అనేవి జనవాసంలో కాకుండా ఫార్మా హబ్ లలో ఏర్పాటు చేయాలని, ఇలా జనవాసంలో ఏర్పాటు చేస్తే కలిగే నష్టాలేంటో అని పలుమార్లు విన్నవించారు.

**- సాకే మహేంద్ర**

ట్విట్టర్ : @SakeMahendra123

## " వ్యవస్థ కోసం ప్రణాళిక "

# జనసేన పార్టీ 7 సిద్ధాంతాలు

★★★

**సా**మాజిక రుగ్మతలతో పోరాడాలనుకునే ఒక ప్రణాళిక, ఆ ప్రణాళికను నెరవేర్చే తీరులో జరిగే అలసట, వాటి సమూల ప్రక్షాళనను చేపట్టడంలో ఉండే దీక్ష, ఒక రాజకీయ పార్టీకి అపాదించగలమా అనే భావన కలిగినప్పుడు మనసు ఎంత నిరుత్సాహ పడుతుందో అవగాహన ఉన్న ప్రతీ వ్యక్తికి తెలుస్తుంది. ఉద్దేశ్యం వెనుక గల సంకల్పం ఎంత బలమైనదై ఉండాలో కూడా లోతులలోకి వెళ్ళి ఒకసారి మనల్ని మనం విమర్శించుకుంటే తెలుస్తుంది. ఎన్నో రాజకీయ పార్టీల ఉనికి పోరులో సిద్ధాంతాలు ఆటకెక్కి పోతున్న ఈ రోజుల్లో సిద్ధాంతమే ముఖ్యం, గెలుపు సిద్ధాంతానికే గాని పార్టీకి కాదనే భావజాలం కలిగిన పార్టీ ఏదైనా ఉందా అంటే చెప్పగలరా ఎవరైనా.? మరొకరు చెప్పినా ఒప్పుకోగలరా..?? ఎందుకంటే పూర్తిగా రాజకీయ విధానాలను చూసిన పౌరుడు నమ్మడం మానేసి తనకి లబ్ధి చేకూరే విధంగా ఏ పార్టీ ఉంది అనే కోణంలో ఆలోచించి పూర్తిగా దేశ, రాష్ట్రాల క్షేమాన్ని తుంగలో తొక్కి భవిష్యత్తు తరాల వారి స్వాతంత్ర మూలాలను పణంగా పెట్టి ఒక నిర్లిప్త ధోరణిలో ఆశ వదులుకుని బ్రతుకుతున్నాడు. ఈ ప్రమాదకరమైన అంశం ఆలోచించే పౌరులు ఎంత మేరకు సమాజం కోసం ప్రతిఘటిస్తున్నారనేది ఆలోచించాల్సిన విషయం.

★★★★★

ఇంతటి ప్రమాదకరమైన స్థితిలోనికి నెట్టి వేయడానికి బలమైన కారణాలు : కులం, మతం, సాంప్రదాయాలు, భాష, సంస్కృతి పట్ల అవగాహనా లోపం, జాతీయత, ప్రాంతీయతల మధ్య జరిగే సంఘర్షణ, అవినీతి, పర్యావరణంపై చిన్న చూపు. ఈ ఏడు విషయాలు వ్యక్తిని గొప్ప వ్యవస్థలో మనగలిగే శక్తిగా తీర్చిదిద్దుతాయనే విషయం ప్రతీ ఒక్కరూ గుర్తించాలి. వీటిపై పాలకుల తీరే నేటి భవిత అని ప్రతీ పౌరుడూ గుర్తిస్తే సమాజం ఉన్నతమైన స్థానానికి వెళ్ళే దారి దొరుకుతుంది. పర్యావరణాన్ని పాడుచేసి, అవినీతితో దేశ సంపదను దోచేస్తూ, ప్రాంతీయతల మధ్య చిచ్చులో చలికాచుకుని జాతీయతను విస్మరించి భాష సంస్కృతి సాంప్రదాయాలను భేఖాతరు చేసి వాటి మూలాల్లో ఉండే క్రమశిక్షణను విడిచిపెట్టి మతం నీడలో కులం మత్తులో ఉండిపోతున్న పౌరుడు ఎప్పటికి కళ్ళు తెరుచుకొని ఈ జాతి కోల్పోయేదేమిటో ఎప్పుడు గ్రహిస్తాడు..?? వాటి ఉనికిని పరిచయం చేసే వాడికి ఎప్పుడు మద్దతు ప్రకటిస్తాడు..??

సాంప్రదాయ పునాదులే మన దేశాన్ని ప్రపంచ దేశాలలో విభిన్నంగా చూపిస్తూ గౌరవ మర్యాదలకు ఆలవాలమే దేశ విశిష్టతను చాటుతోంది. వాటిని విస్మరించి పాశ్చాత్య సంస్కృతి మోజులో శల్యపరీక్షను విడిచిపెట్టి ఇప్పుడు జరుగుతున్న నూతన పోకడలు మన పునాదులకే పరీక్ష పెడుతున్నాయి. సాంప్రదాయంలో ఇమిడి ఉన్న లోతైన ధర్మగుణం విధానాలు, స్వేచ్ఛా, సౌభ్రాతృత్వం కలగలిసిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని మనమే చేతులారా నాశనం చేసుకుంటూ, వ్యక్తి జీవనశైలి వ్యవస్థ జీవనశైలికి దర్పణం అని చెప్పే అర్ధవంతమైన విషయంగా సమాజానికి చూపలేకపోతున్నాం.

ఎదుటి వ్యక్తి ఆచారాన్ని అందులో నున్న నిగూఢాన్ని గ్రహించలేని స్థితిలో మన జాతి ఉందంటే ఏ సంస్కృతి మూలాలతో అలరారే ఖజానాను విస్మరించి చిందులు వేస్తుందో, అందులో దొరికే మానసిక వికాసమేమిటో ఇప్పటి తరం వారు ప్రశ్నించుకోవాలి. వ్యక్తి అంటే వ్యవస్థలో భాగమే, నీవు అలవరుచుకున్న విధానాలే నిన్ను ఉన్నత స్థితికి తీసుకువెళ్తాయి.. నీ వ్యక్తిగత విషయంగా పరిగణించే ఏ విషయమైనా సమాజంలో ఏ ఒక్కరికీ హాని తలపెట్టేది కానిదైతే చాలు.. దాని వలన భవిష్యత్తులో నువ్వు ఎదుర్కొనే సమస్యలకు నువ్వే జవాబు చెప్పుకోలేని పరిస్థితి రాకుండా ఉంటే చాలు.

★★★★★

### 1. కులాలను కలిపే ఆలోచనా విధానం..

ప్రకృతి శక్తులకు కులం లేదు కానీ వాటి మీద ఆధారపడి బ్రతికే మనిషి అశాశ్వతమైన తన ఉనికికి కులం ఆపాదించుకున్నది ఒకరిపై ఒకరు ఆధారపడి బ్రతకమని తప్ప ఒకరిపై మరొకరి పెత్తనం చెయ్యమని కాదు. ఇది అలా క్రమేపీ సామాజిక వ్యవస్థ నుండి మనిషి ఆర్ధికపరమైన విషయంగా ముడిపడి పోయేసరికి దీని ఉద్దేశ్యంలో వైరుధ్యము సంతరించుకుని ఆ కులం ముసుగులోనే సమాజాన్ని ఒక అస్తవ్యస్తమైన స్థితిలోకి నెట్టివేసింది. స్వాతంత్ర్యం రాక మునుపు వరకూ ఈ కుల వ్యవస్థలో ఎన్నో రకాలైన ఆర్ధిక, అసమానత అంశాలు చాలా వరకూ స్నేహాన్ని, సహృద్భావాన్ని కోల్పోయే పరిస్థితిని తీసుకువచ్చాయి. ఈ పరిస్థితులే నేటికి లేకపోయినా గతం మాత్రమే దృష్టిలో ఉంచుకుని ఎన్నో రకాలైన ప్రత్యేక చట్టాలు, అలా వెనకబడిన వారి సంక్షేమం కోసం ఎన్నో రకాలైన కుల కార్పొరేషనల్ల విధానాలు, రిజర్వేషన్ల కల్పన జరిగింది. కానీ దీని ఉనికి చావులేదు.. ఎందుకంటే ఈ అంశం వారి ఉన్నతి కన్నా వారి ఉనికే ప్రధానంగా మారడమే కారణం. నిజం నిష్టూరమైనా అది ఒప్పుకోక తప్పదు..!

కులం పేరు మీద అన్యాయమవుతున్న జాతి ఏదైనా ఉంటే అది భారతజాతి.., ఎన్నాళ్ళు ఇలా కులానికి ప్రోత్సాహకాలు యిస్తే జీవన విధానం మెరుగుపడుతుంది అనే కోణంలో ఏ ఒక్కరూ ఆలోచించకపోవడం. ఇదే పరిస్థితి రేపు మరొకరికి ఎదురైతే వారు కూడా మేము అణగారిన వారమే అని అంటే ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఏమీ సమధానం చెప్ప లేకపోవడం కూడా జరుగుతుంది. ఆ పరిస్థితిని ఈ రాజకీయ నాయకులు వారి స్వార్ధం కోసం పెంచి పోషిస్తున్నారు. కులం నీడలో ఎదగాలనే ఈ సామాజిక కోణంపై ఎంత త్వరగా ఈ చట్టసభలు ఉద్వాసన పలికే నిర్ణయం ప్రకటిస్తే దేశానికి అంత మంచిది. కనీసం ప్రాంతాల వారిగానైనా చేపట్టి దీనికి ముక్కుతాడు వెయ్యకపోతే ఎంతో మంది జ్ఞాన సంపద దేశానికి పనికి రాకుండా పోతుంది.

★★★★★

### 2.మతాల ప్రస్తావన లేని రాజకీయం..

దేశం మగ్గిపోతున్న అత్యంత హేయమైన చర్యలలో ఇది మరింత జుగుప్సాకరమైన కోణం. ధర్మాన్ని మించిన మతం ఉందా..?? మానవత్వాన్ని మించిన దైవం ఉందా..?? మతం అంటే మనిషిపై మనిషి చూపాల్సిన మానవత్వం. పరమత సహనమనే మాటను పూర్తిగా విస్మరించిన నేటి సమాజం మతం నీడలో ప్రత్యేకత సంతరించుకోవాలనే మూఢత్వంగా పరిణమించింది.. ఎన్నో శతాబ్ధాల చరిత్ర కలిగిన దేశ హైందవ సంస్కృతి పై కూడా ఈ మతపరమైన మూఢత్వం వీడలేదు.. ఒక మతంలోనే ఎన్నో వర్గాలతో ఎవరికి వారు అన్యాయం చేసుకుంటున్న ఈ ఛాందస విధానాలు, రాజకీయ పార్టీలకు కూడా ఆపాదించే పరిస్థితి వచ్చింది. ఒక పార్టీకి మతం రంగు పూసిన తరువాత మరొక పార్టీ మిగిలిన వారికి వత్తాసు పలికినట్టేనా అని భావించడానికి కూడా వీలులేని స్థితిలోనికి మనిషిని తోసేసింది.. ఇంతా చేర్చి అదే మతంలోని వారికి ఒకరికొకరు సాయపడుతున్నారా అంటే అదీలేదు..!! అక్కడ వ్యక్తి స్వార్ధం మరలా

తేటతెల్లమవుతుంది.. ఎన్నో దేశాలలో ఒకే మతంలోని వర్గాలకు సఖ్యత లేక నిరంతరం రక్తం పారుతూనే ఉంది. సాటి మనిషిపై మనిషి మానవత్వం ప్రదర్శిస్తే అదే దైవత్వం అని తెలియకుండా సామాజిక స్పృహ చంపేస్తున్నది ఎవరు..?? ఎవరు ఇదంతా చేస్తున్నారు.. తరాలు ధర్మం కోసం పోరాడుతూ అలసి పోతుంటే మతం మాత్రం దాని విశృంఖలత్వాన్ని చూపిస్తూ నిశ్చేష్టులని చేస్తుంది.

★★★★★

## 3. భాషలను గౌరవించే సాంప్రదాయం

ఇక్కడే దేశ సమగ్రతకు కావాల్సిన వెన్నదన్ను దొరుకుతుంది. బాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విడిపోయినా మనకి మాండలికాల ద్వారా స్వార్థాన్ని చూపే చాపల్యం వచ్చేసింది. ప్రతీ మాండలికం భాష ఔన్నత్యాన్ని చూపే సాధనమే. ఇక భాషకి భావమే మూలం.. నీవు పుట్టి పెరిగిన సమాజం నేర్పే నీ భాష, యాసలే నీవు అనుకుంటున్న భావాన్ని అందులో నుడిని గ్రహించగలవు. బలమైన ఆలోచనను చూపించగలవు. అరువు భాష బ్రతికేందుకు ఉపయోగపడుతుందేమో గానీ నీకు నువ్వుగా ఎదిగేందుకు నీ భాషే ఉపయోగపడుతుంది. భాషలపై గౌరవం ఉంటే నీ సాహిత్యం చెప్పే సూక్ష్మం, అది జగతికి నేర్పే ధర్మంపై అవగాహన వస్తుంది. ఏ భాషలోనైనా మనం పాండిత్యం సంపాదించాలన్నా నీ భాషపై నీకు పట్టు ఉండాలి. అదిలేనప్పుడు నీకు తెలిసిన భావన నిన్ను గొప్పగా చిత్రీకరించలేదు.. ఎన్నో రాష్ట్రాలలో భాషకు యిచ్చే ప్రాధాన్యత చూస్తే మన రాష్ట్రం దౌర్భాగ్య స్థితిలో ఉందని చెప్పొచ్చు. పాలకులే భాష యొక్క ప్రాధాన్యతను, దాని విశిష్టతను ప్రజలకు దూరం చేస్తామని పట్టుదలగా ఉంటే ఎవరికి మొర పెట్టుకుని దాని ఉనికికై పోరాడాలి..?? సాహిత్య సౌరభాలను వదిలేస్తున్న నేటితరానికి ఏమని హితభోద చెయాలి..?? వ్యక్తిత్వ వికాసాన్ని కాలరాసేసి గొప్పగా బ్రతుకుతున్నామనుకునే అల్పమైన స్థితిలోనికి నెట్టేస్తున్న ఈ పరిస్థితులను ఎలా ఎదిరించాలి..??

★★★★★

## 4. సంస్కృతులను కాపాడే సమాజం

ఆది నుండి మన సంస్కృతి నేర్పిన అంశం “ధర్మం”. ఈ సంస్కృతిని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుంది. పాశ్చాత్య పోకడలు వ్యవస్థను నిర్వీర్యం చేస్తాయి అనేకన్నా.. ఆ పోకడలలోని పరిధులు దాటే విశృంఖలత్వం గమనించలేని భారతాన్ని నిర్మించుకుంటే నీ ఉనికికి నువ్వే కొరివి పెడుతుంటే, ఆ అగ్నిలో కుటుంబ వ్యవస్థలు నాశనమవుతుంటే రేపు పురుడు పోసుకున్న వాడి వ్యక్తిత్వానికి ఎవరు ఆసరా అవుతారు.?? మనదేశ సంస్కృతిపై గౌరవమే మనదేశంపై మనం చూపించే నిజమైన గౌరవం. అదే గౌరవాన్ని నువ్వు పొందాలనుకున్నా ఆ సంస్కృతి, సాంప్రదాయాలను నువ్వు విడనాడకుండా రేపటి నీ తరానికి కూడా ఆ ఫలాలను అందించినప్పుడే నీ కీర్తి స్థిరత్వముగా ప్రకాశిస్తుంది. మనిషి జీవనవిధానం ఎలా నడిస్తే సుఖప్రదం అవుతుందో, ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ఏ రకమైన ప్రణాళికలు మన పూర్వీకులు రచించారో అవే మన సంస్కృతి సాంప్రదాయాలుగా కొనసాగింపబడాలి. అప్పుడే దేశంలో జరిగే ఎన్నో రకాల నేరాలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుంది.

★★★★★

## 5. ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం

ఈ వాదమే ప్రగతికి పునాది. ఈ వాదమే అఖండ భారతావని దేదీప్యమానంగా వెలిగే ఉగాది. ప్రాంతీయత అభివృద్ధి అనేది ఆ ప్రాంతం యొక్క భౌగోళికాంశాలు, సహజవనరుల లబ్ధిపైనే సహజంగా ఆధారపడి వుంటుంది. ఇచ్చి పుచ్చుకునే ఈ వ్యవహారమే జాతీయతావాదం. సవతి తల్లి ప్రేమలను ప్రదర్శించకుండా జాతీయవాదాన్ని బలంగా తీసుకువెళ్ళగల నాయకుల పని తీరుతోనే ఈ అంశం ముఖ్య భూమిక పోషిస్తుంది. తద్వారా దేశం సమైఖ్యంగా ఉంటుంది.

★★★★★

## 6. అవినీతిపై పోరాటం

ఏ దేశ ప్రగతైనా ఆ దేశ పాలకుల జవాబుదారీతనం పైనే ఆధారపడి వుంటుంది. అవినీతిపై కఠినమైన చర్యలు లేకుంటే మనిషి శ్రమను అప్పనంగా దోచేస్తారు. అవినీతి పెనుభూతమై చట్టం చేపట్టిన ఎన్నో కార్యక్రమాలకు అవరోధంగా మారి దేశసంపద కొంతమంది చేతుల్లోకి వెళ్ళిపోతుంటే, ఆ మొత్తాన్ని తిరిగి దేశ, రాష్ట్ర ఖజానాలకు మళ్ళించలేనప్పుడు ప్రతి పౌరుడూ కట్టే పన్నులు స్వార్ధపరుల దాహానికి ఆవిరైపోతుంటే తగు చర్యలు లేకుండా న్యాయం కోసం యేళ్ళతరబడి ఎదురుచూపులు చూస్తుంటే సామాన్యుడికి చట్టాలపై విశ్వాసం సన్నగిల్లిపోతుంటే, నిరాశ, నిస్పృహల మధ్య వారు కూడా ఈ అవినీతమయ విధానాలకు వత్తాసు పలుకుతుంటే జరిగే అనర్ధాలకు ఎవరు సమాధానమిస్తారు..??

★★★★★

## 7.పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి..

ఎంతో విశిష్టత కలిగిన పై పదంలో చాలామంది గ్రహించలేని విషయం దాగి ఉంది. ఎదుగుదల అంటే ఏమిటో అవగాహనలేని వారి చేతుల్లో ప్రకృతికి జరుగుతున్న అన్యాయమే మానవాళి తనకు తానుగా మోసం చేసుకుంటూ ప్రకృతి పగకు కారణమవుతున్న విధానం. దీనిని దూరదృష్టి ఉన్నవారు తప్ప సగటు మనిషి అర్ధం చేసుకోలేరు. పర్యావరణం దెబ్బతిన్నప్పుడు జరిగే అనూహ్యామైన మార్పులు మనిషి జీవన విధానంలోనూ, శారీరక, మానసిక అంశాలపై కూడా పెనుప్రభావం చూపుతుంది. ఇప్పటికే సగటు మనిషి ఆయుర్ధాయం 80 సం. నుండి 60 సం.. పడిపోయింది. అదీ కూడా 30..40 పదుల వయసులోనే మందులతో జీవనాన్ని సాగించవలసిన దుస్థితి వచ్చింది. వీటికి కారణం పర్యావరణంలోని అసమతుల్యతే కారణం. నదీ జలాలు దోసిలితో తీసుకుని తాగలేని స్థితికి వాటిని మనం నాశనం చేశామంటే మనకన్నా మూర్ఖుడు ఎవరుంటారు! ఏ ప్రాణీ పర్యావరణాన్ని పాడుచేసి తన ఉనికి నిలుపుకోవడం లేదు కదా..?? అభివృద్ధి అంటే కాంక్రీట్ అరణ్యాలు కాదు. అభివృద్ధి అంటే పీల్చే గాలిలో, త్రాగే నీటిలో, తినే ఆహారంలో జీవితానికి అందించే ప్రాణదాత. ఈ పరిస్థితిని గుర్తించి ఎప్పటికీ ఈ మొద్దునిద్రను వదులుతామో ఎవరికీ అర్ధం కాని స్థితి.!!

తన గొప్పకు సమస్త జీవకోటి ప్రాణాలను పణంగా పెడుతున్న మనిషి ఈ ప్రకృతిని ఆరాధించడం ఎప్పుడు మొదలుపెడతాడు.. ఇప్పటికే ప్రమాద ఘంటికలు మోగిస్తున్న ఈ పర్యావరణ అసమతుల్యత ఎన్నో రకాలైన అతివృష్టి, అనావృష్టి సంకేతాలను తెలియజేస్తూనే వుంది. వీటిని ఎదుర్కొనే ప్రణాళికలు పాలకులు చేపట్టకపోతే మనిషి తనకుతానే వారి పాలకుల మూలంగా కొరివి పెట్టుకున్నవాడవుతాడు. ఇక్కడ చెప్పిన 7 అంశాలు మనిషి బాగు కోసం, ఒక ప్రణాళికా బద్ధమైన జీవన విధానంతో నేటి ప్రగతికి దారులు వేసే మానవత్వ ఛాయలు, సంస్కృతి సాహిత్యాల మేళవింపుతో ఒనగూరే మనోవికాసం, ఆర్ధిక పరమైన అంశాలతో నలిగిపోయే మనిషికి ధర్మంగా అందించవలసిన రక్షణ.

★★★★★


వీటన్నిటిని ఒక సిద్ధాంతంగా ఎంచుకున్న జనసేనపార్టీ లోతును గ్రహించడంలో దేశ, రాష్ట్ర అవసరాలు మానవీయ కోణాలకు మద్దతు యిచ్చేందుకు మదనపడుతున్నారనే వేదన నాలోనే కాక చాలా మందికి బాధగానే ఉంది.! ఎందుకు మనం వ్యవస్థలో ఒక వ్యక్తినే అందలమెక్కించాలని చూస్తున్నాం మన ఆలోచనను ఎందుకు చంపేసుకుంటున్నాం..!! మనం కోరిన తీరుగా మార్పు కోసం ముందుకు వచ్చిన వాడి పనితీరు బాగుండకపోతే మరలా మనదగ్గరే ఉన్న అస్త్రంతో గుణపాఠం చెప్పొచ్చు కదా.!!?? కులం, మతం, ప్రాంతం అని అందరికీ అన్యాయం చేసుకునే ఈ నిర్లిప్తమైన ధోరణికి మీ ఆలోచనా శక్తి ఉపయోగపడకపోతే జరిగే అనర్థాలు కళ్ళముందు కనబడుతున్నా ఎందుకు మీకు మనసు అంగీకరించడంలేదు.

విజ్ఞులు ఆలోచించండి.. సిద్ధాంతాలే ప్రామాణికంగా సాగే ఒక సదావకాశానికి మీరు చేయందించండి. ఒక్క అవకాశం యిచ్చి మీలో ఉన్న సామాజిక న్యాయానికి వెతుకుతున్న ఆర్ధ్రతకు బాసట చేయండి, ఆదరించండి.

**“ నిన్ను నువ్వు తెలుసుకోవడంలో సగం విజయం నీ ఆచరణలో అప్రమత్తత మిగిలిన విజయం.”**

**= జైహింద్ =**

- భాను శ్రీ మేఘన
ట్విట్టర్ : @ravikranthi9273



# విశాఖ ఉక్కు ప్రగతికి దిక్కు

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం మొదలై నేటికి 55 ఏళ్ళు. విశాఖ ఉక్కు అంటే ఇప్పుడు కనిపిస్తున్నట్టుగా లక్షల టన్నుల ఇనుప రూపం ఒక్కటే కాదు. దాని వెనుక ఉన్న అచంచలమైన ఉక్కు సంకల్పం. పెద్ద పెద్ద భవనాలూ, ఆధునిక యంత్రాల సమ్మేళనం ఒక్కటే కాదు; వందలాది మంది రైతులు, ప్రజల త్యాగాల ఫలం. వారి ఆశల, ఆకాంక్షల ప్రతిబింబం. వేలాదిమంది ఉద్యోగులు, కార్మికుల, శ్రామిక నైపుణ్య సమూహం ఒక్కటే కాదు, రాష్ట్రం మొత్తం మీద లక్షలాది మంది విద్యార్థుల నినాదాల నిర్మాణ సౌధం. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది తెలుగువాడి ఆత్మగౌరవం. అటువంటి ఉక్కు పరిశ్రమను 39 మంది బలిదానాలను, తెలుగోళ్ళ ఆత్మగౌరవాన్ని దోపీడిదారులకు ధారాధత్తం చేస్తూ ఉంటే అధికార ప్రభుత్వం నామమాత్రపు హామీలు, కల్లబొల్లి ఉద్యమాలు, దొంగ పాదయాత్రలు చేస్తూ ఇటు ప్రజానీకాన్ని, అటు కార్మికులని మోసం చేస్తుంది. అసలు పోస్కో అన్న కంపెనీకీ కేంద్రానికీ మధ్యవర్తిత్వం చేసిందే ప్రస్తుత అధికార ప్రభుత్వం. వాళ్ళ రాజకీయ ప్రయోజనాలకి ప్రజా ఉద్యమాలను వాడుకోవడం ఒక దుశ్చర్య.

## ఉద్యమానికి జనసేన తోడుగా...

ప్రజా సమస్యలపై పోరాటమంటేనే అక్కడ జనసేన ఉంటుంది. ఏనాడైతే ఉక్కు కార్మికులు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమబాట చేపట్టారో వెనువెంటనే జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు విశాఖ ఉక్కు అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని బహిరంగ లేఖ వ్రాశారు. పాదయాత్రలు, ప్రకటనలకు ఉద్యమాలను పరిమితం చేయకూడదని సూచించారు. అధికార ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో విశాఖ ఉక్కుపై సభను నిర్వహించి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించి దీనికి వ్యతిరేఖంగా తీర్మానం చేయాలని డిమాండు చేసారు. విశాఖ ఉక్కు సమస్య ఢిల్లిలోనే పరిష్కారం అవుతుంది అని, దీనిని అక్కడే పరిష్కరించాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం తనకున్న 25 ఎంపీలతో ముందుకు సాగితే మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం అని కూడా చెప్పారు. బిజెపితో మిత్ర సంబంధాలున్నా విశాఖ ఉక్కు విషయంలో ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు మొట్ట మొదటగా గళం వినిపించింది జనసేనపార్టీ మాత్రమే. విశాఖ ఉక్కు కార్మికులు మరియు నిర్వాసితులు కూర్మన్నపాలెంలో నిర్వహించిన సభల్లో, ర్యాలీల్లో, పాదయాత్రల్లో జనసేన సింహభాగ పాత్ర వహించింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఢిల్లీ వెళ్ళి కేంద్ర హోమంత్రి అమిత్ షా గారిని కలిసి కేవలం ఉక్కుకర్మాగారంలా కాకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజల తాలూకా మనోభావాలు, ఆత్మ గౌరవానికి ప్రతీకగా చూడాలని కోరారు. అలాగే వివిధ కేంద్ర మంత్రులకు విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలని వినతి పత్రాన్ని అందించారు.

## పరిశ్రమను అమ్మాల్సిన అవసరమేంటి???

2007 వరకూ పూర్తిగా లాభాల బాటలో పయనించిన విశాఖ ఉక్కు 3.6 మెట్రిక్ టన్నుల సామర్థ్యం నుండి 6.3 మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి విస్తరించేందుకు గాను దాదాపు 20 వేల కోట్ల అంచనా వ్యయంతో 5 ఏళ్ళ కాలవ్యవధిలో పూర్తిచేద్దామనుకున్నారు. కానీ, నిర్ణీత సమయంలో పనులు పుర్తికాకపోవడం, అంచనా వ్యయం పెరగటం, సొంత గనులు లేకపోవడంతో ముడిసరుకు (ఇనుప ఖనిజం) ఖర్చు అదనపు భారం కావడం వంటి అంశాలు పరిశ్రమను నష్టాల్లోకి నెట్టాయి. కానీ శరవేగంగా పుంజుకొని 2017 నుంచి లాభాల బాట పట్టించారు. తాజాగా 2021 జూలై నెలలో 540.8 వేల టన్నులు ఇనుమును విక్రయించి గతంలో ఎన్నడులేని విధంగా రికార్డు స్థాయి (121% వృద్ధి) లాభాలను తెచ్చిపెట్టింది. సొంత గనులు కేటాయిస్తే ఇంకెంత వృద్ధిని సాధిస్తుందో కేంద్ర ప్రభుత్వ పెద్దల ఊహలకే వదిలేయాలి మరి. అంతేకాకుండా విశాఖ ఉక్కు ఆధ్వర్యంలో నెలకొల్పిన రాయ్‌బరేలీలో మొదలుపెట్టిన స్టీల్ ప్లాంట్ కూడా లాభాల బాటలోనే పయనిస్తుంది. కోవిడ్ విపత్కర సమయంలో దేశవ్యాప్తంగా ప్రాణవాయువుని అందించిన ఘనత విశాఖ ఉక్కుది. దేశంలోనే అత్యధిక ఆక్సిజన్ సిలిండర్లను దేశానికి అందించి ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టింది. దేశానికే గర్వకారణంగా నిలిచింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రయివేటీకరణకు పూనుకోవడంలో అంతర్యం ఏమిటి ? జాతి సంపదను కార్పోరేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పడమా?? ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని అమ్మకానికి పెట్టడమా?


## నిర్వాసితులకు దారేది....

50 సంవత్సరాల క్రితం విశాఖ ఉక్కు నిర్మాణం కొరకు భూమి, ఇళ్లు కోల్పోయి 64 గ్రామాలకు 7 మేజర్ పంచాయతీల భూములు తీసుకొని 15851 మందికి ఆర్ కార్డులు ఇచ్చారు. అందులో భాగంగా ఇప్పటి వరకూ 8000 మందికి శాశ్వత ఉపాధి కల్పించారు. మిగిలిన 8851 మందికి ఉద్యోగాలు కల్పించలేదు. ఇదే విషయంపై పోరాటయాత్రలో భాగంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారితో నిర్వాసితులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జనసేన మీకు అండగా నిలుస్తుందని మాటిచ్చారు. నిర్వాసితులకి ఇళ్ళ స్థలాలు కూడా ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రాలో మినీ ఇండియాగా పిలుచుకునే గాజువాక నియోజకవర్గం నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు శాసనసభ ఎన్నికల్లో పోటిచేసారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతం. కార్మికులు, శ్రామికులు, ఉత్తరాంధ్ర అన్ని ప్రాంతాలనుంచి ప్రజలు స్థిరపడే ప్రాంతమిది. ఇలాంటి నియోజకవర్గానికి ఒక రాష్ట్ర స్థాయి నాయకుని గొంతుక అవసరం ఉంది. అందుకే ఇక్కడి నుంచే పోటీ చేసి ఓడిపోయారు. నిజంగా ఆయనే గెలిచుంటే ఈరోజు ఉక్కు ఉద్యమం అనేది జాతీయ స్థాయిలో నిలిచి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సానుకూల పరిస్థితులు ఉండేవి. ఈ ప్రాంతంలో ఉక్కు పరిశ్రమ ఆధారిత చిన్న తరహా పరిశ్రమలపై, చిరు వ్యాపారాలపై ఆధారపడి లక్షల మంది ఉన్నారు. ఉక్కు పరిశ్రమ మూతపడితే వీటికి ఉన్న డిమాండు తగ్గిపోయి సంక్షోభం ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. అందుకే విశాఖ ఉక్కు ప్రగతికి దిక్సుచిలా ఉంది. ఇలా జరగకుండా ఉండాలంటే ఉక్కు ప్రయివేటీకరణ ఆగాలి. విశాఖ ఉక్కులో ఇప్పటికే అన్ని పార్టీల కార్మిక సంఘాలున్న జనసేన కార్మిక యునియన్ ఎంతయినా అవసరం ఉందనేది ఉక్కు ఉద్యోగులందరికీ అవగతమే. కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు పరిశ్రమ పురోభివృద్ధికి అది తోడ్పడుతుంది. త్వరలోనే అది సాకారమవుతుందని ఆశిద్దాం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదిద్దాం. అలుపెరుగక ఉద్యమిద్దాం, విశాఖ ఉక్కును సాధిద్దాం.

**- నరేష్ మేడశెట్టి**

ట్విట్టర్ : @telugabbaini



# రైతులకు అండగా సౌభాగ్య దీక్ష

## నివార్ బాధితుల కోసం పోరాటం

అందరికీ అన్నం పెట్టే రైతన్న కంట కన్నీరు పెట్టిస్తోంది వైసీపీ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తొలి రోజు నుంచీ రైతులకు ఏనాడూ సకాలంలో ధాన్యం కొనుగోలు సొమ్ములు చెల్లించలేదు. ధాన్యం రైతుల నుంచి తీసుకొని డబ్బులు చెల్లించకుండా ముంచేస్తోంది ఈ ప్రభుత్వం. 2019 సంవత్సరంలో రబీ ధాన్యానికి సంబంధించి రైతులకు రూ.4 వేల కోట్లు మేర ప్రభుత్వం బకాయిపడి ఉంది. ఆ సమయంలో రైతులు చాలా క్షోభ అనుభవించారు.

ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా రైతుల నుంచి 45 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం- అప్పటి వరకూ 2.48 లక్షల మంది రైతుల నుంచి కొన్నది 28 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. వాటికి కూడా సకాలంలో డబ్బులు ఇవ్వకుండా నిండా ముంచేసింది. తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సొమ్ములను అడిగితే ప్రజా ప్రతినిధులు ముఖం చాటేసిన సందర్భాలున్నాయి. బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదు అని వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రులను అడిగితే కేంద్రం నుంచి రూ.3వేల కోట్లు రావాలి అని దాటవేత ధోరణిలో మాట్లాడారు. కేంద్రం నుంచి ఆ నిధులు విడుదల కాకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక లేకుండా వ్యవహరించడమే కారణం. ముందుగానే ఆ నిధులను పొంది ఇతర కార్యక్రమాలకు మళ్లించారు. అడ్వాన్స్ రూపంలో తీసుకున్న ఆ నిధులను ఇతర పథకాలకు మళ్లించారు. వైసీపీ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన తొలి యేడాది రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందిపెడితే జనసేనపార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తూర్పుగోదావరి జిల్లా మండపేట ప్రాంతంలో పర్యటించి రైతుల వేదన విని చలించిపోయారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు కాకినాడలో 12 డిసెంబర్ 2019 న రైతు సౌభాగ్య దీక్ష చేశాకనే ప్రభుత్వం బకాయిలు చెల్లించింది. ఎన్నికల ముందు రైతులకు విపరీతమైన హామీలు ఇచ్చారు జగన్ గారు. తీరా అధికారంలోకి వచ్చాక వారికి కనీస మద్దతు కూడా కల్పించక రైతుల కోసం పోరాటాలు చేసే నాయకులని జైల్లో పెట్టడం హేయమైన చర్య.

### రైతుల ఆవేదన :

రైతుల కోసం ఏర్పాటు చేసిన “ రైతు సౌభాగ్య దీక్షలో రైతు నాయకుడు మాట్లాడుతూ నేను పంట వేస్తే నాకు ఎకరాకి 15-20 బస్తాలు మాత్రమే పంట వచ్చింది. ఇలా ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు పంటలను పాడు చేసినప్పుడు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా ఇవ్వాలి. బస్తాకు రూ. 100 బోనస్ ఇవ్వాల్సి ఉంటే అదీ లేదు. లాభసాటి ధర మాట పక్కనపెడితే కనీసం మద్దతు ధర ఇచ్చేది అంతంత మాత్రమే. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న పరిస్థితుల్లో మొదటి పంటలో రైతుకు చేరేది శూన్యం. కేంద్ర ప్రభుత్వం ఫసల్ భీమా అనేది తీసుకువచ్చింది. రూపాయి కడితే చాలు అంటున్నారు. కట్టేది తక్కువే కదా అన్న మాట పక్కనపెడితే వరదలు, వైపరీత్యాలు వచ్చినా భీమా మాత్రం రాదు అన్నది నిజం. భీమా అమలులో ఇప్పటికీ బ్రిటీష్ కాలం నాటి పద్దతులే అమలు చేస్తున్నారు. ఏడు సంవత్సరాల యావరేజ్ చూస్తున్నారు. పంటకు నష్టం వాటిల్లినప్పుడు గత ఏడాది పండింది కాబట్టి ఈ ఏడాది ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు. పంట పోయిన మేరకు భీమా వస్తే ధీమా ఉంటుంది. దిగుబడిలో ఎంత మేర నష్టం వచ్చిందో అది ఇప్పించే అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాలి. ఓసీలకు రైతుభరోసా లేదనడం దుర్మార్గమైన చర్య ” అన్నారు.

రాజేష్ అనే యువ రైతు మాట్లాడుతూ తినే గింజలకు కులం ఉండదుగానీ ప్రభుత్వ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్తున్నప్పుడు ఏ కులం అని అడుగుతున్నారని వాపోయారు. అన్నం తినేటప్పుడు మా కడుపు కోత వైసీపీ నాయకులకు గుర్తు వస్తుందో లేదోననీ, నారు మడిలో పని చేసే సమయంలో నీటిలో ఉండే జలగలు పట్టి మా రక్తం పీల్చిన చందంగా ఈ ప్రభుత్వం మా రక్తాన్ని తాగుతోందన్నారు. ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలిగానీ ఇబ్బందిపెడితే ఎక్కువ రోజులు నిలబడదన్నారు.

రైతులకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, శ్రీ పవన్ కళ్యాణ్ గారు అండగా ఉంటారని కాకినాడలో జరిగిన “ రైతు సౌభాగ్య దీక్ష ” ద్వారా రైతులకు, రాష్ట్ర ప్రజలకు నమ్మకం వచ్చింది.

### నివార్ తుఫాను రైతు బాధితులకు అండగా :

నివార్ తుఫానుతో లక్షలాది మంది రైతులు ఆర్థికంగా నష్టపోయారు. చేతికొచ్చే పంట నాశనం అయిపోవడంతో రైతుల కన్నీరుకు అడ్డుకట్ట లేకుండా పోయింది. ప్రభుత్వం నుండి సహాయం అందక, అప్పు ఇచ్చిన వారి వేధింపులు పడలేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వాన్ని మేల్కొల్పేందుకు, రైతులకు అండగా నిలబడేందుకు జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తుఫాను బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కృష్ణ, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో పవన్ కళ్యాణ్ గారు పర్యటించారు.

నివార్ తుఫాను కారణంగా 5 జిల్లాల పరిధిలో 17 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఎక్కువగా వరి పంట దెబ్బతింది. మరికొద్ది రోజుల్లో చేతికి వస్తుందన్న సమయంలో చేజారిపోయింది. ఎకరాకి రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు రైతులు నష్టపోయారు. ఈ సీజన్ లో మూడుసార్లు అన్నదాతలు పంటను కోల్పోయారు. రైతుల బాధల గురించి మాట్లాడే నాయకులే కరువయ్యారు. చల్లపల్లి మండలం పాగోలు రోడ్డు వద్ద ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు శ్రీ గద్దాల కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి, వారికి జనసేన పార్టీ తరపున రూ. లక్ష ఆర్థిక సాయం అందచేశారు.

వైసీపీ పాలనలో రైతులకు కనీస న్యాయం జరగడం లేదు. 151 సీట్లు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపిస్తే రైతులను పరామర్శించడానికి మంత్రులకు సమయం లేకుండా పోయింది. హైదరాబాద్ లో వరదలు వచ్చి ఇళ్లు మునిగితే బాధితులకు అక్కడి ప్రభుత్వం రూ. 10 వేలు చొప్పున నష్టపరిహారం అందించింది. ఇక్కడ ఎకరం పొలం మునిగితే ప్రభుత్వం అంతే ఇవ్వడం సరికాదు. నీట మునిగిన ఎకరా పంటకు రూ. 35 వేలు పరిహారం అందించాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కాదు లాభసాటి ధర రావాలన్నదే జనసేన పార్టీ లక్ష్యమని అందుకు పార్టీ తరపున “జై కిసాన్” అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రైతుల కోసం భవిష్యత్తులో రూపొందిస్తున్నామని చెప్పారు. ★



# 800+

# ఆక్సిజన్ సిలిండర్లు పంపిణీ



అనంతపురం



చిత్తూరు



కడప




కర్నూలు



ప్రకాశం



నెల్లూరు



గుంటూరు



కృష్ణా



పశ్చిమ గోదావరి



తూర్పు గోదావరి



విజయనగరం



విశాఖపట్నం



శ్రీకాకుళం



తెలంగాణ




# 3 రాజధానుల కథేంటి ?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014 ప్రకారం హైదరాబాద్ మహానగరం ఆంధ్రా, తెలంగాణలకి పదేళ్ల వరకూ ఉమ్మడి రాజధానిగా ఖరారు చేశారు. ఆ సమయంలోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిని నిర్మించుకొని అక్కడికి తరలి వెళ్ళేవిధంగా ప్రణాళికలు వేశారు. 28 మార్చ్ 2014 న, రాజధానికి అనువైన ప్రాంతం కోసం శివరామకృష్ణ కమిటీని నియమించారు. ఆ కమిటీ వారు అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని, 27 ఆగష్టు 2014న ఒక సమగ్ర రిపోర్ట్ తయారుచేసి అప్పటి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం ప్రభుత్వానికి నివేదించారు. కానీ అది నామమాత్రంగానే పరిగణనలోకి తీసుకొని, వారి ప్రభుత్వంలోని మంత్రి నారాయణ అధ్యక్షతన 9 మందితో ఒక కమిటీ వేశారు. అందులో గల్లా జయదేవ, y s చౌదరి లాంటి పలువురిని మెంబర్స్ గా చేర్చారు.

సెప్టెంబర్ 2014లో, శివరామకృష్ణ కమీటీ ఇచ్చిన నివేదికను తిరస్కరించి, వాళ్ళకు అనుగుణంగా చంద్రబాబు నాయుడు, నారాయణ అధ్యక్షతన వేసిన కమిటీని పరిగణలోకి తీసుకున్నారు. ఆ విధంగా వేల ఎకరాల కృష్ణానది తీరాన గల వ్యవసాయ భూమిని సేకరించాలని తీర్మానించుకున్నారు. శివరామకృష్ణ కమిటీ ప్రకారం, రాజధాని ప్రాంతం అనేది వ్యవసాయ భూమి అయ్యి ఉండకూడదు అని ప్రతిపాదించినా అది ఖాతరు చేయకుండా 30 వేల ఎకరాల వ్యవసాయ భూమిని, అమరావతి నందు సేకరణకు నిర్ణయించుకున్నారు. దీనికి అప్పటి ప్రతిపక్షం అయిన వైసీపీ పార్టీ కూడా సమ్మతం తెలిపింది. కేవలం జనసేనపార్టీ శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాత్రమే దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. కానీ రాష్ట్ర విభజన సమయంలో, ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను పదేళ్ళ పాటు నిర్ణయించినా అది జరగలేదు. దానికి కారణం చంద్రబాబు గారని రాజకీయ మేధావులు ఆరోపిస్తున్నారు. 2015 జూన్ నెలలో జరిగిన తెలంగాణ శాసన మండలి ఎన్నికల్లో ఓటు కోసం కోట్లు వెదజల్లే ప్రయత్నంలో చంద్రబాబు గారు అడ్డంగా దొరికిపోయి "ఓటుకు నోటు" కేసులో ఇరుక్కున్నారని అందుకే వ్యక్తిగత లబ్ధి కోసం, తమ స్వార్ధ పూరిత రాజకీయ ప్రయోజనాల కోసం పదేళ్ల ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ పై ఉన్న సర్వహక్కుల్ని కోట్ల మంది ఆంధ్రులు కోల్పోవడానికి కారణం చంద్రబాబు అని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు.

ఒకరు అమరావతిని భ్రమరావతి చేస్తే, ఇంకొకరు పదవి చేపట్టగానే 3 రాజధానులు అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. ఈ రెండు ప్రభుత్వాలను ధీటుగా ఎదుర్కొని నిలదీసింది ఒక్క పవన్ కళ్యాణ్ మాత్రమే. అమరావతిలో రైతులు దీక్షలు మొదలు పెట్టినప్పుడు వారి సంఘీభావం తెలిపింది ఈయనే. జగన్ ప్రభుత్వం 3 రాజధానులు అని కొత్త ప్రకటన చేయగానే, దానిని తీవ్రంగా ఖండించింది మరియు ప్రజల్లో చైతన్యం వచ్చేలా పోరాటం చేసింది పవన్ కళ్యాణ్ మరియు జనసేన శ్రేణులు మాత్రమే. ఒకరేమో నమ్మించి 30 వేల ఎకరాల సాగు భూమిని సేకరించి, అందరి రైతుల నోళ్లల్లో మట్టి కొడితే మరొకరు నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తలూపి ఇప్పుడు అధికరంలోకి రాగానే 3 రాజధానులు అని కొత్త రాగం అందుకున్నారు. కానీ అన్ని సందర్భాలలోను మోసపోయింది భూమిలిచ్చిన రైతులు.

అమరావతి రాజధాని అనేది నాలుగు గోడల మధ్య తీసుకున్న నిర్ణయం కాదు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి పాలక ప్రభుత్వం మరియు ప్రతిపక్షం ముక్తకంఠంతో అంగీకారం తెలిపి, 33 వేల ఎకరాలు సాగు భూములు సేకరించిన పిదప, ఒకరేమో పదవి కోల్పోయే సమయానికి ఎటువంటి నిర్మాణ కార్యక్రమాలు చేపట్టకుండా, వారి అనుకూల పేపర్ మీడియాల్లో సింగపూర్, అమెరికా లాంటి రాజధానులు అని ఉదరగొట్టే ప్రయత్నం చేసి 5 సంవత్సరాల కాలం వెళ్ళబుచ్చారు. మరొకరు 2019 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన వెంటనే, అమరావతి రాజధాని ప్రాంతంలో భూములు అవకతవకలు ఉన్నాయని ఎటువంటి విచారణ జరిపించకుండా మూడు రాజధానుల పల్లవి ఎత్తుకున్నారు. ఆనాడు పవన్ కళ్యాణ్ అమరావతి రైతులను ఉద్దేశించి " భూములు ఇచ్చే ముందు ఆలోచించండి, ప్రభుత్వం మారితే మీకు ఇబ్బందులే అని హెచ్చరించాడు". నేడు ఆయన చెప్పిన మాటే నిజమైంది.

టిడిపి మరియు వైసీపీ పార్టీ వారు ఎవరు అధికారంలో ఉన్న ఒకరికొకరు సహకరించుకుంటూ, ప్రజలను కల్లబొల్లి మాటలతో బుట్టలో వేసుకునే ప్రయత్నం తప్ప అభివృద్ధి శూన్యం. పవన్ కళ్యాణ్ ఒక్కరే మొదటి నుండి టిడిపి మరియు వైసీపీ పార్టీ వైఖర్లను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలబడుతున్నారు. ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు.

జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మరియు జనసేన పిఏసి ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ లాంటి వారు అనేకసార్లు నేరుగా రాజధాని కోసం భూములిచ్చిన రైతులతో మాట్లాడి, అనేక ప్రాంతాలను సందర్శించి, వారి సమస్యలను సావధానంగా విని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి చలనం లేకుండా వ్యవహరించాయి ఈ పాలక ప్రతిపక్షాలు. ఒకానొక సమయంలో కంచెలు సైతం వేసి జనసేనను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎవరెన్ని ఇబ్బందులు సృష్టించిన రాజధాని రైతులకు అండగా ఉండటంతో పాటు రాజధాని తరలింపుకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

రాజధాని అంశంపై జనసేన పార్టీకి ముందునుంచి కూడా స్పష్టమైన అవగాహనతో ఉంది. రాజధాని ఒకే చోట ఉండాలని ప్రజా నాయకులు, నిపుణులు, మూడు ప్రాంతాల ప్రజలతో మాట్లాడి అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ పరంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అందరినీ సంప్రదించి తీసుకున్న నిర్ణయం ఇది. ఈ నిర్ణయం వల్ల ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. మనం మాట్లాడే మాటలు ప్రజల్లో ధైర్యం నింపాలి కానీ, అభద్రతా భావం నింపకూడదని చర్చించి తీసుకున్న నిర్ణయం. మన రాజధాని అనే భావనతోనే రైతులు తమ భూములను త్యాగం చేశారు. వారి ఆందోళనలకు జనసేన పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని అనేక పర్యాయాలు, అనేక సభల్లో ఉద్ఘాటించారు. రాజధాని రైతులకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

**- కొన్నిపాటి రవి**
ట్విట్టర్ : @KPR_India

# జనసేన మేనిఫెస్టో - కేంద్ర పరిగణన



## రైతు రక్షక భరోసా

60 ఏళ్ళు పైబడిన సన్న, చిన్నకారు రైతులు, కౌలుదారులకు, 50 ఏళ్ళు పైబడిన చేతి వృత్తులవారికి, మత్స్యకారులకు సంవృద్ధికర జీవితాన్ని గడపడానికి నెలకు రూ. 5000 పెన్షన్ రూపంలో అందజేయడం.

**కేంద్ర పథకం : పిఎం కిసాన్ పెన్షన్ యోజన**




## వ్యవసాయ మౌలిక వసతుల కల్పన

పంటల వారీగా నిల్వ చేయడానికి గిడ్డంగులు, శీతలీకరణ గిడ్డంగులు ఏర్పాటు, వ్యవసాయ అనుబంధ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు మరియు వాటి రవాణా ఎగుమతులకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు.

**కేంద్ర పథకం : లక్ష కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన నిధి ఏర్పాటు**



## చిన్న వ్యాపారస్తులకు పూచీకత్తు లేని రుణం

సగటు జీవి కష్టాన్ని, సామాన్యుడి బాధను గుర్తించి వారి సమస్యకు పరిష్కారం చూపే మార్గం. వీధి వ్యాపారస్తులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా ఋణ సదుపాయం అందించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

**కేంద్ర పథకం : ఆత్మ నిర్భర భారత్**



## ప్లే స్కూల్ గా అంగన్వాడీ కేంద్రాలు

అంగన్వాడీ పాఠశాలల్ని నర్సరీ స్కూల్ గా మార్చి ప్లే స్కూల్ వాతావరణాన్ని కల్పించాలని ఉద్దేశ్యం. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని, నాణ్యమైన విద్యాబోధనలను అందించేందుకు ఈ పథకం.

**కేంద్ర పథకం : నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020**



## అన్ని పోటీపరీక్షలకు ఒకే ఫీజు

నిరుద్యోగుల వెతలు అర్థం చేసుకొని వారి ఇబ్బందులను దూరం చేసేందుకు సంవత్సరంలో జరిగే అన్నీ పోటీ పరీక్షలకి ఒకేసారి ఫీజు చెల్లించేలా ఏర్పాటు చేయడానికి మేనిఫెస్టోలో పెట్టిన అంశం.

**కేంద్ర పథకం : నేషనల్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ 2020**



## వృత్తి నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట

కళాశాల దశ నుండే వృత్తి నైపుణ్యాభివృద్ధి కొరకు ఎలాంటి విద్య అందించాలి. ఉన్నత ఉపాధి అవకాశాలు పొందడం కోసం ప్రతి విద్యార్థికి కళాశాల స్థాయిలో తప్పనిసరిగా నైపుణ్య అభివృద్ధి మరియు వృత్తి సంబంధమైన శిక్షణ అందించడం.

**కేంద్ర పథకం : నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020**



## మత్స్యకారులకి చేయూత

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి, మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. మత్స్యకారులకు ఉపాధి కల్పన, ఉచిత ఆరోగ్య మరియు జీవిత భీమా ఏర్పాటు చేయడం.

**కేంద్ర పథకం : మత్స్య సంపద యోజన**




## పశు సంరక్షణ వెంచర్ కాపిటల్

పశు సంరక్షణకై వెంచర్ కాపిటల్ నిధి ఏర్పాటు చేసే ఆక్వా పరిశ్రమ, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ. ఉత్పత్తి పెంపుదల కోసం పుంగనూర్ మరియు ఒంగోలు వంటి అన్నీ స్థానిక జాతుల పశువుల రక్షణ చేపట్టడం.

**కేంద్ర పథకం : ఆత్మ నిర్భర భారత్**

source || Twitter : @BongChh



# ఓ ఓటరన్నా మేలుకో...

“ వేలు చివరన అంటిన నల్ల రంగు మార్చగలదు నీ బతుకు రంగు...”

ప్రజాస్వామ్యం అంటేనే ప్రజల కొరకు, ప్రజల చేత ప్రజలే పాలకులను ఎన్నుకునే బలమైన వ్యవస్థ. ప్రజలు ఓటర్లుగా మారి ప్రత్యక్షంగా ప్రజాప్రతినిధులను ఎన్నుకొనే ఎన్నికల ప్రక్రియను నిర్వహించే బాధ్యత ఎన్నికల కమిషన్ ది. భారత రాజ్యాంగ బద్ధంగా ఏర్పాటైన స్వతంత్ర ప్రతిపత్తి కల ఎన్నికల కమీషను న్యాయస్థానాలకు అతీతంగా పనిచేస్తుంది.

భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన బాధ్యతా యుతమైన ప్రాథమిక హక్కు “ ఓటు హక్కు ” ఓటర్ల జాబితాలో తమ పేర్లను కలిగి ఉండటం ఓటు హక్కు పొందుట ప్రతి భారత పౌరుని హక్కు ప్రాథమిక విధి. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాషా భేదం లేకుండా దేశంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారత పౌరులందరికి రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పించింది. ప్రజాస్వామ్యంలో ప్రత్యక్ష రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా ఓటర్లు తమ పాలకులను ఎన్నుకునేందుకు అవకాశం ఓటు అనే శక్తివంతమైన ఆయుధం ద్వారా మన అభివృద్ధికి, ప్రగతికి, మన సంక్షేమం కాంక్షించే రాజకీయ పార్టీలకు పట్టం కట్టొచ్చు. సాంఘిక, ఆర్థిక అసమానతలు తొలిగించ గలిగే వ్యవస్థలో మార్పుకు నాంది పలికే వజ్రాయుధం ఓటు. అతి పెద్ద ప్రజాస్వామ్యానికి తలమానికం పాలనాధికారానికి ప్రామాణికమైన ఓటు హక్కు వినియోగించుకోవటం మన ప్రధాన కర్తవ్యం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల అభీష్టమే ముఖ్య భూమిక పోషిస్తుంది అనటానికి పెద్ద ఉదాహరణ మన ఎన్నికల ప్రక్రియలో ఓటు పాత్ర. ప్రజలు తమ ఆకాంక్షలు, అభివృద్ధి కొరకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకున్న ప్రతినిధులు తమ వాణిని వినిపించాలని, ప్రజా సమస్యలపై చర్చించాలని, పరిష్కార మార్గాలు అన్వేషించాలని మన భావాన్ని తమ భాషగా, మన మాటను పాలనగా సామాన్యుని గొంతు ఓటు రూపంలో చూపే అద్భుతమైన సామాన్యుని ఆయుధం.

ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వెల్లడించేలా తమకు అభ్యర్థులు నచ్చని పక్షంలో None Of The Above (NOTA) గా కూడా తమ ఓటు హక్కును ఉపయోగించుకొనే విధానం కూడా ఉంది. ఈవీఎం మెషిన్లలో అభ్యర్థుల పేర్లు, గుర్తులతో పాటు నోటాను ఎన్నికల కమిషన్ చేర్చారు. రాజ్యాంగం ఇచ్చిన మహత్తరమైన ఆయుధం ఓటు విలువ తెలుసుకోలేక ఉపయోగించుకోని జాబితాలో విద్యావంతులు ఉండటం శోచనీయం. గ్రామీణ ప్రాంతాల్లో సైతం సామాన్యులు ఓటు వేయటానికి ఉత్సాహంగా ముందుకు వస్తుంటే విద్యాధికులు ఎన్నికల ప్రక్రియ పట్ల, ఓటు హక్కుపట్ల ఉత్సాహం కనపరచని పరిస్థితులు గత ఎన్నికల్లో నమోదు అయిన ఓటింగ్ శాతాన్ని బట్టి అర్థమవుతుంది. నేను వేయకపోతే ఏమవుతుంది అనే ఆలోచన మారాలి. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతాయుతమైన హక్కును ఉపయోగించుకున్న నాడే ఓటు విలువ పెరుగుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల వాణిని వినిపించగలుగుతాము.

ఒక్క రోజు ప్రహసనం అనుకొని ఆగిపోతే 5 ఏళ్ల పాటు మన భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది. సమర్థులను ఎన్నుకోక పోతే సమస్యల పరిష్కారం జరగదు.

దేశం కానీ, రాష్ట్రం కానీ అభివృద్ధి పథంలో పయనించాలి. మన జీవన విధానం మారాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటు హక్కును ఉపయోగించుకోవటం ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ గురుతర కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు తప్పనిసరిగా వేయాలి.

> “ నా జాతి ప్రజలకు కత్తి చేతికివ్వలేదు. ఓటు హక్కును ఆయుధంగా ఇచ్చాను... పోరాడి రాజులవుతారో – అమ్ముకొని, ఓడిపోయి బానిసలవుతారో నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది.”
>
> – డా.బి.ఆర్. అంబేద్కర్

రాజకీయ నాయకుల తల రాతల్ని, మన జీవన గతులను కూడా మార్చే ఆయుధం ఓటు. అందరూ ఓటు హక్కును ఉపయోగించుకున్న రోజున రాజ్యాంగం కల్పించిన హక్కుకు సార్థకత లభిస్తుంది. ఓటు దేశ దిశ, దశను మారుస్తుంది. మనం వేసే ఓటు మన భవిష్యత్తుని నిర్ణయిస్తుంది. ప్రలోభాలకు గురై పవిత్రమైన బాధ్యతను విస్మరిస్తే అధోగతి పాలు అవటం ఖాయం. ఆచి తూచి అడుగులు వేసి సమర్థవంతులకు అధికారం అందించే దిశగా మన ఓటు ప్రస్థానం ఉండాలి.

- కృప

ట్విట్టర్ : @MMR_JSP



# దేవాలయాలపై దాడులు, అంతర్వేది ఘటన

దేవాలయాలు, మత విశ్వాసాలకు సంబంధించిన ఘటనలు ఏవైనా చాలా సున్నితమైన అంశాలు. వరుస క్రమంలో జరిగిన అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన పిఠాపురంలో దుర్గాదేవి, వినాయకుడు, సాయిబాబా విగ్రహాలను ధ్వంసం చేసిన విధానం, విజయవాడలోని శ్రీ కాశీవిశ్వేశ్వరాలయం భూములకు సంబంధించి, సింహాచలం మాన్సాస్ ట్రస్ట్ కి సంబంధించిన వివాదంగానీ, నెల్లూరు జిల్లా కొండబిట్రగుంటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని తీసుకువెళ్లే రథాన్ని తగులబెట్టేయడం చూస్తే ఆలయాలను, ధార్మిక కేంద్రాలను అపవిత్రం చేసే విధానమే కనిపిస్తోంది. ఇది ఒక సంఘటనో రెండు సంఘటనలో అయితే చిన్న విషయం కావచ్చు. ఇలా ఒకేసారి వరుసగా జరగడం కుట్రలా ఉందని రాష్ట్ర ప్రజలు భావించారు.

రాజోలు నియోజకవర్గంలోని అంతర్వేదిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో 40 అడుగుల పవిత్ర రథంపైన ఏదో తేనె పట్టు ఉందంట.. ఆ తేనె పట్టుని తీయడం కోసం వీళ్లు తగులపెట్టేశారని మొదట చెప్పారు. తర్వాత కొన్ని రోజులకి ఒక మతిస్థిమితం లేని వ్యక్తులెవరో చేసిన పనేమో అన్నారు. యాదృచ్ఛికంగా జరిగినవి అని అంటున్నారు. ఎన్ని జరుగుతాయి యాదృచ్ఛికంగా..? నాణాలు విసిరేస్తే ఏడుకొండలవాడి పింక్ డైమండ్ పగిలిపోయింది. ముక్కలు చెల్లాచెదురైపోయాయి. అలాగే స్వామివారి రథాలు కాలిపోతున్నా, విగ్రహాలు ధ్వంసం చేస్తున్నా ఎవరో పిచ్చివాళ్లు చేసిన పని అని చెబుతుంటే స్కూల్ కి వెళ్లే చిన్న పిల్లలు కూడా నవ్వుతారు. శతాబ్దాల చరిత్ర కలిగిన రామతీర్థం క్షేత్రంలోని బోధికొండపై శ్రీ కోదండరాములవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండించింది. స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన విధానం... స్వామి శిరస్సు కనిపించకుండా పోవడం బాధాకరం. శ్రీరాముని విగ్రహాన్ని పగలగొట్టి శిరస్సు భాగాన్ని తీసుకువెళ్ళడం ఏదో పిచ్చివాళ్ళ చర్య అనుకూకూడదు. మత మౌఢ్యం తలకెక్కిన ఉన్మాదపు చర్య ఇది.

రాష్ట్రంలో హిందూ దేవాలయాల దాడులకు నిరసనగా జనసేన పార్టీ, బీజేపీ పార్టీలు సంయుక్తంగా కలిసి 5 జనవరి 2021 ‘ ఛలో రామతీర్థం ’ తలపెట్టారు.కానీ పోలీసులు జనసేన నాయకులని అక్కడికి చేరుకోకుండా ఎక్కడికక్కడ అరెస్ట్ చేయడం చూస్తే ప్రభుత్వ అభద్రతా భావం స్పష్టం అవుతోంది. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. ★




## జాబ్ క్యాలెండర్ పేరుతో మోసపోయిన నిరుద్యోగులు

ఎన్నికలకు ముందు ఏపీపీఎస్సీ ద్వారా 2లక్షల 30వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత మాట మార్చి మడమ తిప్పింది. జాబ్ క్యాలెండర్ కోసం పలు ముహూర్తాలు మార్చి.. క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న వారి ఆశలపై నీళ్లు చల్లారు. ప్రతియేటా జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ అని ఎన్నో తేదీలు మార్చారు. న్యూ ఇయర్ కి ఇవ్వలేదు.. తెలుగు సంవత్సరాదికీ ఇవ్వలేకపోయారు. చివరకు తూతూ మంత్రంగా క్యాలెండర్ ఇచ్చి నిరుద్యోగులను నిరాశపరిచారు. లక్షల ఉద్యోగాలు ఇస్తాం అని మేనిఫెస్టోలో చెప్పిన వైసీపీ.. చివరికి ఏపీపీఎస్సీ గ్రూప్ 1, గ్రూప్ 2ల్లో కేవలం 36 పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని చూపించారు. హామీ లక్షల్లో ఇచ్చి భర్తీ మాత్రం నామమాత్రంగా చేస్తామనడం ద్వారా ప్రభుత్వానికి జాబ్ క్యాలెండర్ ప్రకటనలో ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదు అని అర్ధమవుతుంది. ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయదగ్గ ఉద్యోగాలు ప్రతి ఏటా భారీగా ఖాళీ అవుతున్నాయి. ఆ లెక్కలను ప్రభుత్వం ఎందుకు దాచిపెడుతుంది? రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటి భర్తీకి సంబంధించి డీఎస్సీ గురించి ఎందుకు మాట్లాడటం లేదు. సర్కార్ కు ఉపాధ్యాయ పోస్టులు నింపే ఉద్దేశం లేనట్లు కనిపిస్తోంది. గ్రామ సచివాలయాల్లో ఉన్న ఖాళీల మాటేమిటి?

వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రకటనలో 2.59 లక్షల గ్రామ వాలంటీర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని గొప్పలు చెప్పుకుంది. ఇదే వాలంటీర్లు తమకు జీతాలు పెంచాలని ఆందోళనకు సిద్ధమైతే మీవి ఉద్యోగాలు కావు స్వచ్ఛంద సేవ మాత్రమే అని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆర్టీసీలో 51 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం అని చెప్పడం హాస్యాస్పదం. ఆ సంస్థ ప్రభుత్వంలో విలీనం అయ్యేనాటికి ఉద్యోగాలు చేస్తున్న వారిని కూడా వైసీపీ పార్టీ వాళ్ళు నియమించినట్లు చెప్పడం విచిత్రం. తప్పుడు ప్రకటన ద్వారా నిరుద్యోగులను వంచించాలని వైసీపీ ప్రభుత్వం చూస్తుంది.

జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనల మేరకు నిరుద్యోగులకు అండగా 16 జూలై 2021 రోజున అన్నీ జిల్లా కార్యాలయ ఎంప్లాయ్మెంట్ అధికారులకు వినతి పత్రాలు అందించాలని పిలుపునివ్వగా అన్ని జిల్లాలలో జనసేన నాయకులను గృహ నిర్బంధం చేసి ఇబ్బంది పెట్టారు పోలీసులు. ★




# పోలవరం - ప్రత్యేక హోదా ఏమైనట్టు ???

**పో**లవరం, ప్రత్యేక హోదా ఈ రెండు పేర్లు ఆంధ్రప్రదేశ్ కు పరిచయం అక్కర్లేని పేర్లు. రెండు కూడా ఆంధ్ర ప్రజానీకానికి సంజీవని అని చెప్పొచ్చు. పోలవరం పూర్తయ్యితే కోట్ల ఎకరాలకు సాగునీరు అందించొచ్చు. ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రం పరిశ్రమలతో కళకళాలాడమే కాకుండా మరింత అభివృద్ధి చెందుతుంది. కానీ సగటు ఆంధ్రుడు ఈ రెండిటి మీద ఆశలు వదులుకొని, ముగిసిన అధ్యాయాలుగా భావిస్తున్నాడు.

## పోలవరం :

పోలవరం కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న సుదీర్ఘ గాథ! గోదావరి మాదిరిగానే దీని ప్రయాణంలోనూ ఎన్నో మలుపులు. ఎన్నో అభ్యంతరాలను, అవరోధాలను అధిగమిస్తూ చివరకు జాతీయ హోదాను పొందింది. అయినా కథ సాఫీగా నడవడం లేదు. అనేక ఒడుదొడుకుల మధ్య పయనిస్తోంది. సకాలంలో నిధులు ఇవ్వడం లేదంటోంది రాష్ట్ర ప్రభుత్వం. ఇచ్చినవాటికి లెక్కలు అడుగుతోంది కేంద్ర ప్రభుత్వం. తాను కోరుకున్న పద్ధతిలో పనులు సాగాలంటోంది. ఇలా కొనసాగుతూ పోలవరం ప్రాజెక్ట్ పనులు కూడా నత్తనడకలా సాగుతున్నాయి.

పోలవరం ప్రాజెక్ట్ ఆలోచనకు పునాది కొన్ని దశాబ్దాల కిందట పడింది. 1941లో నాటి నీటిపారుదల ముఖ్య ఇంజినీరు ఎల్.వెంకటకృష్ణ అయ్యర్, పోలవరం సమీపంలో గోదావరిపై రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించాక ఒక నివేదికను రూపొందించారు. ఈ ప్రాజెక్ట్‌కు రామపాదసాగర్ అని పేరు పెట్టారు. దీని అంచనా వ్యయం రూ.129 కోట్లు. విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల అవసరాలకు నీటి తరలింపు. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల సాగు, తాగు నీటి అవసరాలను తీర్చడం ముఖ్య ఉద్దేశ్యం. రామపాదసాగర్ ప్రాజెక్ట్ డిజైన్ పూర్తి అయినప్పటికీ నిర్మాణపరంగా అడుగు ముందుకు పడలేదు. ఇందుకు ప్రధానంగా రెండు కారణాలున్నాయి. ఒకటి వ్యయం.. రెండు నిర్మాణంలో ఉన్న సంక్లిష్టత. పోలవరం నిర్మించాలన్న ప్రాంతంలో భౌగోళిక పరిస్థితులు అనుకూలంగా లేవు. డ్యాం కట్టాల్సిన చోట ఎంతో లోతుకు వెళ్తే కానీ భూమిలో గట్టితనం ఉండటం లేదు. మరోవైపు కొండలు, గుట్టలు. ఖర్చును తట్టుకునే పరిస్థితి లేక ఆనాడు ప్రభుత్వాలు దీనిపై ముందడుగు వేయలేదు.

పోలవరాన్ని 2014లో జాతీయ ప్రాజెక్ట్‌గా ప్రకటించారు. 2017 జనవరి నాటికి పోలవరంపై రూ.8,898 కోట్లు ఖర్చు పెట్టారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత అంటే 2014 మార్చి నుంచి 2017 జనవరి వరకు ఖర్చు పెట్టిన నిధులు రూ.3,349.70 కోట్లు. 2014 మార్చి నుంచి 2017 జనవరి నాటికి పోలవరం అథారిటీ ద్వారా కేంద్రం ఇచ్చిన నిధులు రూ.2,916.54 కోట్లు. పోలవరం నిర్మాణానికి అయ్యే నిధులను నాబార్డు కేంద్రానికి రుణంగా ఇస్తుంది. వీటిని పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ద్వారా ఖర్చు చేస్తున్నారు. 2014 జనవరి 1 నాటి అంచనాల ప్రకారమే ప్రాజెక్ట్ వ్యయాన్ని పూర్తిగా భరిస్తామని కేంద్రం తెలిపింది. అంటే ఈ అంచనాల కన్నా అదనంగా ఖర్చు అయితే దానిని రాష్ట్రమే భరించాలి.

గత, ప్రస్తుత రాష్ట్రాలు కేంద్రం ఇచ్చిన నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించారు. ఇలా పోలవరం ప్రాజెక్ట్ ను ఆలస్యం చేస్తూ వచ్చారు. కేంద్రం ప్రభుత్వం మాత్రం మేం ఇచ్చిన నిధులతో పని చేయకుండా ఇష్టారాజ్యాన వాడుకొని తర్వాత నిధులు మమ్మల్ని ఇవ్వమని అడగడం భావం కాదని వారి వాదన వినిపిస్తోంది. 2021 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు అందిస్తామని వైఎస్ఆర్‌సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి పదవి పొందిన మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భీకరమైన మాటలు చెప్పారు. కానీ, ఇప్పుడు 2021 సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇప్పటికీ ప్రాజెక్టు పూర్తి కాలేదు. దీనిని బట్టి చూస్తే నాయకులు పోలవరం ప్రాజెక్టు అంశాన్ని కేవలం రాజకీయ లబ్ధి కోసమే సాగదీస్తూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ ఎన్నికలలో ప్రయోజనం పొందుతున్నారు. చిత్తశుద్ధి లేని నాయకులు పాలకులుగా ఉన్నంత కాలం ఇలాంటి ప్రాజెక్టుల్లో పురోగతి ఉండదని స్పష్టం అవుతోంది. ప్రభుత్వాల ఆలోచనా విధానం మారి ప్రాజెక్ట్ పూర్తి కావాలని కోరుకుందాం.

## ప్రత్యేక హోదా :

అవశేష ఆంధ్రప్రదేశ్‌కు అంటే 13 జిల్లాలతో కూడిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని నాటి ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ రాజ్యసభలో ప్రకటన చేశారు. కేంద్ర కేబినెట్ కూడా దీనికి ఆమోదం తెలిపింది. అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ ప్రత్యేక హోదాను అమలు పర్చడం లేదు. గత ప్రభుత్వ సీయం చంద్రబాబు నాయుడు గారు రాజకీయ స్వలాభం కోసం ప్రత్యేక హోదాను వదిలి ప్రత్యేక ప్యాకేజీ కావాలి అని కేంద్ర ప్రభుత్వం వద్ద ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. ఆంధ్ర ప్రజలకు ఇది జీర్ణించని విషయం.

## ప్రత్యేక హోదా - పవన్ కళ్యాణ్ మాట :

ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని బిజెపి పెద్దలు పదే పదే చెప్పడం విన్న పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక హోదాపై తీవ్రంగా స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఓసారి ప్రత్యేక హోదా అని, మరోసారి ప్యాకేజీ అని ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నారని పవన్ అన్నారు. హోదాకు ప్యాకేజీ భర్తీ చేస్తుందని ఒకసారి చెప్పి.. ఇప్పుడు ఆ ప్యాకేజీ కూడా రాలేదంటూ మాట్లాడటం సరికాదని పవన్ కళ్యాణ్ గారు అన్నారు. కొందరు సభ్యులతో జేఎఫ్ఎఫ్‌సి (సంయుక్త నిజ నిర్ధారణ కమిటీ) ఏర్పాటు చేసి, విభజన హామీలపై ఓ నివేదికను తయారు చేశారు. ప్రత్యేక హోదాకు ఏ ప్యాకేజీ సాటి రాదని పవన్ అన్నారు. ప్రత్యేక హోదా ప్రయోజనాలపై ఆంధ్రప్రదేశ్ ప్రజలలో అవగాహన కల్పించడం కోసం ప్రత్యేక హోదా కోసం పోరాటం చేయడం కోసం తరచూ పవన్ కళ్యాణ్ గారు బహిరంగ సభలు నిర్వహించడం జరిగింది.

నేటి వైసీపీ ప్రభుత్వం ప్రత్యేక హోదా అడ్డం పెట్టుకొని పాతిక ఎంపిలను ఇస్తే హోదా తెస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తాశారు. దేవుడి దయ ఉంటే హోదా వస్తుంది అని చెప్పడం వారి ప్రభుత్వ అసమర్థ పాలన ఏంటో అర్థం అవుతోంది.

**- మీనుగ చంద్రశేఖర్**

ట్విట్టర్ : @chandrasekarJSP

# అప్పుల ఆంధ్రప్రదేశ్

**ఒ**క కుటుంబం సాఫీగా నడవాలంటే ఆదాయానికి మించని వ్యయం చేయాలి. తప్పక అప్పులు చేసినా వాటిని తీర్చే ప్రణాళిక వుండాలి. రాష్ట్రాన్ని చూస్తుంటే, రాబడి మార్గాలు మూసేసి, సంక్షేమ పథకాల పేరున వుచితంగా డబ్బులు పంచుతూ, ప్రతీనెలా వేల కోట్లు అప్పులు చేస్తూ రాష్ట్రం ఎప్పటికీ కోలుకోనీకుండా చేస్తున్నారనిపిస్తుంది.

**ఉచితపథకాలు :**

కొత్తవీ, పేర్లుమార్చినవీ, అన్ని పథకాలూ చేర్చి నెలకి 4,000 కోట్ల వరకూ అవుతుందనే అంచనాతో 2021 వార్షిక బడ్జెట్లో 48,083.92 కోట్లు కేటాయించింది వైకాపా ప్రభుత్వం. వీటిలో కొన్ని పథకాలని తెలివిగా కుదించడం, తీసేయడం కూడా చేశారు. ఉదాహరణకి పీజీ విద్యార్థులకి జగనన్న విద్యాదీవెన లేదు. కుల కార్పొరేషన్లు ఇచ్చిన విదేశీ విద్యా సహాయం ఇప్పుడు లేదు. ఎంతమంది పిల్లలున్నా అమ్మవడి ఇస్తామని చెప్పి తర్వాత ఒక్క బిడ్డకే పరిమితం చేశారు. ఏటా 250/- చొప్పున పెంచుతామన్న పెన్షన్ పెరగలేదు.

**వృథా ఖర్చులు :**

సంక్షేమం పేరుతో పంచిపెట్టడం చాలదన్నట్టు అక్కరకు రాని ఖర్చులు చాలా చేస్తుంది ప్రభుత్వం. ప్రభుత్వ ఆస్తులకి వైకాపా రంగులు వేయడానికి, కోర్టులకి, లాయర్లకు, రంగులు తీసేయడానికి అయిన ఖర్చులు చూశాం. గ్రామ సచివాలయాలని 1.22 లక్షల ఉద్యోగాలు సృష్టించారు. ఇది పంచాయితీల అధికారాలు తగ్గించడమే కనుక చెల్లవు అని కోర్టు అంటుంది. వ్యతిరేకంగా తీర్పు వస్తే ఆ ఉద్యోగాలు ఆవిరై పోతాయి. ఇంటికే రేషన్ పంపిణీ అని వాహనాలకి సుమారు 800 కోట్లు ఖర్చు చేశారు. పక్క వీధిలో షాపు దగ్గర తమకు వీలైనప్పుడు తెచ్చుకునే రేషన్ ఇప్పుడు సందు చివరకి బండి ఎప్పుడొస్తే అప్పుడే తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ఆదాయ వనరులు :**

రాబడి మార్గాలు పెంచుకోవడానికి ప్రయత్నించడం మానేసి ప్రభుత్వం తమ చేతకానితనం, కక్ష సాధింపు చర్యలతో ఒక్కో అవకాశాన్నీ పోగొట్టుకుంటుంది. అదానీ, లులూ, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, కియా మోటార్స్ అనుబంధ సంస్థలు ముందే వెళ్ళిపోయాయి. రిలయన్స్ చేతులెత్తేసింది, అమరరాజా వెళ్ళిపోతోంది, జువారి సిమెంట్ పోరాడుతుంది. అసలు రానివి చాలానే వున్నాయి. వీలైనంత పన్నులు పెంచి ఆదాయం రాబట్టడానికి ప్రయత్నిస్తుంది ప్రభుత్వం. ఆస్తి పన్ను ఇంటి యజమానితోపాటు కిరాయిదారుడు కూడా కట్టాలి, చెత్త మీద పన్నులు వేస్తున్నారు. పెట్రోలు, డీజిలు నుంచీ నిత్యావసర వస్తువులదాకా అన్నిటి ధరా బయట రాష్ట్రాలకన్నా ఎక్కువ.

**జీతభత్యాలు, అప్పులు :**

ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు కోసం 5,500 కోట్లు, సామజిక భద్రతా పెన్షన్లకు 1500 కోట్లు, అప్పులమీద వడ్డీలకు 3,500 కోట్లు వెరశి నెలకు 10,500 కోట్ల రూపాయలు చెల్లింపులు చేయాల్సివుంది. బ్యాంకులు ఇకమీదట అప్పులు ఇవ్వలేమని చేతులెత్తేశాయి. విశాఖ కలెక్టర్ ఆఫీసుతో సహా వందల ఎకరాల భూమిని తాకట్టు పెట్టారు. పథకాలకోసం బీసీ, ఎస్సీల్లాంటి కార్పొరేషన్ల నిధులూ మళ్లిస్తున్నారు. లోటుని పూడ్చడానికి ప్రతీ నెలా ఓవర్ డ్రాఫ్టులు, సెక్యూరిటీ బాండ్ల వేలంలో అత్యధిక వడ్డీకి RBI దగ్గర అప్పులు తెస్తున్నారు. జులై నెలలో వచ్చిన 2000 కోట్లని ఓవర్ డ్రాఫ్టు ఖాతాలో RBI జమ కట్టేసుకుంది. రెండు నెలల నుంచీ జీతాలు పెన్షన్లు సరిగ్గా రావడం లేదు. పరిస్థితి విషమించితే ఉద్యోగుల స్పందన ఆందోళనకరంగా వుంటుంది.

వేరెక్కడా అప్పు పుట్టక, రాబోయే 15 ఏళ్ల పాటు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టుపెట్టి 20,000 కోట్లు డబ్బు తెచ్చుకుంది ప్రభుత్వం. సంపూర్ణ మద్యనిషేధం అమలు చేసి తీరతామన్న జగన్రెడ్డి ఇప్పుడేం చేస్తారో చూడాలి. అయితే భవిష్యత్తు ఆదాయాన్ని చూపి అప్పులు తెచ్చుకోవడం రాజ్యాంగ విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం తప్పుబట్టింది.

**CAG :**


కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) రిపోర్టు ప్రకారం ఆంధ్రప్రదేశ్ విడిపోయే నాటికి 97,000 కోట్లు అప్పుభారం వుంది. నవంబర్ 2020కి స్థూల ఋణం 3,73,140 కోట్లకి చేరింది. అంటే రాష్ట్రంలో ప్రతీ ఒక్కరి నెత్తిమీద 70,000 రూపాయల అప్పు వుంది. ఇప్పటికే ఏటా 35,000 కోట్ల వడ్డీ కట్టాలి. ఇంకా నెలనెలా తేబోతున్న అప్పులు కలిపితే వడ్డీలు కట్టడానికే ఆదాయం సరిపోదు!

**పులిమీద స్వారీ :**

శ్రీ జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం ఈ పరిస్థితినుంచి బయటపడుతుందా, 40 మంది సలహాదారులున్న ప్రభుత్వానికి అసలు ఒక plan of action అంటూ ఉందా అనే చర్చ మేధావుల్లోనే కాదు వైసీపీ సానుభూతిపరుల్లోనూ నడుస్తుంది. బెయిలు రద్దయి జైలుకి పోతే దానిని మళ్ళీ సానుభూతికి వాడుకోవచ్చు అనే వ్యూహం పారే అవకాశం తక్కువ. వచ్చే రెండున్నరేళ్ళ పాటు నిధులు ఎక్కడనుంచి వస్తాయి. జగన్రెడ్డి ప్రభుత్వం తన బరువుకి తానే కుప్పకూలుతుందా? ప్రభుత్వం దివాళా తీస్తే పరిస్థితి ఏంటి? వేచి చూడాలి..

ఒకప్రక్క రాష్ట్రానికి ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోయిన పరిస్థితుల్లో, ఏలిన ప్రభువుల, వారి అనుచరుల, వందిమాగధుల ఆస్తులు మాత్రం ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతూ సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయి.

**- శ్రీకాంత్ నిడదవోలు**
ట్విట్టర్ : @sree_n_r



## 2019 ఎన్నికల తర్వాత...

# జనసేనాని ఆర్థిక సాయం



**కోటి 32 లక్షల రూపాయలు**

13 ఏప్రిల్ 2019 రోజున గుంటూరు జిల్లాలోని పెదకాకానిలో ఉన్న శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉచిత నిత్యాన్నదానం కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు.





**కోటి రూపాయలు**

20 ఫిబ్రవరి 2020 రోజున ఢిల్లీ కేంద్రీయ సైనిక్ బోర్డు సందర్శన సందర్భంగా దేశ రక్షణ కోసం అహర్నిశలు ప్రాణాలను తెగించి పోరాడుతున్న సైనిక కుటుంబాల సంక్షేమానికి ఈ మొత్తాన్ని అందించారు.




**కోటి రూపాయలు**

21 అక్టోబర్ 2020 రోజున ఈ సహాయం అందించారు. ఆ సమయంలో హైదరాబాదులో అకాల వర్షాలకు విపరీతమైన వరదలు రావడంతో సీయం కేర్ కు ఆ మొత్తాన్ని అందించారు.




**కోటి రూపాయలు**

26 మార్చి 2020 రోజున పవన్ కళ్యాణ్ గారు కరోనా నివారణకు కేంద్ర ప్రభుత్వం PM రిలీఫ్ ఫండ్ కు ఈ సహాయాన్ని అందించారు. కరోనా నుంచి దేశం తొందరగా కోలుకోవాలని ప్రార్థించారు.




**కోటి రూపాయలు**

26 మార్చి 2020 రోజున కరోనా నివారణకు ఏపీ ప్రభుత్వం సీయం రిలీఫ్ ఫండ్ కు 50 లక్షలు మరియు తెలంగాణ ప్రభుత్వం సీయం రిలీఫ్ ఫండ్ కు 50 లక్షలు అందించారు.



**కోటి రూపాయలు**

14 మార్చి 2021 రోజున హైదరాబాదులోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసైనికుల కోసం ఏర్పాటు చేసిన క్రియాశీల సభ్యత్వం కోసం ప్రమాద భీమా నిధికి ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు.



**30 లక్షల రూపాయలు**

22 జనవరి 2021 రోజున తిరుపతి జనసేన PAC సభ్యుల సమావేశ కార్యక్రమంలో RSS చీఫ్ భరత్ గారికి 30 లక్షల చెక్కుని అయోధ్యలోని రామమందిర నిర్మాణం కోసం అందించారు.



**6 లక్షల రూపాయలు**

20 ఆగష్టు 2019 రోజున క్యాన్సర్ తో బాధపడుతున్న బుడిగయ్యకు 1 లక్ష మరియు 10 మార్చి 2021న క్యాన్సర్ తో బాధపడుతున్న భార్గవ్ కు 5 లక్షల రూపాయలు అందించారు.




**లక్ష 50 వేల రూపాయలు**

31 జూలై 2019 రోజున కిలిమంజారోను అధిరోహించిన ఆషా దళవాయి గారు ఎల్ బ్రూస్ ను అధిరోహించడానికి అయ్యే ఖర్చు కోసం ( పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫ్రం హ్యూమన్ ఎక్సలెన్స్ ) ద్వారా అందించారు.




## సర్పంచులు - 1209

## ఉప సర్పంచులు -1576

## వార్డులు - 4456

### 27 శాతం విజయం

# పంచాయితీ ఎన్నికల్లో జనసేన ప్రభావం...

2019 ఎన్నికల తర్వాత జనసేన పార్టీ ఓడిపోయినా ప్రజలకు అండగా నిలబడిన సంగతి తెలిసిందే. ఒకానొక సందర్భంలో ఇతర పార్టీల నాయకులు జనసేన పార్టీ ఇక ముగిసింది. ఇక OLX లో అమ్ముకోవాలని ఎద్దేవా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. జనసైనికులు, జనసేన నాయకులు కూడా కాస్త నిరుత్సాహపడ్డారు. అలాంటి తరుణంలో పంచాయితీ ఎన్నికలు జరిగాయి. ఎవరూ ఊహించని విధంగా పంచాయితీ ఎన్నికల్లో జనసేనపార్టీ చాలా చోట్ల విజయాన్ని కైవసం చేసుకుంది. అభ్యర్థులు నిలబడితే చాలు అన్న కోణం నుంచి అనూహ్యంగా 1209 సర్పంచులు, 1776 ఉప సర్పంచులు, 4456 వార్డు మెంబర్లు విజయం సాధించారు. చాలా మంది అభ్యర్థులు విజయం ముంగిట 10 నుంచి వంద ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. మొత్తం మీద 27 శాతం ఓటింగును జనసేన పొందింది. ఉభయగోదావరి జిల్లాల్లో 36 శాతం, కృష్ణా - గుంటూరు జిల్లాల్లో 32 శాతం ఓట్లను జనసేన కైవశం చేసుకుంది. అప్పటివరకూ విమర్శించిన నోళ్ళు మూగబోయేలా చేశారు ఓటర్లు. ఈ ఎన్నికల ఫలితాలను చూశాక గ్రామాల్లో కూడా జనసేన పార్టీ పటిష్టమైన క్యాడర్ ను సంపాదించుకుంది అని తెలిసింది.

నియోజకవర్గాల్లో జరిగే పోరు కంటే గ్రామాల్లో జరిగే పోరు చాలా కష్టసాధ్యమైనది. పార్టీల పరంగా ఊరే రెండుగా విడిపోవడం చూస్తుంటాం. అలాంటి పరిస్థితుల్లో జనసైనికులు ఎంత వరకు నిలబడగలరు? ఒత్తిడిని ఎంత వరకు తట్టుకోగలరు? జనసేన పార్టీ కోరుకునే మార్పు సాధ్యపడుతుందా? మరోవైపు కొత్త పార్టీ వేళ్ళూనుకోవడం ఎంత సమయం పడుతుందనే ఆలోచనలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉండేవారు. ఈ ఫలితాలు చూశాక ఆయనకు ఆత్మసంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ విజయంతో జనసైనికుల్లో మంచి ఉత్సాహం వచ్చింది. క్యాన్సిల్ అయిన స్థానిక ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో పోరాడేందుకు జనసేన అభ్యర్థులు ఉత్సహంగా ఉన్నట్టు కనిపిస్తోంది.

ఈ విజయానికి ముఖ్య కారకులు మబ్బుల్లో పరిగెత్తే పిడుగుల్లాంటి జనసైనికులు, కుల రాజకీయాలకు, అవినీతి అక్రమాలకు ఎదురొడ్డి పోరాడిన ఆడపడుచులు, వీరమహిళల విజయం ఇది. డబ్బుతో రాజకీయం కాకుండా ఆశయాలతో ముందుకు వెళ్లాలనుకునే అభ్యుదయవాదుల విజయం ఇది. ఒక్క రూపాయి కూడా పంచకుండా, దౌర్జన్యాలకు దిగకుండా ఎన్నికల బరిలో జనసైనికులు బలంగా నిలిచారు. వాళ్లపై దాడులు జరుగుతున్నా, అధికార మదంతో అధికార పక్షం వాళ్ళు తలలు పగలగొట్టినా... రక్తసిక్తం చేసినా, కుట్లు వేయించుకొని మరి ఎన్నికల్లో జనసైనికులు చాలా ధైర్యంగా నిలబడ్డారు. దానికి దమ్మాలపాడు గ్రామమే నిదర్శనం. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో జనసేనకు దక్కిన ఈ విజయం వ్యవస్థలో వస్తున్న మార్పుకు ఓ గొప్ప సంకేతం. సామాన్యులు అసామాన్య రీతిలో గెలవడం, ఎన్ని అవాంతరాలు కలిగించినా నిలబడిన వారికి, పోటాపోటీగా పోరాడి కొద్ది తేడాతో ఓటమిపాలైన వారికి, ఇంతటి పోరులో గెలిచిన ప్రతి ఒక్కరికి వారి పోరాట పటిమకు ఎంతగా ధన్యవాదాలు చెప్పినా తక్కువే అనిపిస్తుంది. జనసేన పార్టీ ద్వారా మార్పు తప్పకుండా వస్తుంది. వీరే ఇందుకు పునాది. శాసనసభ నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ వరకు ప్రతి ఎన్నికకు ఈ పంచాయతీ ఎన్నికలే పునాది.

గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, పెదకొండూరు పంచాయితీలో అధికార పార్టీకి భయపడి ముందుగా పోటీ చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. రాత్రికి రాత్రి అభ్యర్థులను ఎంపిక చేసి బరిలో నిలిపారు. సర్పంచ్ తో పాటు ఏడు వార్డులకు, ఆరు గెలుచుకున్నారు. ఒక పాతికేళ్ళ యువకుడు 30 సంవత్సరాల అనుభవం ఉన్న నాయకుడి మీద గెలిచాడు. 80 ఏళ్ల ముసలామె జనసేన పార్టీ తరుపున ఎన్నికలో బరిలో నిలిచింది. ప్రత్యేక విషయం ఏంటంటే నిండు గర్భిణీ కూడా పోటీ చేసి ఎన్నికల్లో గెలవడం. వీళ్ళే మార్పుకు నాంది.

### మార్పుకు నాంది పెసర్లంక పంచాయితీ

గుంటూరు జిల్లా, కొల్లూరు మండలానికి చెందిన పెసర్లంక పంచాయితీలో 1592 ఓటర్లు ఉన్నారు. ఈ పంచాయితిలో ఉన్న ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ సిద్ధాంతాలను, శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను వారిలో ఒక భాగంగా చేసుకున్నారు. నిత్యం గ్రామంలో సమస్యలపై కలసి కట్టుగా పోరాడటం, జనసేన పార్టీ కార్యక్రమాలను, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో విజయం సాధించారు. తద్వారా పంచాయితీ ఎన్నికల్లో 1426 ఓట్లు పోలవ్వగా అందులో 1284 ఓట్లు జనసేన పార్టీ బలపరిచిన మహిళా సర్పంచ్ అభ్యర్థికి రావడం చూస్తే అక్కడి జనసైనికులు, వీరమహిళలు విజయం కోసం ఎంత గట్టిగా పోరాడారో అర్థం అవుతోంది. 10 వార్డుల్లో జనసేన పోటీ చేయగా 10 వార్డుల్లో జనసేన పార్టీ గెలిచింది. ఈ గ్రామ పంచాయితీ ఎన్నికల ఫలితాలు చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్యపోయింది.




సర్పంచ్ మరియు వార్డు మెంబర్స్ ప్రమాణ స్వీకారం

జనసేన భావజాలంతో, పార్టీ శ్రేణుల మద్దతుతో గెలిచిన వారిపై అధికార పక్షం, వారి ప్రోద్బలంతో పోలీసులు అనుసరిస్తున్న వైఖరి దారుణం. గెలిచిన ఆనందంలో అభ్యర్థులు, వారి అనుచరులు ఉండగా పోలీసులు నిబంధనల పేరిట వారిని అడ్డుకొన్న తీరు, ఉపయోగించిన భాష గ్రామస్తుల మనోభావాలను గాయపరిచాయి. పెసర్లంక గ్రామంలో జనసేన శ్రేణులు ఎప్పుడూ ప్రజా క్షేమాన్ని ఆకాంక్షిస్తూ సేవలు చేయడం వల్లే ఓటర్ల ఆదరణ జనసేన పార్టీకి దక్కింది. ★



# యురేనియం అన్వేషణ
# నల్లమల మీద ఎక్కుపెట్టిన తుపాకీ

హైదరాబాద్ లోని దసపల్లా హోటల్ లో నల్లమల యురేనియం తవ్వకాలకి వ్యతిరేకంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో జనసేన పార్టీ, కాంగ్రెస్ పార్టీ, సీపీయం(ఐ), ఇతర పార్టీలు అలాగే పర్యావరణ వేత్తలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రెడ్ ఇండియన్లు వచ్చే ఏడు తరాల కోసం ఎలా ఉండాలి అని ఆలోచిస్తుంటే మనం ఏడు సంవత్సరాలను కూడా పట్టించుకునే పరిస్థితుల్లో లేం. ఇంత మంది మేధావులు, జడ్జిలు ఉన్నారు పర్యావరణాన్ని పరిరక్షించే క్రమంలో మీరంతా ఓ ప్రణాళిక ఇవ్వండి. నేను ఏం చేయగలనో దిశానిర్దేశం చేస్తే ప్రకృతి పరిరక్షణ కోసం ఓ సైనికుడి మాదిరి నేను మీతో కలసి ఒక అడుగు ముందుకి వేస్తానని అన్నారు. తెలంగాణ రాక ముందు దక్కన్ పీఠభూమి విధ్వంసానికి గురవుతుంటే ఎవరూ మాట్లాడడం లేదేంటని బాధ కలిగింది. అడవులు నాశనం అవుతూ, ఊర్లు కలుషితం అవుతుంటే మాట్లాడాలంటే భయపడే పరిస్థితులు చూసి బాధ కలిగింది. ఆ బాధతో నా వంతు కృషి నేను చేద్దామని జనసేన పార్టీ స్థాపించా. జనసేన పార్టీ ముఖ్య సిద్ధాంతం పర్యావరణాన్ని పరిరక్షించేలా అభివృద్ధి ప్రస్థానం ఉండాలి. అందుకు తగినట్టు ముందుకి వెళ్తున్నాం. ఇది నా సమస్య కాదు రెండు వేల మంది చెంచుల సమస్య, లేదా తెలంగాణ సమస్య, ఆంధ్రా సమస్య అనుకునే పరిస్థితి కాదు. ఇది మనుషుల సమస్య. ఈ సమస్య మనది.

ఒకానొక సమయంలో 17 ఏళ్ల చెంచు జాతి కుర్రాడు ఓ ఫైల్ తో నా దగ్గరకు వచ్చాడు. మా జీవితం ఛిద్రం అయిపోతోంది. ఎవరికి చెప్పాలో తెలియడం లేదు. మా ఇళ్లు తీసేస్తామంటున్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ కి ఫోన్ చేస్తే వారు పట్టించుకోవడం లేదు అంటూ తన వ్యధని వెళ్లబోసుకున్నాడు. 17 ఏళ్ల కుర్రాడికి భవిష్యత్తు ఇవ్వలేకపోతున్నామన్న బాధ నన్ను కృంగదీసింది.

ఇదే కార్యక్రమంలో జనసేనపార్టీ పిఏసి చైర్మెన్ గారు మాట్లాడుతూ యురేనియం వ్యవహారం కేవలం అన్వేషణ స్థాయిలో మాత్రమే ఉంది. మైనింగ్ స్టేజ్ లో లేదన్న భావన వ్యక్తమవుతోంది. వాస్తవానికి 2016లో జరిగిన వైల్డ్ లైవ్ అడ్వయిజరీ బోర్డు సమావేశంలో ప్రభుత్వ అభ్యర్థనతో యురేనియం మైనింగ్ కి సంబంధించి అనుమతి కోరడం జరిగింది. అదే సమయంలో అంతా చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిరంతరంగా రాజకీయ మద్దతు తెలపాలన్న ఆలోచనతో పర్యావరణ ప్రేమికులుగా రాజకీయాలకు అతీతంగా సమావేశాలు నిర్వహించాము. చాలా మంది యువత సేవ్ నల్లమల అంటూ వారి సమయం వెచ్చించి యాక్టివిస్టులుగా మారడం ఆహ్వానించదగిన పరిణామం. గతంలో నేను స్పీకర్ గా ఉన్నప్పుడు చెంచుల జీవితాలు, కనీస మౌలిక సదుపాయాలు లేక వారి జీవితాలు ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయో తెలిసి, యావత్ యంత్రాంగాన్ని తీసుకువెళ్లి అడవుల్లో పర్యటించి కొంత మేర న్యాయం చేయడం జరిగింది. యురేనియం తవ్వకాల విషయానికి వస్తే నల్లమల అడవులు ఒక ప్రాంతానికి సంబంధించిన వ్యవహారం కాదు.

కృష్ణా పరివాహక ప్రాంతం మొత్తం ప్రభావితం అయ్యే పరిస్థితులను గత అనుభవాలు తెలియపరుస్తున్నాయి. రాజకీయ పార్టీలుగా మేం ఖచ్చితంగా ఈ ఇష్యూకి కట్టుబడి ఉంటాం. ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు వచ్చినప్పుడు సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. యురేనియం అన్వేషణ కూడా ఆపేస్తే అడవుల్లో ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుంది. ఈ చర్యలను అక్కడ గిరిజనులు వ్యతిరేకిస్తున్నప్పుడు వారిపై చర్యలు తీసుకోవడం మరింత ఆందోళనకర పరిస్థితులు, అపోహలకు కారణమవుతున్నాయి. కృష్ణా పరివాహక ప్రాంతాల్లో మంచినీటి కోసం ఎదురు చూస్తున్న ప్రాంతాలు, ఫ్లోరోసిస్ సమస్యలను ప్రస్తావించకుండా ఇలాంటి చర్యలకు దిగడం దురదృష్టకరం.

సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ గారు మాట్లాడుతూ.. "ప్రజల కనీస సౌకర్యాలు అయిన కూడు, గూడు, వస్త్రం అందించాల్సిన ప్రభుత్వాలు.. జీవవైవిధ్యానికి ప్రమాదకరమైన యురేనియం తవ్వకాల్లో మునిగిపోయాయి. ప్రకృతి పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణను ప్రభుత్వాలు బాధ్యతయుతంగా తీసుకోవాలి. అభివృద్ధి పేరుతో ప్రకృతి విధ్వంసం, మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడరాదు. అమెరికాలో అమలవుతున్న కఠినమైన మైనింగ్ చట్టాలు మన దేశంలో కూడా రావాలి. ప్రమాదం జరిగితే వచ్చే బీమా కంటే ముందే ప్రజలను ఆదుకునేలా చట్టాలు ఉండాలన్నారు.

తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ... "యురేనియం అనేది అత్యంత ప్రమాదకరమైన దాతువు. అది భూమిలో నిక్షిప్తం అయినంత వరకు ప్రమాదం లేదు. బయటికి వస్తే తీవ్రమైన రేడియో ధార్మికత వెలువరుస్తుంది. అందుకే యురేనియం తవ్వకాలుగాని, పరిశోధనలు గాని జరగడానికి వీలులేదని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం అయ్యింది. నల్లమల అనేది ఓ ప్రత్యేకమైన పర్యావరణ, జీవావరణ వ్యవస్థ. అది నాశనం అయితే వచ్చే నష్టాలు దారుణంగా ఉంటాయి. అందుకే ఈ వ్యవహారంపై మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. యురేనియం తవ్వకాలు, పరిశోధనలు సంపూర్ణంగా నిలిపివేయాలన్నారు.

" చెంచుల జీవన విధానాన్ని, అస్తిత్వాన్ని దెబ్బ తీసేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయి. నల్లమల అడవి, అక్కడి జీవాలు మాకు దైవంతో సమానం. ప్రతి చెట్టు, జంతువూ మా జీవనంలో భాగం. ఇప్పుడు యురేనియం తవ్వకాలతో మా బతుకులు ఏం చేస్తారు " ★



# ఉత్తరాంధ్ర వెనుకుబాటుతనం

ఉత్తరాంధ్ర.. చరిత్రలు చూసిన ఉద్యమాంధ్ర... సాంప్రదాయాలతో వెల్లివిరిసిన ఉత్కలాంధ్ర... కానీ నేడు వలసాలాంధ్ర అంటున్నారు. అద్భుతమైన నీటి సదుపాయం ఉంది. పండించడానికి సారవంతమైన భూమి ఉంది. రాష్ట్రంలో మరే ప్రాంతానికి లేనన్ని సహజ వనరులు ఉన్నాయి.. ఉత్తరాంధ్రలో ఎక్కువగా ఆధారపడేది వ్యవసాయం పైనే.. పోనీ ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఏమైనా బీడు భూములు ఉన్నాయా అంటే అది లేదు.. వర్షాధారం కూడా చాలా బాగుంటుంది.. మరెందుకు ఇంకా వలసలు.. ??

ఊరిలో రెండు మూడు ఎకరాలు ఉన్న వారు అయినా సరే హైదరాబాద్, చెన్నై వెళ్లి అక్కడ కూలీ పని చేసుకుని బ్రతికే రోజులు ఉత్తరాంధ్ర వారికి రావడం శోచనీయం. దేశానికే తలమానికం అయిన పలాస జీడిపప్పు దగ్గర నుండి ఎన్నో జ్యూట్ మిల్లుల వరకు కొన్ని వందల పరిశ్రమలు.. రాష్ట్రంలోనే కొబ్బరి తోటల్లో రెండవ స్థానంలో ఉన్న ప్రాంతం ఉద్దానం.. ఇప్పటికీ ఈ విషయం చివరకు ఆ రైతులకు కూడా తెలియదు.. ఇన్ని ఉన్నా కానీ ఫలితం మాత్రం శూన్యం..

75 ఏళ్ల స్వాతంత్రం వచ్చిన కూడా ఇంకా సరైన అభివృద్ధి లేక ఇంకా క్రింద స్థాయిలోనే ఉంది. ఎంత ఘోరమైన పరిస్థితి అంటే కనీసం కొండ ప్రాంతాలకు సరైన రోడ్డు మార్గాలు లేక అంబులెన్స్ లు రాక ఇప్పటికీ గర్భిణీ స్త్రీలను కిలోమీటర్ల మేర డోలీల పైన మోసుకుంటూ ఆసుపత్రిలకు తరలించే స్థితి.. తాగడానికి గుక్కెడు మంచి నీళ్ళు గతిలేక మైళ్ళకి మైళ్ళు నడిచి, పాకురు పట్టిన బావుల్లోంచి నీళ్ళు చేదుకొని తాగే పరిస్థితి ఉత్తరాంధ్ర ఏజెన్సీది. అంతుచిక్కని వ్యాధుల్ని పట్టించుకున్నోడు ఉండడు. అంటు వ్యాధులు ప్రబలితే మందులిచ్చేవాడూ ఉండడు. తుఫాన్లు వచ్చి సర్వం కోల్పోతే ఓదార్చే వాడుండడు. తోడు నిలిచి ధైర్యం చెప్పే ప్రభుత్వాలు ఉండవు. ఒక తుఫాన్ వస్తే చాలు.. అంతా అస్తవ్యస్తం, పూర్తిగా మూడు నెలలు అంధకారం.. ఇదీ అభివృద్ధి చెందిన రాష్ట్రంలో ఉత్తరాంధ్ర స్థితి, గతి. నాయకులను నమ్మలేక ప్రజలే ఎవరికి వారు డబ్బులు పోగేసుకుని రోడ్డులు వేయించుకుంటున్న దుస్థితి ఏర్పడింది. సకల సదుపాయాలు ఉన్నా సరే ఇప్పటికి కూడా వాటిని సరిగ్గా ఉపయోగించు కోకపోవడం రాజకీయ నాయకులకే చెందింది...

ఓ ఉత్తరాంధ్ర మేధావి తన ఆవేదనని తెలియజేస్తూ " హైద్రాబాద్ వంటి మహా నగరాల్లో రోడ్డు పక్కన ఒక అనాథ శవం పడి ఉంది అంటే అది ఖచ్చితంగా శ్రీకాకుళం, విజయనగరం వారిదే అయ్యుంటుంది" అంటూ ఉద్ఘాటించారు.. ఇది ఒక్కటి అర్థం చేసుకోవచ్చు పరిస్థితి ఎలా ఉందో... కొన్ని దశాబ్దాలుగా ఉన్న ఉద్దానం సమస్య ఈ మధ్యే బయటకు వచ్చింది.. గత 25 సంవత్సరాలలో 30 వేల మందికి పైగా కేవలం కిడ్నీ సమస్యతోనే ఉద్దానం ప్రాంతంలో మరణించారు.. కానీ ఒకరు వచ్చి చెప్పేంత వరకూ ఆ సమస్య తీవ్రత ప్రపంచానికి తెలియకపోవడం అంటే అక్కడి పరిస్థితులను అర్థం చేసుకోవచ్చు..

ఎక్కడ చూసినా సరే భూ కబ్జాలు, రైతుల ఆత్మహత్యలు, దళారి వ్యవస్థలు, వారసత్వ రాజకీయాలు... వారికి వారు ఎదిగిపోతూ ప్రజలను కేవలం బానిసలు గానే చూస్తూ ఏదైనా అభివృద్ధి

> “ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతం కాదు... పాలకులచే వెనక్కి నెట్టబడ్డ ప్రాంతం.”

జరగాలి అని చూసినా సరే, మేం అభివృద్ధి చెందితే ఎక్కడ ప్రశ్నించే జ్ఞానం వస్తుంది ఏమో అని వారి కిందే ఊడిగం చేయించుకుంటున్నారు ఈ రాజకీయ నాయకులు.. ప్రాంతం గురించి ఆలోచించరు. ప్రజల గురించి ఆలోచించరు. కావలసిందల్లా అధికారం, ఆధిపత్యం, డబ్బు మాత్రమే. వాటి కోసం ఎంత మందిని అయినా మోసం చేస్తారు.. ఎన్ని అడ్డ దారులు అయినా తొక్కుతారు.. ఒకరొచ్చి ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజి ఇస్తాము అంటారు. మరొకరు ఉత్తరాంధ్ర లోనే రాజధాని పెడతాము అంటారు.. ప్రజలను కేవలం మభ్యపెట్టడానికి తప్ప... ఈ ప్యాకేజీలు, ఈ రాజధానులు దేనికోసం..??

వాస్తవం చెప్పాలంటే అసలు కులాలకు అతీతంగా ఓట్లు వేసే ఏకైక ప్రాంతం ఉత్తరాంధ్ర మాత్రమే.. కుల రాజకీయాలకు పూర్తి వ్యతిరేకంగా ఇక్కడ రాజకీయాలు నడిచినా సరే కుటుంబ హస్తాల్లో ఇంకా ఉత్తరాంధ్ర చిక్కుకొనే ఉంది అని అనడంలో ఎటువంటి సందేహం లేదు.. విశాఖ మహానగరాన్ని మినహాయిస్తే మిగతా అన్ని చోట్ల చివరికి అరకులాంటి గిరిజన ప్రాంతంలో కూడా కుటుంబ రాజకీయాలు మాత్రమే నడుస్తున్నాయి.. నేతలూ, వారి కొడుకులు, వారి మనవాళ్ళు, వారి మేనల్లుళ్ళు, వారి బంధువులు మాత్రమే కనిపిస్తారు..

రాష్ట్రంలో ఏ భూ భాగంలో కూడా లేనటువంటి సిరిసంపదలు ఉత్తరాంధ్ర సొంతం.. తూర్పు కనుమల్లో ఎత్తయిన శిఖరం నుండి బంగాళాఖాతంలో భారీ సముద్ర తీరం వరకూ ఎటు చూసినా పచ్చదనం విరాజిల్లుతూ ఉంటుంది.. ఐతే ఉత్తరాంధ్రలో ఇప్పటికీ భూములకు సరైన నీరు అందక పంట భూములు అన్ని వ్యర్థం అవుతున్నాయి.. వాటిని ఈ భూ బకాసురులు వ్యర్థమైనవి అని భ్రమ కలిగించి రైతుల వద్ద తక్కువ రేట్లకు కొని రియల్ ఎస్టేట్ చేసుకొని లాభ పడుతున్నారు.. వీటికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా రాజకీయ నాయకుల అండ ఉంటుంది.. తోటపల్లి రిజర్వాయర్ వద్ద నుండి వంశధార రిజర్వాయర్ వరకూ ఇంకా ఏది కూడా ఒక సరైన పద్ధతిలో పూర్తి కాకపోవడం నిజంగా రాజకీయ పార్టీలకు రైతులపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది.. విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లో కొన్ని వేల హెక్టార్లకు ఈ సాగునీరు అందితే ఉత్తరాంధ్రలో చాలా గ్రామాలు సస్యశ్యామలం అవుతాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు..

ప్రజా గళం వినిపించే నాయకులు ఉత్తరాంధ్ర జిల్లాల్లో కరువయ్యారు అనేది ముమ్మాటికీ అక్షర సత్యం.. ఎక్కడ చూసినా ఇద్దరూ స్వలాభాల కోసం పరితపించే నాయకులే తప్ప ప్రజలకు మంచి చేద్దాం అని నాయకులు ఉత్తరాంధ్ర జిల్లాలకు లేకపోవడం మన దౌర్భాగ్యం.. ఇదంతా మారాలంటే ప్రస్తుత రాజకీయ దారుద్యాలను దాటుకుని నూతన శకం తీర్చిదిద్దే యువత కావాలి.. వారికి అండగా పెద్దలు నిలబడాలి.. ఉత్తరాంధ్ర అంటే కనుమరుగైపోయిన చరిత్ర కాదు, ఇంకా ఉత్తరాంధ్రలో వనరుల నిధి ఉంది అని ప్రజలు గుర్తించాలి.. ఈరోజు కాకపోయినా ఏదో ఒకరోజు ఆ మార్పును ప్రజలు గమనించి తీరతారు అనే భావన ప్రజలలో కలగాలి.

- ట్విట్టర్ : @TylerDurden_ @VasudevNirvana @haripspk18 ★



## లోతుగా అధ్యయనం చేసిన తరువాతే...

# బి.జె.పి తో పొత్తు

భారతీయ జనతా పార్టీతో పొత్తు చాలా లోతుగా ఆలోచించి తీసుకున్న నిర్ణయమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేసిన విషయం విదితమే. పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ ముందుకు వెళ్లడమే లక్ష్యంగా నిర్దేశంచుకున్నారు. భారతీయ జనతా పార్టీతో పొత్తు గురించి బి.జె.పి.లోని అన్ని స్థాయిల నాయకులతో చాలా లోతైన దీర్ఘకాలిక ప్రయోజనాలు, ప్రజల సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పొత్తు ఏర్పాటు జరిగినట్లు చెప్పారు. పొత్తుపై బి.జె.పి. అగ్ర నాయకత్వంతో దఫదఫాలుగా చర్చలు జరిపారు. పొత్తుపై ఇరు పక్షాల నుంచి ఎటువంటి షరతులు లేవని శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెల్లడించారు.

★★★★★

నిజానికి 2014 ఎన్నికల సమయంలోనే బి.జె .పి.తో కలసి పనిచేశారు. అయితే బి.జె.పి. ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని విధానపరమైన నిర్ణయాలపై జనసేన కార్యకర్తలు పూర్తి అవగాహనతో ఉండాలని పవన్ కళ్యాణ్ గారు సూచించారు. లేని పక్షంలో అపోహలకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఉదాహరణకు సిటిజెన్ అమెండ్మెంట్ యాక్ట్ (సి.ఎ.ఎ.)ను అర్థం చేసుకోవడంలో చాలామంది కొంత అపోహకు గురవుతున్నారని చెబుతూ ఈ చట్టం వల్ల దేశంలో ఉన్న ఏ ఒక్క ముస్లింకు అపకారం జరగదని చెప్పారు. దీనిపై కూలంకషంగా మాట్లాడుతూ ఈ చట్టం రూపకల్పనకు దారితీసిన దేశ విభజన నాటి పరిస్థితులు, భారత్, పాకిస్థాన్ మధ్య గల ఒప్పందాల గురించి వివరించారు. ఆ నాటి ఒప్పందాలను పొరుగు దేశం అమలు చేయకపోవడం కారణంగా అక్కడి మైనారిటీల రక్షణ కోసం ఈ చట్టాన్ని తీసుకురావాల్సి వచ్చిందని వివరించారు.

★★★★★

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని బి.జె.పి. ఆంధ్రప్రదేశ్ ఇన్ ఛార్జి శ్రీ సునీల్ డియోధర్ గారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ జరుగుతున్న హింస, రౌడీయిజం జగన్, ఆయన పార్టీ వాళ్ల నైజానికి అద్దం పడుతున్నాయి. చంద్రబాబు, జగన్ రెడ్డిలు నాగరాజు, సర్పరాజుల్లాంటివాళ్లు. వీళ్ళు రాష్ట్ర ప్రజల మీద విషం చిమ్ముతున్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు సరైన సమయానికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చారు. తెలుగుదేశం హయాంలో జన్మభూమి కమిటీలు దోచుకుంటే ఇప్పుడు గ్రామ వాలంటీర్లు ఆ పని కానిస్తున్నారు. ఇప్పుడు ప్రజలకు ఉన్నది ఒకటే ప్రత్యామ్నాయం. బి.జె.పి., జనసేన కూటమి. ఈ కూటమిని బలోపేతం చేస్తూ 2024 ఎన్నికల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారే సీయం అభ్యర్థిగా గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాదు మున్సిపల్ ఎన్నికల్లో కొంతమంది జనసేన అభ్యర్థులు నామినేషన్లు వేసినా తరువాత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు జనసేన అభ్యర్థులు విత్ డ్రా చేసుకున్నారు. ప్రస్తుత కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారు, మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె. లక్ష్మణ్ గారు ఆ సమయాన పవన్ కళ్యాణ్ గారిని కలిసి పూర్తిగా మద్దతు ఇవ్వాలని కోరారు. హైదరాబాదు నగర ప్రజల శ్రేయస్సు, వారి రక్షణను దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన నాయకత్వం రావాలని కోరుకున్నారు. మతాలూ, ప్రాంతీయ విభజనలు ఆస్కారం లేని విధంగా ఆ వ్యవస్థ ఉండాలి. ఆ క్రమంలోనే జి.హెచ్.ఎం.సి. మేయర్ గా బీజేపీ అభ్యర్థిని గెలిపించేలా జనసేన పార్టీ మద్దతు కావాలని కోరడంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎన్నికల పోటీ నుంచి ఉపసంహరణ చేసుకున్నారు. భవిష్యత్ లో రెండు పార్టీలు కలిసి ప్రజలకోసం పని చేస్తాయని అన్నారు.

**తిరుపతి ఎన్నికలకు ఉమ్మడి పోరాటం :**

బి.జె.పి జాతీయ స్థాయి నాయకులతో పలు దఫాలు జరిగిన చర్చల తరువాత తిరుపతి ఉప ఎన్నికకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని జనసేన పార్టీ బలపరిచింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆ సందర్భంగా మాట్లాడుతూ ప్రముఖ పుణ్య క్షేత్రంగా భాసిల్లుతున్న తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగానే కాకుండా వివిధ రంగాలలో అభివృద్ధిని చేస్తామని కేంద్ర బి.జె.పి నాయకులు హామీ ఇచ్చారన్నారు.

తిరుపతి అభివృద్ధిలో వెనుకబడిన ఈ ప్రాంతం అభివృద్ధి ముడిపడి ఉందన్న విషయం మనకు తెలిసిందే. రాష్ట్ర ప్రగతికి, శాంతి భద్రతల పరిరక్షణకు ఈ నిర్ణయం మేలు చేస్తుంది. జనసేన అభ్యర్థి పోటీ చేయడం కంటే తిరుపతి నగరం అభివృద్ధి ముఖ్యమని భావించారు. అంతే కాకుండా తిరుపతి లోక్ సభ స్థానాన్ని 1999లో బి.జె.పి. కైవసం చేసుకున్న అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. ఆలయాలపై విచ్చలవిడిగా దాడులు జరుగుతున్న నేపథ్యంలో వాటి రక్షణకు బి.జె.పి. తగు చర్యలు తీసుకుంటుందన్న విశ్వాసం కూడా ఉందనే భావనతో తిరుపతి ఉప ఎన్నిక పొత్తులో భాగంగా ఆ సీటుని బి.జె.పి పార్టీ కి కేటాయించారు. ఐఏఎస్ గా పదవీవిరమణ చేసిన శ్రీమతి రత్న ప్రభగారిని బి.జె.పి తరుపు అభ్యర్థిగా ప్రకటించారు. జనసేన పార్టీ జనసేన నాయకులు, జనసైనికులు తమ శక్తి మేర పోరాటం చేశారు. ఈ క్రమంలో అధికార పార్టీ నుండి అనేక ఒత్తిళ్ళు, బెదిరింపులు ఎదుర్కొని జనసైనికులు ధైర్యంగా నిలబడ్డారు. ప్రత్యక్ష సాక్ష్యాలతో రిగ్గింగ్ జరిగిన విధానాన్ని ఎలక్షన్ కమీషన్ కు జనసేన, బి.జె.పి తరుపున చర్యలు తీసుకోమని విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ప్రజాస్వామ్యంలో ఓడిపోయినా నైతిక విజయాన్ని సాధించారు. ★



# మహిళలు రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలి

మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఉన్నతి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. భారత ప్రధాన మంత్రిగా ఇందిరా గాంధీ, పాకిస్థాన్ ప్రధానిగా బెనజీర్ భుట్టో, శ్రీలంక ప్రధానిగా సిరిమావో బండారు నాయకే, అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ లు.. ఆ పదవుల్లో పని చేసిన విధానాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళలు రాజకీయ రంగంలో ఉన్నతస్థానాలకు ఎదగాలి. "భారత స్వాతంత్ర్యం కోసం చాలా మంది మహిళలు తమ జీవితాలను త్యాగం చేశారు. వారి త్యాగాలను భావి తరాలకు తెలియజేయాలి. వారిని నిత్యం స్మరించుకోవాలి. వారి అడుగుజాడల్లో మహిళలు పయనించాలి. జనసేన పార్టీ నియమించే కమిటీల్లో మొదటి స్థానం మహిళలకు ప్రాముఖ్యత కల్పించారు. దానికి కారణం మిగతావారందరూ ఆడపడుచులకు అండగా ఉంటాము అని మాటలు మాత్రమే చెప్తారు. కానీ పార్టీకి సంబంధించిన అన్ని విభాగాల్లో మూడు వంతుల్లో ఒక వంతు మహిళలకు ప్రాధాన్యం ఇచ్చారు. చాలా మంది ఆడవారు భయపడి రాజకీయాల్లోకి రావట్లేదు. ఇప్పటి వరకు ఆడవాళ్లు రాజకీయంలో నోరేసుకుని పడిపోవాలి అనే ఉండేది కానీ జనసేన పార్టీలో మహిళలు విజ్ఞతతో అవసరమైతే ఒక ఝాన్సీ లక్ష్మీభాయ్ లాగా.. అవసరమైతే ఒక మదర్ తెరిస్సా లాగా ఉండాలి. అలాంటి మహిళలను జనసేన పార్టీ ద్వారా ముందుకు నడిపించేలా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రోత్సహిస్తున్నారు. బలమైన చట్టాలు రావాలంటే బలమైన వ్యక్తిత్వం ఉన్న మహిళలు బయటకు రావాలి.. అలాంటి మహిళలను జనసేనపార్టీ సాదరంగా ఆహ్వానిస్తుంది. మహిళల కోసం ప్రత్యేకంగా " జనసేన వీర మహిళ " విభాగాన్ని నడిపిస్తూ 24 గంటలూ వారికి అందుబాటులో ఉండేలా కార్యచారణ రూపొందించారు. మహిళల్లో స్థిరమైన బలం ఉండి, చాలా మంది నాయకురాళ్ళు రాజకీయాల్లోకి రావాలా వద్దా అని సంకోచిస్తున్నారు.. వాళ్ళందరూ సమకాలీన రాజకీయాలు ఆలోచిస్తున్నారు తప్ప భవిష్యత్తు తరాల కోసం ఎవరూ ఆలోచించట్లేదు. అలాంటికి వారందరికి జనసేనపార్టీ అండగా ఉంది. సాదరంగా ఆహ్వానిస్తోంది. ★

# ప్రజాస్వామ్యంలో అంతిమంగా ప్రజలే గెలవాలి

## - శ్రీ నాదెండ్ల మనోహర్



ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతిమంగా ప్రజలే గెలవాలి. మూర్ఖమైన పాలకులు అహంతో ఒకరిపై ఒకరు ఈ విధంగా నిందలు వేసుకోవడం దురదృష్టకరం. మహనీయులు మూడు సంవత్సరాల పాటు ఎన్నో త్యాగాలు చేసి సుదీర్ఘంగా చర్చించి సమాజంలో ప్రతి ఒక్కరికీ మేలు చేసే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించారు. అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పని చేయాలి. శ్రీ అంబేద్కర్ గారి స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలి. అధికార మదంతో మా ఇష్టం వచ్చినట్టు చేసుకుంటామంటే ఎవరూ ఒప్పుకోరు. అంతిమంగా ప్రజలే గెలవాలి. కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ స్ఫూర్తితో భావాలు తెలుపగలిగే స్వేచ్ఛ ఇవ్వాలి. మహనీయుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషిని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ స్థానం ఉంటుంది. మన రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ పోటీ చేసే హక్కు కల్పించింది. ఈ విషయాన్ని ఈ ప్రభుత్వానికి అర్థమయ్యేలా చెప్పండి. ప్రభుత్వం అనేది ప్రాంతాలు, కులాలు, మతాలకు అతీతంగా అభివృద్ధి చేయాలి. కొంత మంది కోసం ప్రభుత్వం అన్నట్టు కాక అందరికోసం పని చేయాలి. కానీ ఈ రోజు పాలకులు ప్రజల్ని ఎందుకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా ఒక కులం గురించి మాట్లాడతారు. షాపులు తీసేస్తాం, లైసెన్సులు రద్దు చేస్తాం. మీ వ్యాపారాలు ఆపేస్తాం అంటూ భయపెడుతున్నారు. చివరికి డీఎస్పీ స్థాయి అధికారులను ఇంటికి పంపి పార్టీలో చేర్చుకుంటున్న పరిస్థితి. ఇలాంటి దౌర్జన్యాలు చేసే ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు. మూర్ఖంగా ప్రవర్తించే నాయకులు, ధనార్జనే లక్ష్యంగా వచ్చే నాయకులు, కుటుంబాల కోసం వేల కోట్లు సంపాదించుకునే నాయకులు ఎక్కువైపోవడం వల్ల రాజకీయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పోయింది. ప్రభుత్వం మనల్ని పట్టించుకోవట్లేదు అనే భావనను యువత వదిలి... అసలు ప్రభుత్వం ఏం చేస్తుందో యువత పట్టించుకోవడం మొదలు పెడితే ఖచ్చితంగా పాలనలో మార్పు మొదలవుతుంది. రాజకీయ వ్యవస్థలో మార్పు తెచ్చే సత్తా యువతకు ఉంది. వర్తమానంలో పాలనపరమైన, రాజకీయపరమైన నిర్ణయాల్లో యువత పాత్ర తప్పక ఉండాలి. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం బలంగా ఉండాలి. పాలసీల రూపకల్పనలో 60 - 70 ఏళ్ల వారిని నియమిస్తే వారు యువతకు తగ్గ ఆలోచనలు ఇవ్వలేరు, యువతకు పాలసీ రూపకల్పనలో భాగం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, జనసేన యువతకు ప్రధాన భాగం ఇస్తోంది. ఐదేళ్లకోసారి ఓటు వేస్తే బాధ్యత అయిపోయినట్లే అని భావించకుండా... వ్యవస్థల్లో జరుగుతున్న అవినీతిని ప్రతిరోజు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలి. పోరాడటం నేర్చుకోవాలి. ★

# జనసేన మేనిఫెస్టో



- రైతులకు ఎకరానికి రూ. 8 వేలు సాగు సాయం
- ఉచిత గ్యాస్ సిలెండర్లు
- రైతు రక్షణ భరోసా కింద 60 ఏళ్ళు పైబడిన చిన్న, సన్నకారు రైతులకు నెలకు రూ. 5 వేలు పెన్షన్
- రేషన్ కు బదులుగా రూ. 2500 - 3000 వరకు బ్యాంకులో జమ
- ప్రభుత్వ నిర్ణయాలతో భూములు కోల్పోయిన రైతులకు 2013 భూసేకరణ చట్టం కింద నష్ట పరిహారం
- పరిశ్రమలకు భూములు ఇచ్చేవారికి అందులో భాగస్వామ్యం
- ప్రతి మండలంలో శీతల కేంద్రాలు
- ప్రతి రైతుకు ఉచితంగా సోలార్ మోటార్లు
- ప్రతి జిల్లాలో నదుల అనుసంధానం
- కొత్త రిజర్వాయర్ల నిర్మాణం
- 1 వ తరగతి నుంచి పీజి వరకూ ఉచిత విద్య
- ప్రతి మండలంలో 30 పడకల ఆసుపత్రి



- డొక్కా సీతమ్మ కాంటీన్లు ( విద్యార్థులకు ఉచితంగా భోజనం )
- కులాలకు అతీతంగా అన్ని ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఫీజు చెల్లింపు
- చిరు వ్యాపారులకు రూ. 5 వేల ఋణ సాయం ( పావలా వడ్డీతో )
- ప్రభుత్వ ఉద్యోగాలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు
- బీసీలకు 5 శాతం రాజకీయ రిజర్వేషన్లు
- కాపులకు రిజర్వేషన్లు
- సామరస్య పూర్వకంగా ఎస్సీ వర్గీకరణ
- అన్ని కులాలకు కలిపి హాస్టల్స్
- ఆరోగ్య రంగానికి రెండింతల బడ్జెట్
- సచార్ కమిటీ సిఫార్సులు అమలు
- విద్యార్థులకు ఉచిత భోజనం, రవాణా సౌకర్యం
- ప్రతి కుటుంబానికి రూ. 10 లక్షల ఆరోగ్య భీమా

## పాతికేళ్ళ భవిష్యత్తు

# ఏం చెప్పాలి పవన్ కళ్యాణ్ గురించి..??

వెయ్యి వోల్టుల విద్యుత్ తరంగాన్ని గనుక బతిమాలి ఆరక్షరాల పేరుగా మార్చగలిగితే ఎలా ఉంటుంది..??

సినిమాలతో సంబంధం లేని, హిట్ ఫ్లాపులతో ప్రభావితం కాని దృఢమైన ఇమేజు నీది.. వ్యక్తిత్వం గురించి మాట్లాడాల్సొస్తే అతికొద్దిమంది గురించి మాత్రమే మాట్లాడుకోగల వాళ్లలో ప్రత్యేక తరగతి నీది..!!

నువ్వు హాజరవ్వని సభలలో సైతం మార్మోగే నీ జపం గురించి చెప్పేదేముంది..??

పట్టాభిషేకం భల్లాల దేవుడిది.. కానీ దద్దరిల్లే పేరేమో బాహుబలిది అన్నట్టుంటుంది పరిస్థితి.. ఫంక్షనేమో వేరేవాళ్ళది.. దానికి కళ తెచ్చే కష్టమేమో నీ భక్తులది..

నిస్తేజంగా ఉన్న సభకి ఊపు తేవాలన్నా, జనసంద్రాన్ని హోరెత్తించాలన్నా నీ ప్రస్తావన తెస్తే చాలు.. కాదు కాదు...

పవన్ కళ్యాణ్ పేరు పలికితే చాలు..!

తీగల్లో ఉండాల్సిన కరెంటు సరాసరి నరాల్లోకొచ్చి మనిషి ఊగిపోవాలంటే నీ పేరుని గట్టిగా ఓ మూడు సార్లు అరిస్తే చాలేమో కదా అనిపిస్తుంటుంది ఆ హిస్టీరియా చూస్తే..!!

★★★★★

యువతలో ఇంత డెమిగాడ్ స్టేటసొచ్చాకా ఎవరైనా ఏం చేస్తారు..?? స్థానాన్ని మరింత పదిలపర్చుకుని అంతా నేనే, నావల్లేనన్న అహంతో చెలరేగిపోతారు..!!

కానీ అక్కడుంది ఎవరు..??

ఇది కాదు అసలు జీవితం అని నిరంతరం ఆధ్యాత్మిక చింతనలో మునిగితేలే అంతర్ముఖ కళ్యాణ్..

కాబట్టే, ఆకాశాన్నంటిన ఇమేజుని అమాంతంగా వాడేసుకున్నదే లేదు.. అభిమానులు ఆశగా ఎదురుచూసే సినిమాల్ని అడపాదడపా తప్ప అస్తమానం చేసింది లేదు..!!

నీ ధ్యాసంతా వేరే కదా..

సినిమాల్లో బాగానే వెనకేశాడు కాబట్టే రాజకీయాల్లో కూడా నుల్లెయ్యడానికొచ్చాడనుకుంటే కళ్ళకి గంతలు కట్టుకున్నట్టే..!!

★★★★★

రాజకీయాల్లో అనుభవం శూన్యమైనా సరే సరికొత్త చైతన్యంతో ముందడుగు వేశావ్.. నీలాగే తపించే మరిన్ని వెర్రిగొంతుకలకి ఆలంబనగా నిలిచావ్..!!

నీ కార్యదక్షత గురించి ప్రశ్నించే రాజకీయ ప్రత్యర్థులకి, నీ వెంట అడుగేసే జనసైనికులే ధీటైన సమాధానం..!! ఆ సైన్యం బలం ఎంతుందన్నది కాదు.. దాని ప్రభావం ఎంతన్నది ప్రధానం...!!

కంచు విలువ ఎంతన్నది కాదు.. అది ఎంత గట్టిగా మోగుతుందన్నది ముఖ్యం..

అందుకు ఉద్దానం, సుగాలి ప్రీతి ఘటనల్లో నీ సైన్యం సాధించిన పురోగతే ఉదాహరణలు..

రాజ్యం కోసం కాకుండా మార్పు కోసం మరో పాతికేళ్లు నీ వెంటే నడుస్తామని నిజాయితీగా ప్రకటించే నీ సైనికుల్ని చూస్తే... దణ్ణం పెట్టాలనిపిస్తుంది. ఆ నిష్కల్మష ప్రేమకి..!!

నిజానికి.. ఈ క్రేజుని క్యాష్ గా మార్చుకునుంటే సినిమాల ద్వారా ఎక్కువ సంపాదించిన హీరో నువ్వే అయ్యుండేవాడివేమో.. కానీ నిర్మాతల ముక్కులు పిండి వసూలు చేసిన చెక్కులకంటే ఎడమచేతికి కూడా తెలియకుండా కుడిచేత్తో చేసిన దానాలెక్కువ కదా..!!



అడుగులకి మడుగులొత్తే వైభవాన్ని కాదని.. రాజ్యాన్ని తృణప్రాయంగా వదులుకుని అడవులకేగిన సిద్ధార్థుడి లెక్క, రాజభోగాల్ని వదులుకుని రోడ్లమ్మట నడక మొదలుపెట్టావ్..

రంగుల ప్రపంచపు మాయాజాలాల నుంచి బయటకి రాగలిగి, తెల్ల ఖాదీకి కట్టుబడ్డావ్..!!

సమాజంలో సమస్యలకు నీ ఆవేశాన్ని అరువిచ్చావ్..!!

మిణుకుమిణుకుమనే కొన్ని వేల ఆశలకు ఎరువయ్యావ్..

దీనికంటే కమిట్మెంట్ యాడైనా ఉంటుందా అసలు..!!

వస్తాదా మరో ఉస్తాద్..!

అజ్ఞాతంలో ఉంది మహారాజైనా సరే జుట్టు పోలిగాళ్లకి లోకువన్నట్టు వివాదాలతో సహవాసం చేసే విశృంఖలావాదులు కూడా నీ వ్యక్తిగతాల గురించి మాట్లాడెయ్యటం మన వ్యవస్థలో ఉన్న అతిగొప్ప అవలక్షణం..!!

సిద్ధాంతపరంగా తప్ప వ్యక్తిగతంగా ఎవ్వర్నీ తులనాడి ఎరుగని నీ విశిష్టమైన వ్యక్తిత్వాన్ని విమర్శించాలనుకోవడం హాస్యాస్పద విషయం..!!

కొంతమందికి నీ పేరు చెప్పుకోవడం అభిమానం..!!

ఇంకొంతమందికి నీ పేరు వాడుకోవడం అత్యవసరం..!!

★★★★★

నువ్ ఎవర్నీ కాదనవ్.. ఇదే నీతో వచ్చిన చిక్కు.. అభిమాన దేవుళ్ళని, పరాన్నజీవుల్ని కూడా ఒకేలా చూడటం నీకున్న గొప్ప గుణం..!!

నీకు నటన మీద తగ్గిన ఆసక్తి వల్ల కొంతమందికి కలిసొచ్చింది.. నీకు రాజకీయాల మీద పెరిగిన ధ్యాస వల్ల కొంతమందికి అల్సరొచ్చింది..!!

నీ ఓటమి గురించి పనిగట్టుకుని నవ్వే ప్రత్యర్థులకి కూడా తెల్సు పరాజయం పాలవ్వని రాజులు, ఫ్లాపులివ్వని హీరోలు లేరు చరిత్రలో అని..!!

మందులిచ్చే డాక్టర్లకూ జ్వరాలొస్తాయ్, రికార్డులు కొట్టే హీరోలకి ఫ్లాపులు తగుల్తాయ్..!!

అలాంటిదే నీ ఓటమి కూడా..!! నీది కానీ గడ్డ మీద నువ్ ఒంటరిగా బరిలో నిలిచిననాడే అర్థమైంది అన్నింటికీ తెగించే దిగావని..

★★★★★

నువ్ పోటీ చేసిన స్థానం నీ ఎస్టేట్లు, సామ్రాజ్యాలు నిర్మించుకున్న స్వస్థలం కాదు..!! నువ్ మమేకం అవుదామనుకున్న ప్రాంతం అమ్మ తరఫుదో లేక నాన్న పుట్టిన ఊరో కూడా కానే కాదు..

పశ్చిమాన నాసిక్లో పుట్టిన గోదావరి తూర్పున బంగాళాఖాతంలో సంగమించట్లేదా, ఎగువనుంచి దూకే గంగమ్మ తనకి యే మాత్రం సంబంధం లేని దిగువని పునీతం చెయ్యట్లేదా..!!!

పాపాల్ని కడగగల గంగని మనమే కలుషితం చేస్తున్నాం.. దాహాన్ని తీర్చగల గోదావరిని శతాబ్దాల తరబడి సముద్రంపాలు చేస్తున్నాం..!!

అలాగే నిజాయితీతో ముందడుగు వేసిన జనమిత్రుణ్ణి మేమే నిర్లక్ష్యం చేశాం.. ఆకాశమే మన దగ్గరికొచ్చిందని చిన్నచూపు చూశాం..!!

- హరిబాబు మద్దుకూరి
ట్విట్టర్ : @mharibabu1186

జైహింద్...

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍️




జనసైనికులే నా వార్తాప్రపంచం, మీడియా సాధనాలు అని చెప్పిన జనసేనాని మాటలను గుర్తుంచుకొని జనసైనికులుగా మా వంతుగా, సొంతంగా ఒక వెబ్ మీడియా, ఈ - వార్తా పత్రికను ( జనస్వరం న్యూస్ ) 14 జూలై 2020 న స్థాపించాము. తెలుగు రాష్ట్రాలలో ఇప్పటి వరకూ అందరి ఆదరాభిమానాలను పొందుతూ విజయవంతంగా నడుస్తోంది. ముందు మీ అందరి సహకారాలతో ఒక బలమైన మీడియా వ్యవస్థగా ఎదిగేందుకు మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుతున్నాము.

– జనస్వరం న్యూస్

## FOLLOW US OUR SOCIAL MEDIA

www.janaswaram.com

janaswaram.com/news-paper/

janaswaramNEWS1

janaswaramNEWS

janaswaramNEWS

dailyhunt జనస్వరం న్యూస్

janaswaramNEWS

ShareChat janaswaramNEWS

janaswaramNEWS

9642067900

GET IT ON Google Play

ప్లే స్టోర్ లో janaswaram news అని సెర్చ్ చేసి ఆండ్రాయిడ్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకొని వార్తా సమాచారాన్ని పొందగలరు.

---

మీ ప్రాంతంలో జరిగే కార్యక్రమాలను, పోరాటాలను, సమస్యలను మా జనస్వరం న్యూస్ నందు పంచుకోవాలనుకుంటున్నారా ?

అయితే మా వాట్సప్ 9642067900 లేదా

మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com కు పంపగలరు.

---

" జనస్వరం న్యూస్ " మరింత నాణ్యమైన వార్తా సమాచారాన్ని అందించేందుకు మీ వంతుగా సహకరిస్తారని కోరుతున్నాము.

Phone pe/ Google pay : 9642067900, UPI id : janaswaram@ybl

UPI QR Code

Disclaimer : Some information in this book is taken from the Janasena Party website and the internet.